epaper.vaartha.com
: fb.com/vaartha
WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
30-1-2025 గురువారం
సంపుటి: 30 సంచిక: 362
పేజీలు: 10+4 వెల: 6.50
తాడేపల్లిగూడెం




## ఉషోదయాన నింగిలోకి జీఎస్ఎల్వి-ఎఫ్15

### కక్ష్యలోకి ప్రవేశించిన ఎన్‌విఎస్-02 ఉపగ్రహం


### శాస్త్రవేత్తలను అభినందించిన రాష్ట్రపతి, ప్రధాని, రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

### శత ప్రయోగ విజయంతో షార్‌లో అంబరాన్నంటిన సంబరాలు

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో మరోచరిత్ర లిఖితమయింది. బుధవారం ఉదయం 6.23 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి జీఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ విజయవంతంగా రోదశిలోకి దూసుకెళ్లింది. ఇది శ్రీహరికోట నుంచి ప్రయోగించిన 100వ రాకెట్. కేవలం 19 నిమిషాల 10 సెకన్లకు మూడు దశల రాకెట్ వడివడిగా అంతరిక్ష కక్ష్యకు చేరుకుంది. భారతీయ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-02ను కక్ష్యలో విడిచిపెట్టింది. ఇస్రో ఛైర్మన్‌గా ఈ ఏడాది ప్రారంభంలోనే బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు వచ్చీరాగానే ఘనవిజయం దక్కింది. రాకెట్ ప్రయోగం >>2

# 'కుంభ్' విషాదం


బుధవారం ప్రయాగరాజ్‌లో చెల్లాచెదురుగా పడిన బాధితులను మోసుకువస్తున్న సహాయక సిబ్బంది


బాధితులను మోసుకువస్తున్న సహాయక సిబ్బంది

## తొక్కిసలాటకు 30 మంది బలి

- మరో 90 మందికి తీవ్రగాయాలు
- మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌కు తరలివచ్చిన కోట్ల మంది
- ఘాట్‌లవద్ద బారికేడ్లను తన్నుకుంటూ ముందుకు ఉరికిన భక్తులు
- తొక్కిసలాట స్థలంవద్ద చెల్లాచెదురైన బ్యాగ్‌లు, వస్తువులు, దుస్తులు
- ఊపిరందక పడిపోవడంతో పెరుగుతున్న మృతులు
- ప్రధాని దిగ్భ్రాంతి, బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ప్రకటించిన యుపి సిఎం ఆదిత్యనాథ్

**మహాకుంభ్‌నగర్, (యుపి), జనవరి 29:** ప్రపంచ వ్యాప్తంగా తరలివచ్చి పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న ఈ మహాకుంభ్‌మేళాలో ఘోరం జరిగిపోయింది. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలోనే పవిత్రస్నానంచేయాలని కోట్లాదిమంది భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాట 30మంది ప్రాణాలను బలిగొంది. తొక్కిసలాట జరగకుండా అక్కడ ఏర్పాటుచేసిన బారికేడ్లను దాటుకుని తోసుకుని వచ్చిన భక్తులకు అప్పటికే ఘాట్‌లవద్ద ఉన్న భక్తులపై తాకిడిపెరగడంతో 30మందికిపైగా చనిపోయారు. మరో 90 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పుణ్యస్నానాలకు ఎటువెళ్లాలో కూడా తెలియక కొందరుభక్తుల్లో అయోమయం నెలకొంది. దీనితో ఎక్కువమంది ఎక్కడ ఉంటే అటువైపే యాత్రీకులంతా అక్కడకు చేరుకున్నారు. తొక్కిసలాటతర్వాత సంఘటన స్థలంలో బ్యాగ్‌ల >>2



## డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా

**విజయవాడ, జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిజిపిగా హరీష్‌కుమార్‌గుప్తా నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈనెల 31న ప్రస్తుత >>2

# నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్

### మొదటి దఫాలో పౌరులకోసం 161 సేవలు

### విద్యుత్ బిల్లులు, ఆస్తిపన్నుల చెల్లింపు

### సౌకర్యాల అమలును సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభిస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జనవరి 30 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం నేటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో సిఎం సమీక్షించారు. మొదటి విడతగా పౌరులకు 161 సేవలను ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సిఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటి సారి వాట్సాప్ గవర్నెన్స్ >>2



## ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూలు విడుదల

### ఫిబ్రవరి 27న పోలింగ్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న లెక్కింపు జరగనుంది. ఫిబ్రవరి 27నఉదయం 8 నుంచి >>2





బుధవారం ఢిల్లీలోని కర్తార్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# 100వ ప్రయోగం సక్సెస్

>> విజయవంతమైన తర్వాత శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో కొందరు నారాయణన్‌ను కౌగిలించుకుని, కరచాలనాలతో అభినందించారు. ఉప్పొంగిపోయిన ఛైర్మన్ అక్కడే నుంచే మాట్లాడారు.

**నావిగేషన్ సేవలకు మరింత ఊపు**

శ్రీహరికోట నుంచి బుధవారం అంతరిక్ష కక్ష్యకు చేరిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం భారత స్వదేశీ నావిగేషన్ వ్యవస్థకు ఉపయోగపడనుంది. భూ, జల, వాయు మార్గాల్లో వాహన చోదకులకు దిక్సూచిగా ఈ నావిక్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగిస్తోంది. ప్రస్తుతానికి ఇటువంటి ఉపగ్రహాలు అంతరిక్షంలో పనిచేస్తున్నాయి. ఎన్‌వీఎస్-02 కూడా ఈ జాబితాలో చేరనుంది. ఈ ఉపగ్రహం నావిక్ రెండోతరం ఉపగ్రహం. 2250 కిలోల బరువు ఉన్న ఇది పదేళ్ల పాటు దేశానికి సేవలు అందించనుంది. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించి షార్‌కు తీసుకొచ్చి ప్రయోగించారు.

**ఖచ్చితమైన కక్ష్యలోకి ఉపగ్రహం : వి.నారాయణన్**

బుధవారం ఉదయం ఇస్రో మరచిపోలేని రోజుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. 100వ రాకెట్ ప్రయోగాన్ని ఇంత విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఖచ్చితమైన కక్ష్యలో ఈ ఉపగ్రహం ప్రవేశించిందని ఆయన చెప్పారు. ఇస్రో 1979లో సతీష్‌ధవన్ ఛైర్మన్‌గా ఎపిజె అబ్దుల్ కలామ్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా తొలి ఎస్ఎల్‌వీని ఇదే శ్రీహరికోట నుంచి ప్రయోగించామని గుర్తు చేశారు. మళ్లీ 2025 జనవరి 29న 100వ రాకెట్ జీఎస్ఎల్‌వీ-ఎఫ్15ను తాను ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ప్రయోగించడం మరచిపోలేనిదన్నారు. ఈ ప్రయోగ వీక్షణకు నలుగురు ఇస్రో మాజీ ఛైర్మన్లు సోమనాథ్, శివన్, కిరణ్‌కుమార్, రాధాకృష్ణన్ హాజరు కావడం తనకు మరింత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. స్మార్ట్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య-ఎల్1, ఎస్ఆర్ఇ, ఒకేరాకెట్‌తో 104 ఉపగ్రహాలు ప్రయోగించడం ఇస్రో సాధించిన ఘన విజయాలని ఆయన పేర్కొన్నారు. త్వరలో శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ పరిశోధనలు, కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. వీనస్‌తో పాటు చంద్రయాన్-4 ప్రయోగాలు చేపడతామన్నారు.

**శాస్త్రవేత్తలకు జేజేలు**

ఇస్రో శాస్త్రవేత్తలకు బుధవారం దేశంలోని ప్రముఖులు, ప్రజలు కూడా జేజేలు పలికారు. 100వ ప్రయోగాన్ని విజయవంతం చేయడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, పలువురు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభినందించారు. 100 సంఖ్యకు చేరుకోవడానికి ప్రధాన భూమిక పోషించిన శ్రీహరికోటలోని శాస్త్రవేత్తలు కూడా సంబరాలు జరుపుకున్నారు. ఒకేచోటు నుంచి కేవలం రెండు ప్రయోగ వేదికల ద్వారా గత 46 ఏళ్లలో 100 రాకెట్లు ప్రయోగించడంతో శ్రీహరికోట పేరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగింది. మంచును సైతం లెక్కచేయకుండా బుధవారం తెల్లవారుజాము నుంచే వీక్షకుల గ్యాలరీలో సందర్శకులు సందడి చేశారు. పలు పాఠశాలల పిల్లలు జాతీయ జెండాలు చేతబట్టి 100వ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించి విజయం సాధించిన తర్వాత కేరింతలు కొట్టారు.

# డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా

>> డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ చేయను న్నారు. ఈ నేపథ్యంలో హరీష్‌కుమార్ గుప్తాను తదుపరి డిజిపిగా నియమించారు. 1192లో బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ గుప్తాను ఎన్నికల సంఘం డిజిపిగా నియమించింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ద్వారక సీహెచ్ తిరుమలరావును డిజిపిగా ఈ నియమించింది. ఈ నెల31 ఆయన పదవి కాలం ముగుస్తుంది. 1992 బ్యాచ్ ఆంధ్ర కేడర్ ఐపీఎస్ అధికారి అయిన హరీష్ కుమార్ గుప్తా.. పలు జిల్లాలకు ఎస్పీగా పని చేశారు.

# నేటినుంచి వాట్సప్ గవర్నెన్స్

>> విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. అదేవిధంగా పౌరుల సమాచార సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది. ఈ రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ అధికారికంగా ప్రారంభించనున్నారు. వాట్సాప్ ద్వారా కేంద్ర పథకాలు రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడుతాయో అధ్యయనం చేసి రాష్ట్రంలోని సంబంధిత శాఖా మంత్రులకు తెలపాలని ఎంపీలకు సూచించామని చంద్రబాబు తెలిపారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం లభించేలా చూడాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక రాజధాని అమరావతిని హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలతో అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకి ఈ ఐదేళ్లలో కచ్చితంగా శంకుస్థాపన చేసేలా ఎంపీలు కృషి చేయాలని తాము వారికి సూచించామన్నారు. రాష్ట్రానికి కొత్త రోడ్లు వచ్చేలా చొరవ తీసుకోవాలని సీఎం సూచించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి, ఎంపీ, కలెక్టర్, ఎస్పీలు ఒక బృందంగా సమన్వయంతో పనిచేయాలన్నారు.. ఉపాధి హామీ పనులకు అనుమతులు ఇచ్చే సమయంలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించాలని తెలిపారు. రైల్వే ప్రాజెక్టులపై ఎంపీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించినట్లు వెల్లడించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా కొత్త ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే ఈ వాట్సప్ ఖాతా ద్వారా సమావేశం పంపిస్తుంది. ఉదాహరణకు భారీవర్షాలు వరదల కారణంగా రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం, మీ ప్రాంతంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు, వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి, మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి, 5 మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే ఈ నంబరుకు మెసేజ్ చేస్తే వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి, వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫోటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్ వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్ వివిధ సర్టిఫికెట్లుపొందొచ్చు. ఈసమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొన్న ఎపి ఏటి కొప్పాక బొమ్మల శకటం

# ఢిల్లీ వేడుకల్లో రాష్ట్ర శకటానికి కేంద్ర ప్రభుత్వ జ్యూరీ అవార్డు

**విజయవాడ.జనవరి29.ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని చేతి వృత్తుల కళా ప్రాముఖ్యత చాటుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవానికే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమలలో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగ్దులై, ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివృత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం తీసుకురావాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటంముందు వినాయకుడు, చివర కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఎత్తైన రూపాలతో, ఇరువైపులా బొబ్బిలివీణలు, తెలుగువారి కట్టుబొట్టుప్రతిబింబించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం ఆద్యంతం ఆకట్టుకుంది. శకటం నడుస్తున్నంత సేపు ఏటి కొప్పాక బొమ్మల ప్రాశస్త్యాన్ని చాటుతూ బొమ్మలు బొమ్మలు ఏటికొప్పాక బొమ్మలు, ఆంధ్ర ప్రదేశ్ బొమ్మలు, ఇవి విద్యను నేర్పే బొమ్మలు, వినోదాల బొమ్మలు, భక్తి చాటే బొమ్మలు, హస్తకళల హంగులు, సహజ ప్రకృతి రంగులు అంటూ సాగే గీతంతో ప్రజలందరి హృదయాలను దోచుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం మనోహరమైన రూపాన్ని చూసి పులకించిపోయారు. అలాగే నెటిజన్లు సైతం ఏపీ ప్రదర్శించిన ఏటి కొప్పాక బొమ్మల శకటాన్ని పెద్ద ఎత్తున సామాజిక మధ్యమాల్లో షేర్ చేసుకున్నారు. చాలా మంది నెటిజన్లు తమ సామాజిక మధ్యమ సాధనల్లో తమ డిపిలుగా కూడా ఈ శకటాన్ని ప్రదర్శించారు.

**30 సంవత్సరాల తర్వాత తొలిసారి జూరీ అవార్డు..**

దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవాలలో ప్రదర్శించే శకటాలకు సంబంధించి 30 సంవత్సరాల సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆంధ్ర ప్రదేశ్ శకటానికి కేంద్ర ప్రభుత్వ జూరీ పురస్కారం లభించింది. ఏటికొప్పాక బొమ్మల శకటానికి కేంద్రప్రభుత్వం జ్యూరీ తృతీయ బహుమతి ప్రకటించింది.

**సిఎం, డిప్యూటీ సిఎం ప్రశంసలు..**

ఏటికొప్పా శకటానికి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు సైతం ప్రశంసించారు. దశాబ్దాల తర్వాత రాష్ట్ర శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించడం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యాక్తమౌతున్నాయి. ఏటి కొప్పాక బొమ్మలకు జియో ట్యాగింగ్ చేసి, ఈ బొమ్మలను అంతర్జాతీయంగా కూడా ప్రసిద్దిని పొందేలా రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

## ఆర్టీసీ ఎండిగా సిహెచ్ ద్వారకా తిరుమలరావు కొనసాగింపు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీసీ ఎండీ సీనియర్ ఐపిఎస్ అధికారి సిహెచ్ తిరుమలరావును ప్రభుత్వం ఒప్పంద ప్రాతిపాదికన కొనసాగించాలని నిర్ణయించింది. ఆర్టీసీ ఎండిగా బాధ్యతలను నిర్వహిస్తున్న ద్వారకా తిరుమలరావును చంద్రబాబు ప్రభుత్వం డిజిపిగా నియమించింది. దాంతో ఆర్టీసీ ఎండీగా అదనపు బాధ్యతలపై నిర్వహించారు. ఆయన ఉద్యోగ విరమణ వయస్సు రావడంతో ఈ నెల31న రిటైర్ అవుతారు. అయినప్పటికి ఆయన ఒప్పంద పదతిన ఆర్టీసీ ఎండిగా కొనసాగుతారు. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులుజారీ చేసింది.

# 'కుంభ్' విషాదం

>> కుప్పలు, చెల్లాచెదురుగాపడిన భక్తుల దుస్తులు, పాదరక్షలు దర్శనమిచ్చాయి. మౌని అమావాస్యరోజు పుణ్యస్నానం తెల్లవారుఝామునే చేస్తే పాపాలన్నీ హరించుకుపోతాయన్న భక్తుల ప్రగాఢ విశ్వాసమే అందుకు దారితీసింది. కోట్లాదిమందిభక్తులు ఇదేరోజు పవిత్రస్నానంకోసం వస్తే బారికేడ్లు కూడాధ్వంసం అయ్యాయి. దీనితోభక్తులు ఒకరివెంట ఒకరు పరుగులుతీసారు. రద్దీగా ఉండటంతో భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడం, ఒకరినొకరు తోసుకోవడంతో ఈదుర్ఘటన జరిగింది. మంగళ, బుధవారాల్లోనే రోజుకు ఆరుకోట్లమందికి తగ్గకుండా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని యుపి ప్రభుత్వం ప్రకటించింది. ఇదంతా త్రివేణి సంగమం ప్రధాన ఘాటవద్దనే స్నానంచేయాలన్న ప్రగాఢ విశ్వాసమే ఈ ఘోరవిపత్తుకు దారితీసిందని అధికారులుసైతం చెపుతున్నారు. తొక్కిసలాటలో ఊపిరాడక పోవడంవల్లనే అనేకమంది కిందపడిపోయారని, వీరిపైనుంచి భక్తులు వెళ్లిపోవడంతో ఈ విపత్తు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు.

**తొక్కిసలాటలో 30 మంది మృతి, 90 మందికి గాయాలు : ప్రయాగరాజ్ డిఐజి వైభవ్‌కృష్ణ**

ప్రయాగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 90 మందికి తీవ్ర గాయాలయినట్లు మహాకుంభ్ డిఐజి వైభవ్‌కృష్ణ తెలిపారు. అర్ధరాత్రి దాటిన తర్వాత తెల్లవారకుండానే త్రివేణి సంగమంలో స్నానంచేయాలన్న ఆతృతతో భక్తులు తోసుకువచ్చారని, తోపులాట తొక్కిసలాటగా మారిందని సుమారు 90 మందికిపైగా గాయపడ్డారని డిఐజి చెప్పారు. బుధవారం కుంభమేళాలోకి విఐపిలు ఎవ్వరినీ అనుమతించడంలేదని తెలిపారు. ప్రస్తుతం సాధారణపరిస్థితి ఉందని, ఇతర వివరాలకోం 1920 హెల్ప్‌లైన్ నంబర ఏర్పాటుచేసామన్నారు. ఈ ఘోర దుర్ఘటనతో అఖాడాలు మొత్తం తమ అమృతస్నాన్ కార్యక్రమాన్ని వాయిదావేసారు.

**రూ.25 లక్షలుచొప్పున పరిహారం**

కుంభమేళా తొక్కిసలాటలో మృతులకు యుపి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలచొప్పున పరిహారం ఇస్తుంన్నట్లు సిఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. జ్యుడిషియల్ కమిషన్‌వేసి నిర్ణీత వ్యవధిలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని తెలిపారు. కాగా మృతుల్లో నలుగురు కర్ణాటకలోని బెళగావికి చెందినవారని గుర్తించారు. ఇద్దరు తల్లీకూతుళ్లుకాగా, మరో ఇద్దరు శెట్టి గల్లి, శివాజీనగర్‌కు చెందినవారనినిర్ధారించారు. మృతదేహాలు తెచ్చేందుకు సీనియర్ అధికారుల బృందాన్ని పంపించామని బెళగావి ఎమ్మెల్యే ఆసిఫ్ సియాత్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు రూ.2 లక్షలచొప్పున కర్ణాటక ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. బెళగావినుంచి సుమారు 300 మందికిపైగా కుంభమేళాకు వెళ్లినట్లు అధికారులు చెపుతున్నారు. ఘాట్‌లలో ఉన్న భక్తులందరూ వెంటనే అక్కడినుంచి ఖాళీచేయాలని మైకుల్లోప్రకటించారు. అధికారులు కూడా దగ్గరుండి వారిని వెనక్కిరప్పిస్తున్నారు. ఈ రెండురోజుల్లోనే సుమారు పదికోట్లకుపైగా భక్తులు స్నానమాచరించారని అదికారులు అంచనావేసారు.


మహాకుంభ్‌లో తొక్కిసలాట ప్రదేశంవద్ద చేతులుజోడించి వేడుకుంటున్న ఓ తల్లి

**ప్రధానిమోడీ సంతాపం**

ప్రయాగరాజ్‌లో జరిగిన ఘోరసంఘటనపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. అంతేకాకుండా వెంటనే సీఎం యోగితో ఫోన్‌లోసంభాషించారు. ప్రతి గంటకు ప్రధాని పరిస్థితిని సమీక్షిస్తూ ఉన్నారనియుపి ప్రభుత్వం వెల్లడించింది. ఉదయంనుంచి మూడుసార్లుసీఎంతో మాట్లాడారని, పరిస్థితి సాధారణస్థితికి వచ్చేంతవరకూ యుపి అధికారులతోమోడీ మాట్లాడుతూనే ఉన్నారని యుపి యంత్రాంగంప్రకటించింది.

## ఫిబ్రవరి 2న ఢిల్లీ ప్రచారానికి సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ అసెంబ్లీకి సార్వత్రిక ఎన్నికల వేళ సిఎం చంద్రబాబుకు బిజెపి కీలక బాధ్యతలు అప్పగించింది. బిజెపి అభ్యర్థుల తరఫున సిఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 2వ తేదీన న్యూఢిల్లీలో తెలుగు వారు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థులను మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఎన్నికల ప్రచారానికి రావాల్సిందిగా ఢిల్లీలోని తెలుగు అసోసియేషన్ సైతం చంద్రబాబును ఆహ్వానించింది.

# షెడ్యూలు విడుదల

>> సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది. నామి నేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 10 వరకు గడువు ఉంటుంది. అలాగే ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన చేస్తారు. నామినేషన్ల ఉపసంహారణకు ఫిబ్రవరి 13 వరకు గడువు పెట్టారు. రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరగనుంది. ఉభయగోదావరి పట్టభద్రుల నియోజకవర్గం. అలాగే కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నిక జరగనుంది. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నిక నిర్వహించనున్నారు. ఎన్నికలు జరిగే జిల్లాల్లో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కానుంది.

# ఫిబ్రవరిలో రాష్ట్ర బడ్జెట్

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఫిబ్రవరిలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర బడ్జెట్‌ను సాధారణంగా ప్రతి ఏటా మార్చి నెలలో సమర్పిస్తారు. కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్‌ను ఎందుకు ఆలస్యం చేయడం అన్న చర్చ ప్రభుత్వంలోవచ్చింది. ఫిబ్రవరి మూడు లేదా నాలుగు వారంలో బడ్జెట్ సమర్పించి, ఏప్రిల్ ప్రారంభం నుంచే పూర్తిస్థాయిలో ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకునేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. బడ్జెట్ రూపకల్పన తదితర అంశాలపై రాష్ట్ర ఆర్థికశాఖ ఉన్నతాధికారి సమీక్షించారు. అన్ని ప్రభుత్వ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు ఇప్పటికే ఆర్థికశాఖకు చేరాయి. త్వరలో ఈ ప్రతిపాదనలపై తొలిదశ చర్చలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 లేదా 4వ వారంలో బడ్జెట్ సమర్పించి ఏప్రిల్ నుంచే ఆర్థిక కార్యకలాపాలు పూర్తి స్థాయిలో నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు!

**విజయవాడ, జనవరి29, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం ఉగాది పండుగ నాటికి మహిళలకు తీపికబురు చెప్పేందుకు సిద్ధమవుతుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుకు శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై పలు రాష్ట్రాల్లో పర్యటించి వివరాలు సేకరించిన కేబినెట్ సబ్ కమిటీ.. ఆ నివేదికను ప్రభుత్వానికి అందజేసి నట్లు తెలిసింది. వచ్చేనెల 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై చర్చించి విధివిధానాలు ప్రక టించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలును ఉగాది నుంచే ప్రారంభించాలనే నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు పలు రాష్ట్రాల్లో పర్యటించి అక్కడ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు పథకం అమలవుతున్న తీరును, అక్కడి విధానాలను అధ్యయనం చేశారు. ఆయా రాష్ట్రాల్లో ఈ పథకంకోసం అవుతున్న ఖర్చు, బస్సుల సంఖ్య, ఉద్యోగుల నియామకం వంటి అంశాలపై సమగ్ర నివేదికను తయారు చేశారు. ఎపిలో ఉచిత బస్సు పథకాన్ని అమలుచేస్తే సంస్థపై ఏటా రూ.2,500 కోట్ల వరకు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయగా.. కేబినెట్ సబ్ కమిటీ ఉచిత బస్సు పథకం అమలవుతున్న రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేసింది. ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు సూపర్ సిక్స్ పేరిట మహిళలకు పలు వరాలు ప్రకటించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తే ఆటో, క్యాబ్ వంటి వారికి జరిగే నష్టాలను, అందుకోసం ఆయా రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలపైనా అక్కడి అధికారులను కేబినెట్ సబ్ కమిటీ అడిగి తెలుసుకుంది. అన్ని రాష్ట్రాల్లో సమగ్ర అధ్యయనం చేసిన మంత్రులు ప్రభుత్వానికి ఉచితబస్సు పథకంపై నివేదికను అందజేసినట్లు తెలిసింది. ఆర్టీసీ ఉన్నతాధికారుల నివేదిక, కేబినెట్ సబ్ కమిటీ నివేదికలపై మంత్రి మండలి సమావేశంలో చర్చించనున్నారు. ఆ తరువాత పథకం అమలుకు విధివిధానాలు రూపొందించి ప్రకటించనున్నట్లు సమాచారం.

## కుంభమేళాలో తొక్కిసలాట దురదృష్టకరం - డి.సిఎం పవన్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 20 మందికి పైగా భక్తులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనైనట్లు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. దురదృష్టకరమైన ఘటన ఇది. మౌని అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించాలని కోట్ల మంది వచ్చిన క్రమంలో తొక్కిసలాట చోటు చేసుకోవడం బాధాకరం. మన తెలుగు రాష్ట్రాల నుంచి మహా కుంభమేళాకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ప్రభుత్వ అధికారుల సూచనలు అనుసరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కుంభమేళాలో భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

# రెవెన్యూ వ్యవస్థలో పరిపూర్ణ సంస్కరణలు

**క్యూఆర్ కోడ్‌తో నూతన పట్టాదారు పుస్తకాలు అందిస్తాం**

**రెవెన్యూ వ్యవస్థపై సిఎం చంద్రబాబు సమీక్ష**

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భద్రత, భరోసా వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు.. పెట్టుబడిదారులను ఆహ్వానించేలా ఒక సానుకూల వాతావరణంఏర్పడిందన్నారు. ఏపీ సచివాలయంలోని ప్రధాన సమావేశ ప్రాంగణంలో సిఎం చంద్రబాబు రెవెన్యూ వ్యవస్థపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరివల్ల మంచి జరుగుతుందో రాష్ట్రప్రజలంతా చూస్తున్నారు. ఎప్పటి నుంచో ఉన్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తున్నాం. సింహాచలం పంచగ్రామాల సమస్య కూడా త్వరలోనే పరిష్కారం కాబోతోంది. దాదాపు 500 ఎకరాల భూమిని ప్రత్యామ్నాయంగా ఇచ్చి 12149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. గతంలో జీవో నెం.225 ఇచ్చాం. ఎంత భూమి ఆక్రమణకు గురైందో దానికి సమానంగా భూమి ఇచ్చేందుకు ఆనాడు నిర్ణయించారు. జీవో రాగానే కొంత మంది కోర్టుకు వెళ్లారు. గత ఐదేళ్లలో వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేకపోయింది. సుమారు 12149 కుటుంబాలకు న్యాయం చేయాలనే ఆలోచన కూడా వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేయలేకపోయింది. సింహాచలం భూములను ఆక్రమించి 12149 ఇళ్లను నిర్మించుకున్నారు. వాటి క్రమబద్ధీకరణకు గతంలోనూ ప్రయత్నాలు చేశాం. ఇప్పుడు సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు 420ఎకరాలకు బదులుగా 610ఎకరాలు సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నాం. దీని రిజిస్ట్రేషన్ విలువ రూ.5300 కోట్ల వరకూఉంది. పెదగంట్యాడ, గాజువాక తదితరప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాలభూమిఇస్తున్నాం. దేవస్థానానికి చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నాం. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నాం. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన డీడ్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే పట్టాలుఇచ్చి రెండేళ్లలోనే శాశ్వతహక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ అంశంపై గురువారం కౌంటర్ దాఖలు చేయబోతున్నాం. కోర్టులో మాకు సానుకూల స్పందన వస్తుందని భావిస్తున్నామన్నారు.

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.1088/2023**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క రూల్ 5 లోని సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,(SARB) ప్రాతినిధ్యం వహించువారు చీఫ్ మేనేజర్ ... దరఖాస్తుదారు
మరియు
శ్రీ చల్లా వెంకటేశ్వర్లు మరియు వేరొకరు

టు,
డి1 : శ్రీ చల్లా వెంకటేశ్వర్లు, తండ్రి : సోమేశ్వరరావు, డి.నెం.7-95, శివాలయం వీధి, పెనుమంట్ర మండలం, మార్టేరు, పశ్చిమగోదావరి జిల్లా - 534122.
డి2 : శ్రీ కొప్పుల రాంబాబు, తండ్రి : నాగన్న, డి.నెం.19-27-9/2, రెడ్డి కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా - 534122.

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.1088/2023, తేది.03.02.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం రూ.30,82,369.68 పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్ల కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది.
చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:
1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తుల ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయు వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.
ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.03.02.2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 20 జనవరి, 2025న ఇవ్వడమైనది)
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు

**వారం - వర్జ్యం**

తేది : 30-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
శుక్ల పాడ్యమి సా.4.11
శ్రవణం ఉ.7.14
వర్జ్యం ఉ.11.00-12.31
దు.ఉ.10.35-11.20, 2) మ.3.07-3.52
శుభసమయం : ఉ.8.30-9.15, సా.3.50-4.30
రాహుకాలం - మ.1.30-3.00

**వార్తాఫలం**

**మేషం:** కుటుంబ సభ్యులతో సఖ్యత. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్త పనులు చేపడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఒక సంఘటన ఆశ్చర్య పరుస్తుంది. ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య సమస్యలు చికాకు పెడతాయి.

**కర్కాటకం :** ఆదాయం పెరుగుతుంది. వ్యవహారాలలో పురోగతి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**కన్య :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అనారోగ్యం, ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** వాహనయోగం. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలు ముందుకు సాగవు. ఆలోచనలు కలిసి రావు. అనారోగ్యం, ఔషధ సేవనం.

**మీనం:** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## మొదటిఘాట్‌లో ఉట్టిపడుతున్న ఆధ్యాత్మికత

### - సహజ గరుడకు హైఫోకస్డ్‌లైట్లు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు వచ్చే భక్తులు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలు కలిగిఉంటారు. తిరుమల ఒక ఆధ్యాత్మికపుణ్యక్షేత్రం. అందుకు తగ్గట్లు భక్తుల్లో కూడా ఆధ్యాత్మిక భావన కలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లుచేస్తోంది. తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో, తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో రోడ్డుకు ఇరువైపులా భక్తులు ఆ స్వామిని స్మరించుకునేలా ఆధ్యాత్మికంగా 'గోవింద'నామాలు రాసిన బోర్డులను గతంలో ఏర్పాటుచేశారు. రోడ్డుమరమ్మతులు ,విస్తరణలో ఈ బోర్డులు తొలగించారు. ఆ తరువాత ఇప్పటికీ ఏర్పాటుచేయలేదు. ప్రస్తుతం గత కొద్దిరోజులుగా తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో చివరన వినాయకస్వామి గుడికి ముందుగానే సహజగరుడశిల కొండకు టిటిడి విద్యుత్‌విభాగం ఘాట్‌రోడ్డులో హైఫోకస్డ్ లైట్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల రాత్రివేళ తిరుమలకొండ ప్రత్యేకించి సహజగరుడశిల మరింత శోభాయమానంగా కనిపిస్తోంది. ఈ ఏర్పాట్లపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆశయంప్రధానం. దిగే ఘాట్‌లో చివరన భక్తులు తదేకంగా భక్తిభావం గుర్తుండేలా ఇది కొంతవరకు దోహదంచేస్తుందనేది నమ్మకం. ఏడుకొండలవాడి దర్శనం ఏడేడుజన్మల పుణ్యఫలం, హరినామమే మదినిండా , ఇంకా ఆ దేవుని నామాలతో బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది.

## మొదటిఘాట్‌లో తప్పిన ప్రమాదం

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుమల నుండి తిరుగుప్రయాణమైన భక్తుల వాహనం బుధవారం ఉదయం మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. వాహనం డ్రైవర్ అతివేగంగా నడపడంతో ఏడవమైలు వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను గోడను ఢీకొని బోల్తాపడింది. ఈ సంఘటనలో ఒకే కుటుంబంలోని నలుగురు భక్తులు స్వల్పగాయాలకు గురయ్యారు. సంఘటన జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయాయి.సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్ సిబ్బందితో అక్కడకు చేరుకుని వాహనాన్ని పక్కకు తొలగించారు. క్షతగాత్రులను స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు.

## టిటిడిపై దుష్ప్రచారం చేసిన సోషల్‌మీడియా ప్రతినిధులపై కేసు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ చాగంటి కోటేశ్వరరావుకు టిటిడి అవమానం అంటూ దుష్ప్రచారం చేసిన మూడు సోషల్‌మీడియా ప్రతినిధులపై పోలీసులు కేసు నమోదు చేశారు. చాగంటి జనవరి 14వతేదీ శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది. 16వతేదీ తిరుపతి మహతి ఆడిటోరియం లో ప్రవచనాలు ఇచ్చేందుకు 2024 డిసెంబర్ 20న ప్రొసీడింగ్స్ ఇచ్చింది. అయితే ఆయనకున్న క్యాబినేట్‌ర్యాంక్ ప్రోటోకాల్ ప్రివిలేజ్ ప్రకారం 14న దర్శనం చేయించింది. అయితే దీనిపై సోషల్‌మీడియా ప్రతినిధులు ముగ్గురు అవాస్తవాలు ప్రచారం చేశారని, లేనిపోని విషయాలు తప్పుగా దుష్ప్రచారం చేయడంతో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు టిటిడి ఫిర్యాదు చేసింది. విష ప్రచారం చేసిన ఆ సోషల్‌మీడియా సంస్థల లైసెన్స్‌లను రద్దు చేయాలని యూట్యూబ్ మెటా యాజమాన్యానికి కూడా ఫిర్యాదు చేశారు.

## కన్యకా పరమేశ్వరి దేవికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో నిర్వహించే వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 31న ముఖ్యమంత్రిచంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేశ్ తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ పండగగా నిర్వహించాలన్న నిర్ణయానికి ఆర్యవైశ్యుల తరపున సీఎంకు ధన్యవాదాలు చెబుతున్నాం అని పేర్కొన్నారు.

## ఒలింపిక్స్ అసోసియేషన్‌కు పురుషోత్తం నియామకంపై సింగిల్ బెంచ్ తీర్పు సస్పెన్షన్!

**విజయవాడ,.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పురుషోత్తం నియామకంపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌ను ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం సస్పెండ్ చేసింది. గతంలో తనను తానే ఏపీ ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పురుషోత్తం ప్రకటించుకొన్నారు. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ.. ఏపీ కబడ్డీ సెక్రటరీ శ్రీకాంత్‌తోపాటు పలు క్రీడా సంఘాలకు చెందిన వారు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఫెడరేషన్, ఏపీ కబడ్డీ క్రీడా సంఘాలకు ప్రభుత్వ గుర్తింపుతోపాటు ఫెడరేషన్ గుర్తింపు ఉందని ప్రధాన న్యాయమూర్తి దృష్టికి పిటిషనర్ తరుపు న్యాయవాది గంటా రామారావు తీసుకు వెళ్లారు. పురుషోత్తంకు ఎటువంటి గుర్తింపు లేదన్న ఈ సందర్భంగా ప్రధాని న్యాయమూర్తి ఎదుట పిటిషనర్ తరుపు న్యాయవాది స్పష్టం చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఏకీభవించారు. అలాగే క్రీడాకారులకు ప్రభుత్వం ఎటువంటి సహకారం అందిస్తుందంటూ న్యాయమూర్తి ప్రశ్నించగా.. జాతీయ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ట్రావెలింగ్ ఎలవెన్స్, డైట్ అలవెన్స్, కోచింగ్, క్యాంపుల నిధులతోపాటు క్రీడా పరికరాలను సైతం ఏపీ ప్రభుత్వం సమకూర్చినట్లు హైకోర్టుకు క్రీడా సంఘాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టులోని డివిజన్ బెంచ్ పై విధంగా తీర్పు వెలువరించింది.




## తిరుమల లడ్డూలకు మళ్లీ ప్లాస్టిక్ రహిత కవర్లు

### - భక్తులకు అందుబాటులో రూ.5కే రూ.10జనపనారబ్యాగ్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత పవిత్రమైన లడ్డూప్రసాదాలను భక్తులు స్వీకరించి సులభంగా తీసుకెళ్ళేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం మళ్ళీ ప్లాస్టిక్ రహిత సంచులను అందుబాటులోకి తీసుకువచ్చింది. సామాన్య భక్తులకు కూడా అందుబాటులో ఉండేలా ఈ ఒక్కోసంచి ధర 5రూపాయలుగా నిర్ణయించి విక్రయిస్తున్నారు. ఇప్పటికే లడ్డూలకోసం టిటిడి పలు రకాలుగా ప్రయోగాలను చేసింది. అయితే ఏవీ కూడా భక్తుల నుండి తగిన స్పందన లేకపోయింది. గత ఏడెనిమిదినెలలుగా తిరుమలలో లడ్డూప్రసాదాలకు జనపనార సంచులు 10రూపాయలు, 25రూపాయలవి విక్రయించేవారు. అయితే ఇవేవీ లడ్డూలకు అంత సంతృప్తికరంగా లేదనే అసంతృప్తి భక్తులు వ్యక్తంచేశారు. దీంతో మళ్ళీ టిటిడి ప్లాస్టిక్ రహిత కవర్లను వినియోగించేలా చర్యలు తీసుకుంది. గత ఐదురోజులుగా ఈ కవర్ల విక్రయాలు ప్రయోగాత్మకంగా చేపట్టడంతో భక్తుల నుండి విశేష స్పందన లభించింది. పర్యావరణ హితంకోసం ప్రత్యేకంగా టిటిడి ఈ ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కవర్లు లడ్డూవితరణ శాలలోని కౌంటర్లలో 5రూపాయలకే విక్రయిస్తున్నారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణతో బాటు ప్లాస్టిక్ వినియోగం నిషేధిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయంపై ఐదు సంవత్సరాల క్రిందట భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా అమలులో సఫలీకృతులయ్యారు. ప్లాస్టిక్ సంచుల నిషేధంలో లడ్డూలకు టిటిడి వినియోగించిన కవర్లను పూర్తిస్థాయిలో ఆపేశారు. అంతేగాక ఆ స్థానంలో కాగితపు సంచులను 5,10 లడ్డూలు పట్టేలా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ సంచులు లడ్డూలు బరువు ఎక్కువ కావడంతో చిరిగిపోయి ,నీళ్ళతో తడిస్తే నాని లడ్డూలను తీసుకెళ్ళేందుకు భక్తులకు కష్టంగా మారింది. దీంతో వీటి సరఫరాను మూడేళ్ళ క్రిందటే నిలిపివేసిన టిటిడి జనపనారతో తయారైన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జ్యూట్ సంచులను లడ్డూ వితరణశాలలో భక్తులకు విక్రయించారు. వీటి ధరలు అమాంతం 5లడ్డూలసంచి 25 రూపాయలు,10లడ్డూల సంచి 30రూపాయలు, 15లడ్డూలు పట్టే సంచి 35రూపాయలు, 25 లడ్డూలు పట్టే సంచి ఏకంగా 55రూపాయలు ధరగా ఉండేది.దీంతో సామాన్యభక్తులు కవర్లపైనే ఆధారపడ్డారు. ఆ తరువాత రెండేళ్ళు తిరుమలకు భక్తులు ప్లాస్టిక్ కవర్లు తీసుకురావడం కూడా నిషేధించడంతో డిఆర్‌డిఒ ఆధ్వర్యంలో పర్యావరణహితంగా గ్రీన్‌మంత్ర శ్రీవారి లడ్డూప్రసాదాల కవర్లు విక్రయాలు జరిగాయి. ఈ కవర్లు ధర 3, 6,10రూపాయల వరకు ఉండటంతో ఈ కవర్లలో లడ్డూలు ఉంచినా నెయ్యి కవరుకు అతుకుపోతోంది. ఈ సంచుల వినియోగంపై భక్తులు పెద్దగా సుముఖత చూప లేదు. ఈ కవర్లనుభూమిలో వేసినా తులసిమొక్క పుట్టుకొస్తుందని ప్రచారం కూడా చేశారు. అయినా భక్తులు మాత్రం ఈ కవర్ల వినియోగానికి ఆసక్తిచూపలేదు. ఆ తరువాత కొద్దిరోజులు తాటాకుబుట్టలు లడ్డూలకు వినియోగించాలని టిటిడి రెండేళ్ళ క్రిందట వినూత్నంగా ఆలోచన చేసినా "వార్త"కథనంతో ఈ కార్యాచరణకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు. అప్పటి నుండి కూడా భక్తులు లడ్డూలు తీసుకెళ్ళేందుకు తంటాలు పడుతున్నా ప్రస్తుత టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, పోటు ఏఇఒ రమేశ్ ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. జనపనారతో (జూట్)తయారైన సంచులు తిరుమల లడ్డూ వితరణశాలలో అందుబాటులో ఉన్నా సామాన్యభక్తుల నుంచి పెద్దగా ఈ సంచులకు ఆసక్తిచూపడం లేదు.

## ఖేల్‌రత్నపై హైకోర్టు ఆదేశాలు భేష్

### - ఆర్చర్ జ్యోతి సురేఖ

**విజయవాడ, జనవరి 29,ప్రభాత వార్తప్రతినిధి:** మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు తనకు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించడం సంతోషం కలిగించిందని ఆర్చర్ జ్యోతి సురేఖ తెలిపారు. ఈ తీర్పును ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బుధవారం విజయవాడలో మీడియాతో ఆర్చర్ జ్యోతి సురేఖ మాట్లాడుతూ.. తాను అనేక టోర్నమెంట్లలో చాలా మెడల్స్ సాధించానని తెలిపారు. ప్రముఖ పోటీల్లో సైతం గోల్డ్ మెడల్స్ సాధించానని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సహాలు ఉన్నా.. అవార్డుల విషయంలో మాత్రం తన ప్రతిభను గుర్తించలేదనే ఓ ఆవేదన అయితే తనకు ఉందన్నారు. తనకు అవార్డు కేటాయించడంలో కమిటీ సభ్యులంతా ఏకాభిప్రాయానికి రాలేదా? లేక ఇతర మరేమైన కారణాలు ఉన్నాయా? అనేది తనకు తెలియదని చెప్పారు.తాము అన్ని వివరాలతో ఖేల్ రత్న అవార్డు కోసం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు సైతం చేసుకున్నామని వివరించారు. ఇటీవల క్రీడల అవార్డుల ప్రకటనలో తన పేరు లేక పోవడం తనకు తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించి.. అన్ని వివరాలు సమర్పించామని పేర్కొన్నారు. దాంతో తనకు ఖేల్ రత్న అవార్డును ఇవ్వాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. హైకోర్టు తీర్పుపై కేంద్రం సానుకూలంగా స్పందించి.. తనకు అవార్డు అందజేస్తుందని భావిస్తున్నట్లు జ్యోతి సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరగనున్న టోర్నమెంట్లకు అన్ని విధాలా తాను సిద్ధమవుతున్నానని స్పష్టం చేశారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి:
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-02-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL9882079, 9941331, 0068809, 0068424, 0096771, 0146084, 0157562. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL9906872, 0036695, 0032085, 0159325. అనంతపురం - సుభాష్ రోడ్; PGA7SGL9850231. చీరాల - సంత బజార్; PEJ9SGL10029776. కడప - భాగ్యనగర్ కాలనీ; PGA9SGL9846499, 0034365, 0096373. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10025209. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590, 0049255, 0096885, 0108774, 0154384. గూడూరు; P5N7SGL8708895, 0079215, 0115490. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL9842481, 9945300. కాకినాడ - జగన్నాయకపుర్; PBW1SGL9920367, 9917146, 9944782, 0009202. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL9847189, 0030629, 0085377, 0094845, 0177319, 0169187. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10019196. తుని - సినిమా రోడ్; PBW9SGL9843760, 0021699. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL9848189, 9932263, 9980792, 0100595, 0096145, 0103216, 0101088. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL9863850, 9868176, 9958784, 9976330, 0003373, 0018372, 0048040, 0128764, 0171212. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL9845730, 9971644, 0030522, 0030880, 0066420, 0066909, 0140680, 0177324, 0175137. (13-02-25) గుంటూరు - అరుండేల్‌పేట; PEK1SGL8930548, 9849474. హిందూపురం - ధన లక్ష్మి రోడ్; PEG4SGL9846135, 9859229, 0082116, 0140762, 0170266, 0176016, 0169249. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL9861142, 0023409, 0023825, 0138508. మదనపల్లె - ఎన్‌టిఆర్ సర్కిల్; PEG6SGL9863448, 9961895, 9965800, 0101696, 0109779. మర్కాపుర్; PW03SGL7268576, 7966954, 8225183, 8225849, 9507524. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL10127625. వైజాగ్ - వీజీఎల్; P408SGL9884529, 9885529, 9880577, 9902558, 9956026, 9995625, 0060179, 0060578, 0085619, 0100420. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL9885638, 9996095, 0020557, 0035730, 0034865, 0062040. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL9868710, 9869530, 9928194, 0087632, 0078676, 0101580, 0110433. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL10007180, 0144350. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL10067264, 0112989. వైజాగ్ - పెదవాల్తేరు; PI56SGL9850037, 9872224, 0178230. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL9917077, 9972087, 0052430, 0049404. (14-02-25) నంద్యాల - శ్రీనివాస్ నగర్; PEO1SGL9848308, 9934234, 9952698, 0061626, 0096579, 0096354, 0146866, 0152560. నరసరావుపేట - అరుండేల్‌పేట; PEO2SGL9894999, 9927876, 9990888, 0023733, 0086056, 0100900, 0173257, 0170697. నెల్లూరు - వీజీఎల్; P468SGL9958615, 0101404, 0110780, 0146392, 0156608, 0172613, 0174129. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL9869848, 9997972. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL9860062, 0066853, 0068936, 0127072. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL9923447, 9923750, 9980437, 9990518, 0060494, 0086826. ఒంగోలు అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 9992012, 0083929, 0152645. పిలేరు - కడప రోడ్; PEG3SGL10053829, 0078803, 0178495. (17-02-25) కాశీబుగ్గ - కెటి రోడ్; PEG5SGL9886422, 9965495. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL9868219, 9903514, 9958491, 9990736, 0036744, 0046334, 0061371, 0112336. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL9843864, 9859621, 9873795, 9920678, 9971874, 0081661, 0084991, 0097792, 0139190, 0159766, 0159567. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL9920195, 9990238. సూళ్ళూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL9862391, 9897903, 9916660, 9940519, 9969060, 9981962, 0054717, 0080561, 0088210, 0127034, 0144935. తాడిపత్రి - యల్లనూరు రోడ్; PBW8SGL9849878, 9850480, 9872197, 9887058, 9884795, 9885002, 9921332, 9927674, 9939633, 9977284, 0017237, 0016419. విజయనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL8969523, 8973007, 9215900, 9499991, 9848261, 9868231, 9907076, 9963112, 9963773, 9963435, 9963975, 9977901, 0003508, 0037651, 0085069, 0138727, 0152938. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL10037119, 0088439. (18-02-25) శృంగవరపు - కోట; PBW6SGL9873206, 9870092, 9882401, 9907183, 9903617, 0008036, 0095867, 0114779. తెనాలి - గాంధీ చౌక్; PEK2SGL9942367, 0077481, 0097273. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10077470. తిరుపతి - బీజీఎల్; P442SGL9885402, 9979558, 9995936, 0156604. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8722970, 8965783, 9525590. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL8149793, 8846316. విజయవాడ - అజీత్ సింగ్ నగర్; PLB9SGL9522032, 9957568, 9957279, 0107898. విజయవాడ - భవానీపురం; PMB1SGL9846901. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL9918940, 9977912, 0176254, 0175613. వైజాగ్ - మధురవాడ; PI93SGL9881867, 9981542. వైజాగ్ - పెందుర్తి; PI92SGL9849172, 9922885, 9916374, 9944288, 9955909, 0022609, 0030719, 0100606, 0111356, 0111513, 0112671, 0111645, 0130633, 0174386, 0174083, 0169921. (19-02-25) విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL10052652, 0048423, 0108457, 0155904, 0179572. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL9857334, 9956369, 0021791, 0034394, 0155218. విజయవాడ - గురునానక్ కాలనీ; PGH4SGL9990289, 0002493. విజయవాడ - ఇబ్రహీంపట్నం; PMB6SGL9886072, 9919557, 0019239. విజయవాడ - మొగల్‌రాజ్‌పురం; PGA8SGL9850996, 0034536, 0179670, 0178141. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL10006247, 0142134.
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

## కుప్పంలోగ్రీన్ స్కిల్స్ అకాడమీ, కెరీర్ రెడీనెస్ సెంటర్

### సిఎం చంద్రబాబు వెల్లడి

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పంలో గ్రీన్ స్కిల్స్ అకాడమీ, కెరీర్ రెడీనెస్ సెంటర్‌లు అందుబాటులోకి వచ్చాయి. వీటిని అమెరికాకు చెందిన వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ ప్రారంభించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. రాయలసీమలో ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగ నైపుణ్యాలు కల్పించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఇదని ఆయన పేర్కొన్నారు. అమెరికా సంస్థ ప్రతినిధులు మంగళవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వచ్చే ఐదేళ్లలో ఈ సంస్థ ద్వారా 50వేల మందికి శిక్షణ అందించనున్నట్లు సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పేర్కొన్నారు.

గ్రీన్ ఎనర్జీ రంగంలో వందమంది పారిశ్రామికవేత్తలను తయారు చేయడంతో పాటు 30వేల మంది యువతకు ఉద్యోగాలు, ఇంటర్న్‌షిప్‌లు కల్పిస్తారని వివరించారు.

## కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి ప్రాధాన్యత

### - మంత్రి సత్యకుమార్‌యాదవ్

**తిరుపతి,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం అరాచకపాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, ఏడునెలల క్రిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి పాలన సాగిస్తోందని రాష్ట్రమంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. రాయలసీమజిల్లాల్లో బిజెపి కూడా బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పథకాలు అమలుచేసి వారి కళ్ళలో ఆనందం చూస్తున్నారన్నారు. కూటమిప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయడం జరుగుతోందన్నారు. వైసిపి ఎన్ని ఆరోపణలు చేసినా, కుట్రలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. కూటమిలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు కలసి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలుచేసేందుకు సిద్ధమవుతోందని అన్నారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా కూడా అభివృద్ధిచేసేందుకు కేంద్రం సహకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ బుధవారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేశారు.



ఈ కార్యక్రమానికి మంత్రి సత్యప్రసాద్ హాజరై పార్టీలో సామాన్యకార్యకర్తగా ప్రవేశించిన సామంచి శ్రీనివాస్ నేడు జిల్లా నూతన అధ్యక్షుడుగా నియమితులవడం బిజెపికి మంచిరోజులేనని అన్నారు. ఆయన నాయకత్వంలో తిరుపతి జిల్లాలో పార్టీనాయకులు అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు నూతన అధ్యక్షుడిని దుశ్శాలువలతో, పుష్పకిరీటాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లాకు చెందిన కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, బిజెపి ఎమ్మెల్యేలు, పలువురు నాయకులుపాల్గొన్నారు.

## త్వరలో అక్రెడిటేషన్లిస్తాం: మంత్రి పార్థసారధి


ఎపియుడబ్ల్యుజె ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త :** అక్రెడిటేషన్ల జీవో పై కసరత్తు పూర్తయిందని, త్వరలో జివో విడుదలచేసి సకాలంలో అక్రెడిటేషన్లిస్తామని సమాచారా పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో తనని కలిసిన ఏపియుడబ్ల్యుజె ప్రతినిధిబృందంకు ఆయన ఈ హామీనిచ్చారు. అక్రిడిటేషన్ల జారీలో గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలు తొలగించి అర్హులయిన వారందరికి అక్రిడిటేషన్లు జాప్యం లేకుండా ఇవ్వాలని ప్రతినిధి బృందం కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజెరాష్ట్రాధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ఐజెయు జాతీయ కార్యదర్శి డి సోమసుందర్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె జయరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి సురేష్‌కుమార్‌రెడ్డి వున్నారు.

## సింహాచల భూ సమస్య: దేవస్థానానికి ప్రత్యామ్నాయ భూములు

### - కోర్టు వ్యాజ్యాల పరిష్కారానికి చర్యలు

**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సింహాచల భూముల సమస్యలకు ప్రభుత్వం శుభం కార్డు వేయబోతోంది. అంతేకాకుండా 12 వేల కుటుంబాలకు శుభవార్త చెప్పింది. సింహాచల దేవస్థానం భూములలో నిర్మించుకున్న భవనాలు రెగ్యులరైజ్ కాక, వేలాది కుటుంబాలు సతమతమవుతున్న సంగతి తెలిసిందే. శిధిలమైన భవనాలను పునర్ నిర్మించుకోవడం, లేదా స్వల్ప మరమ్మతులు చేపట్టిన దేవస్థానం అధికారులు అడ్డుపడుతూ వస్తున్నారు. ఉన్న ఇంటిని విక్రయించి శుభకార్యాలు చేసుకుందామనుకున్న వారికి సైతం ఈ రెగ్యులరైజేషన్ సమస్య అడ్డుపడుతూ వచ్చింది. ఈ భూములకు సంబంధించి కొంతమంది కోర్టులకు ఎక్కడం వలన ఈ సమస్య అపరిష్కృతంగానే నిలిచింది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పుడు దీనికి సంబంధించి చర్యలు చేపట్టాలనుకున్నా సాధ్యం కాలేదు. 201819 మధ్య అప్పటి ప్రభుత్వం ఈ అంశంపై తీసుకున్న చర్యలు కూడా ముందుకు సాగలేదు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యను ఏదో ఒక విధంగా కొలిక్కి తీసుకురావాలని భావించి, పంచ గ్రామాల పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలను అమరావతికి పిలిపించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో బుధవారం జరిగిన సమావేశంలో పంచ గ్రామాల సమస్య పరిష్కారానికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింహాచల దేవస్థానానికి గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాలలో 420 ఎకరాలు భూమి ఉన్నట్టు గుర్తించారు. ఈ భూమికి బదులు 610 ఎకరాలు భూమిని, సింహాచల దేవస్థానానికి, అనువంశిక ధర్మకర్తలకు సమాన రిజిస్ట్రేషన్ విలువతో బదలాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భూముల విలువ 5,300 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ 420 ఎకరాల భూమిలో ఉన్న భవనాలను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 12 వేల కుటుంబాలకు ఎంతో మేలు జరగనుంది. ఇది ఇలా ఉండగా గాజువాకలో ఈనాం భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. ఆయా భూములకు సంబంధించి వివిధ కోర్టులో ఉన్న కేసులన్నింటిపై గురువారం కౌంటర్ దాఖలు చేయాలని కూడా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. కాగా బుధవారం జరిగిన ఈ సమావేశానికి సంబంధించిన నిర్ణయాలను క్యాబినెట్ లో చర్చించి దీనికి సంబంధించిన జీవోను ప్రభుత్వం విడుదల చేయబోతోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అనేకమంది జీవితాలలో వెలుగు నింపింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై పంచ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబుతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు పల్ల శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణు కుమార్ రాజు, పీలా గోవింద్ గండి బాబ్జి, వి.ఎం.ఆర్.డి.ఏ.చైర్మన్ ప్రణవ్గోపాల్, ఆలయ ఉన్నతాధికారులు ఉన్నారు.

వార్త

అందరితో మర్యాదగా ఉండాలి. కానీ సన్నిహితంగా కొందరితోనే ఉండాలి.

న-వి.జాన్సన్

# హృదయవిదారకం..


శ్రవణా నక్షత్రంలో మోని అమావాస్య రావడంతో ప్రయాగ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద కుంభమేళాకు ఇసుకేస్తే రాలనంత మంది భక్త కోటి విచ్చేసారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుఝామున సంగం ఘాట్ వద్దజరిగిన తొక్కిసలాటలో కనీసం 30 మంది భక్తులు దుర్మరణం పాలైన విషాద ఘటన యావత్ భక్తుల మనసులనుకలచివేసింది. నిజానికి బుధవారం జరిగిన సంఘటనకు భాష్యాలు చెప్పడం కష్టతరం. త్రివేణి సంగమం ప్రాంతంలో కుంభ మేళాలు కొత్తేమీ కాదు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంలోనూ, అక్కడి ప్రభుత్వాలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. కుంభమేళా మరో నెల రోజుల పాటు జరుగుతున్నప్పటికీ మోని అమావాస్య రోజున అమృత పుణ్యస్నానం చేయాలని భక్తజనులు ఆత్రుత పడుతుంటారు.అందుకు తగ్గట్టుగా ముందుగానే అన్నీ ఏర్పాట్లు చేసుకుంటారు.ఈ పుణ్య స్నానాలకు దాదాపు పది కోట్లమంది వస్తారని అంచనాతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసింది. కుంభమేళా మొదలైనప్పటినుంచి యావద్భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు త్రివేణి సంగమ స్నానానికి తరలి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఆ ప్రాంతంలో ఎన్నో వందల స్నాన ఘట్టాలు కూడా ఏర్పాటు చేసారు. గంగానది పొడవునా ఉండే ఈ ఘాట్‌లలో ఎక్కడ్డినా స్నానం ఆచరించేలా జరిగిన ఏర్పాట్ల గురించి భక్తులకు తెలుసు. కానీ పరమ పవిత్ర దినం రోజున త్రివేణి సంగమంలో స్నానం మోక్షాన్ని కలిగిస్తుందనే నమ్మకంతో ఎక్కువ మంది అమృత పవిత్ర స్నానాలు ఆచరించేందుకు వచ్చారు. అక్కడ పుణ్యస్నానం చేస్తే సకల పాపాలూ తొలగిపోయి పుణ్యం లభిస్తుందని అభిలషించారు. స్నానాలలో పాటు దానధర్మాలుచేయడం వలన శుభఫలితాలు,పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. పితృ తర్పణాలు కూడా ప్రతీతి గత పది రోజుల్లో 15కోట్ల మంది పుణ్యస్నానాలు చేయగా, ఈఒక్క రోజునే భక్తకోటి తరలివచ్చారు. సాధు సంతులు,అఖాడాలు, బాగా సాధువులు, కిన్నెరలు తరలి వచ్చారు. సామాన్యులు అదే తపనతో సామాన్యులు వచ్చారు. తెల్లవారు ఝామునే పుణ్య స్నానాలు చేసి, దానధర్మాలు, పితృకార్యా లు ఆచ రించుకోగలిగితే రద్దీని తట్టుకోవచ్చునని భక్తులు భావించా రు.ముందు రోజు రాత్రే స్నానఘట్టాలు చేరి అక్కడేఇసుక తిన్నెలపై విశ్రాంతి తీసుకున్నారు. వారు మేలుకునే సరికి బయటి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఒక్కసారిగా దూసుకు రావడం,అప్పటికే ఉన్న వారు మేలుకొని వారి ప్రయాణ సామాగ్రి శ్రద్ధ చేసు కోలేక జరిగిన తొక్కిసలాటలో దుర్మరణం పాలయ్యారు. ఎన్నో ఘాట్లున్నా త్రివేణి సంగమ ప్రాంతంలో ఉన్న సంఘం ఘాట్ వద్దకే అందరూ చేరుకున్నారు. ఇక్కడ స్నానం చేస్తేనే పుణ్యఫలం దక్కుతుందనే ఉద్దేశంతోఅధిక సంఖ్యలో భక్తులు ఈ ఘాట్‌కి చేరుకున్నారు. అఖాడాలు, సాధు సంతులు ఉదయం పూట రెండుసార్లు స్నందకు చేయాల్సి వస్తుంది. జరిగిన దుర్ఘటనతో వారినిసాయంత్రం వరకు కదలి రావద్దని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిలిపివేసి భక్తుల రాకపోకలు నియంత్రించడంలో మరింత పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. 1954 లో ఫిబ్రవరి 3న నిర్వహించిన తొలి కుంభమేళాలో దాదాపు 800 మంది భక్తులు ప్రణకు అనంత వాయువుల్లో కలిసి పోయారు. భక్తి పారవశ్యంలో రద్దీని సైతం లెక్కచేయ కుండా తీర్థయాత్రలకు వచ్చే భక్తులకు ఇలాంటి సందర్భాలు ఎదురవుతుంటాయి. నిన్నగాక మొన్న తిరుపతిలో వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా టోకెన్ల క్యూ కోసం పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. అదికేవలం అధికారుల మధ్య సమన్వయం లేక మానవ తప్పిదం కారణంగా జరిగింది. ఈసారి అలా కాదు ఒకేరోజు పుణ్య స్నానాలు చేయాలన్న తలంపుతో చిక్కుకున్నారు. నిన్ననే జరిగిన మరో సంఘటన కూడా ఈ కోవలోదే. అయితే ఆ సంఘటనలో ఏడుగురు దుర్మరణం చెందారు. జైనుల కొలిచే ఆదినాథ్ దేవుని అభిషేకం కార్యక్రమానికి వచ్చిన భక్తులు సామర్థ్యానికిమించి అక్కడ ఏర్పాటు చేసిన వేదిక పైకెక్కి కిందపడి నలిగిపోయారు. 2003 ఆగస్టు 27న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కుంభమేళా పవిత్ర స్నానాల సమయంలో జరిగిన తొక్కిసలాటలో 39మంది మృతిచెందారు. 2005 లో రాష్ట్రంలోని సతారాం జిల్లాలో మంధర్ దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 350 మంది భక్తులు మృతిచెందారు. రాజస్థాన్‌లోని చాముండా ఆలయంలో 2008 సెప్టెంబరు 30న జరిగిన తొక్కిసలాటలో 250 మంది మృతిచెందారు. అదే సంవత్సరం హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 162 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంతకన్నా దారుణమై తొక్కిసలాట వదంతిని నమ్మి భక్తులు వంతెన మీద నుంచి ఇటూ అటూ పరుగెత్తడం వల్ల జరిగింది. 2013 అక్టోబరు 13న మధ్యప్రదేశ్‌లోని దాటియా జిల్లాలోని రతన్‌గఢ్ ఆలయం వద్ద వంతెన కూలబోతోందన్న వదంతి 115మందిని బలితీసుకొంది. మరికొన్ని తొక్కిసలాటల్లోనూ పదుల కొద్దీ జనం మృతిచెందారు. భక్తుల రద్దీతో జరిగిన తొక్కిసలాటల గురించి చెప్పుకోవాలంటే గతంలో గోదావరి నది పుష్కర సమయంలో 27 మంది చనిపోయారు. పాలకులు అన్నీ జాగ్రత్తలు తీసుకున్నా, ఎక్కడి కొన్ని లోటుపాట్లు కారణంగా ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయి. తాజాగా జరిగిన తొక్కిసలాట కేవలం చీకటి రాత్రులు కావడం, ఒకే ఘాట్‌లో స్నానం చేస్తే పుణ్యం వస్తుందనే భక్తి భావనతో అందరూ ఒకే చోటకు

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

గౌరవం అన్నది పదవులు హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది.




అరిస్టాటిల్

# శత ప్రయోగాల వేదిక శ్రీహరికోట

***వందవ ప్రయోగం జిఎస్‌ఎల్వీఎఫ్15 ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగి లోకి ప్రవేశపెట్టడంతో శ్రీహరికోట రికార్డులకెక్కింది. 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వీ 3ఇ1 రాకెట్‌ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని మొదటిసారిగా ప్రయోగించింది. 2024 డిసెంబర్ చివరి వారంలో స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా ప్రయోగించిన పిఎస్ఎల్వీసి 60 షార్ నుంచి చేసిన 99వ ప్రయోగం. తొలి ప్రయోగం చేసిన 46 ఏళ్లలోనే ఈ ప్రగతి సాధించడం విశేషం. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరూ అభినందనీయులే! ఇది ప్రతీ భారతీయుని విజయం.***

డి జె మోహన రావు

శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి నుండి జనవరి 29న తన వందవ ప్రయోగం జిఎస్‌ఎల్వీఎఫ్15 ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగి లోకి ప్రవేశపెట్టడంతో శ్రీహరికోట రికార్డులకెక్కింది. 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వీ 3ఇ1 రాకెట్‌ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని మొదటిసారిగా ప్రయోగించింది. 2024 డిసెంబర్ చివరి వారంలో స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా ప్రయోగించిన పిఎస్ఎల్వీసి 60 షార్ నుంచి చేసిన 99వ ప్రయోగం.తొలి ప్రయోగం చేసిన 46ఏళ్లలోనే ఈ ప్రగతి సాధించడం విశేషం. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతీఒక్కరూ అభినందనీయులే! ఇది ప్రతీ భారతీయుని విజయం. ఈ సందర్భంగా ఒకసారి మన అంతరిక్ష విజయ పరంపరను పునరావలోకనం చేసుకుందాం. స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్లలోనే దేశరక్షణ అవసరాలు, అభివృద్ధికి అంతరిక్ష పరిజ్ఞాన అవసరాన్ని గ్రహించిన భారత ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనా వ్యవస్థను ఏర్పరిచేందుకు సన్నాహాలు మొదలు పెట్టింది. భారత అంతరిక్ష పరిశోధనావ్యవస్థకు పితామహుడైన విక్రం సారాభాయ్ 1957లో రష్యా మొట్టమొదటి ఉపగ్రహం స్పుత్నిక్‌ను ప్రయోగించిన తరువాత మనదేశానికి కూడా ఉపగ్రహ అవసరాన్ని నాటి ప్రధాని నెహ్రూకు తెలియజేసి సాంకేతిక పరిజ్ఞాన్ని సామాన్యులకుఅందుబాటులోకి తీసుకొచ్చేటప్పుడే మన దేశంలోని ఎన్నో సమస్యలను పరిష్కరించవచ్చని ఒప్పించి, 1962లో భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడయిన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్‌రీసెర్చ్ (ఇన్‌కోస్పార్)ను ఏర్పరిచారు. భవిష్యత్తులో ఇతర దేశాలు ఉపగ్రహానికి కావలిసిన సకల పరికరాలను అందించకపోవచ్చని ముందుగానే ఊహించిన సారాభాయ్ అవసరమయిన అన్ని భాగాలనూ దేశీయంగానే తయారు చేసేదిశగా ప్రయత్నం చేసారు. 1969లో ఇన్‌కోస్పార్ ఇస్రోగా రూపొందింది. ఉపగ్రహాలను తయారు చేయడంతోపాటు వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగిఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్‌శాటిలైట్ లాంచ్ వెహికిల్ (ఎస్ఎల్వీ) ఉపగ్రహ వాహకనౌక రూపకల్పనకు నాంది పలికారు. మొదటి నుండి ఉపగ్రహాల నిర్మాణాన్నే దృష్టిలో పెట్టుకొని దానికి అవసరమైన భూ ఉపరితల లక్షణాలను అధ్యయనం చేసేందుకు కేరళలో త్రివేంద్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాలనుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయనం చేయడం మొదలు పెట్టారు. కానీ దీని చుట్టూ జనసంచారం ఎక్కువగా ఉండడం, పైగా ఆ కేంద్రం మినీ రాకెట్ ప్రయోగాలకే పరిమితం కావడం కారణాన్న భవిష్యత్తులో చేయబోయే భారీ రాకెట్ ప్రయోగాల దృష్ట్యా భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం మరోచోట రాకెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.అనువైన రాకెట్‌ప్రయోగ కేంద్ర స్థలం కోసం అన్వేషణలో అన్నిప్రాంతాలనూ పరిశీలిస్తూ రాగా శ్రీహరికోట దీవి ఆయన కంటపడింది. రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు ఎంత దగ్గరగా ఉంటే భూమ్యాకర్షణను అధిగమించి పైకి వెళ్లేందుకు రాకెట్‌కు అంత తక్కువ ఇంధనం ఖర్చౌతుంది. శ్రీహరికోట భూమధ్య రేఖకు దగ్గరగా ఉండడం ఇస్రో ఈస్థలాన్ని ఎంచుకోవడానికి ఒక కారణం. భౌగోళికంగా సాంకేతికంగా, ప్రపంచంలోనే



ప్రథమ స్థానంలో ఉన్న ఫ్రెంచి గయానాలోని కౌరు రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు కేవలం ఏడు డిగ్రీల అక్షాంశంలోనూ, ఎంతో గొప్పదిగా చెప్పుకునే అమెరికాలోని కేఫ్ కెన్నెడీ రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు 28 డిగ్రీల అక్షాంశంలోనూ ఉండగా శ్రీహరికోట 13డిగ్రీల 43 సెకండ్ల అక్షాంశం మీద ఉంది. భూమధ్య రేఖకు అత్యంత దగ్గరగా ఉన్నకేంద్రాల్లో ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఇంకా రాకెట్ ప్రయోగ దిశలో భూభాగాలేవీ లేకపోవడం, ఒకవేళ ప్రయోగమేదైనా విఫలమైనా రాకెట్ శకలాలు సముద్రంలో పడిపోయేందుకు వీలుండడం లాంటి కారణాలు కూడా కలిసి రావడం దీనిప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. 1969 లో శ్రీహరికోట రాకెట్ కేంద్రంగా ఎంపికైంది. ఇక్కడ నుంచి 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వీ 3ఇ1 రాకెట్ ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని ప్రయోగించింది. కానీ ఈ ప్రయోగం సఫలం కాలేదు. షార్‌నుంచి ఇస్రో జరిపిన 99ప్రయోగాల్లో 9 మాత్రమే విఫలమయ్యాయి. విజయవంతమైన ప్రయోగాల్లో 129 స్వదేశీ ఉపగ్రహాలను, 433విదేశీ ఉపగ్రహాలను, రెండు ప్రైవేట్ ఉపగ్రహాలను, ఒక గగనయాన్ టెస్ట్ వెహికిల్ డీ వన్, 18స్టూడెంట్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది. 2008 లో చంద్రయాన్1 , 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకేరాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ రికార్డు, 2017లోజిఎస్ఎల్‌వి మార్క్3 ప్రయోగం, 2023లో చంద్రయాన్ 3విజయవంతమయ్యాయి. దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను కూడా విజయవంతమైంది. నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్ (ఎన్వీఎస్) అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్. ఇది మనదేశంలోని వినియోగదారులకు అలాగే భారతభూభాగానికి మించి1500 కి.మీ విస్తరించి ఉన్న ప్రాంతానికి కచ్చితమైనస్థానం, వేగం, సమయ (పివిటి) సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇది రెండురకాల సేవలను అందిస్తుంది. అవి ఒకటి స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్ (ఎస్పీఎస్), రెండు రిస్ట్రిక్టెడ్ సర్వీస్ (ఆర్ఎస్). ఎస్పీఎస్ 20 మీటర్ల కంటే మెరుగైన స్థాన ఖచ్చితత్వాన్ని, సేవా ప్రాంతంలో 40నానోసెకెన్‌కంటే మెరుగైన సమయ కచ్చితత్వాన్ని అందిస్తుంది. రెండో తరం ఉపగ్రహాల్లో మొదటిదైన ఎన్వీఎస్01ను 2023 మే 29న జీఎస్ఎల్వీఎఫ్ 12 ద్వారా ప్రయోగించారు. తొలిసారిగా ఎన్వీఎస్01లో స్వదేశీ అణు గడియారాన్ని ప్రయోగించారు. ఎన్వీఎస్ సిరీస్లోని రెండో ఉపగ్రహం ఎన్వీఎస్02ను ఎల్1, ఎల్5, ఎస్‌బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్తో కాన్ఫిగర్ చేయడంతో పాటు సీబ్యాండ్లోని పేలోడ్ను దాని మునుపటి ఎన్వీఎస్01 మాదిరిగానే రూపొందించారు. ఇది 2250 కిలోల లిఫ్ఆఫ్ ద్రవ్యరాశి, 3కిలోవాట్ల పవర్ హ్యాండ్లింగ్‌సామర్థ్యం తోస్టాండర్డ్ 2కె బస్ ప్లాట్ఫామ్ పై కాన్ఫిగర్‌చేయబడింది. ఐఆర్ ఎన్ఎస్ఎస్ 1ఈ స్థానంలో 111.75 డిగ్రీల ఉష్ణోగ్రతను అమర్చనున్నారు. ఎన్వీఎస్02 కచ్చితమైన సమయ అంచనా కోసం స్వదేశీ, సేకరించిన పరమాణు గడియారాల కలయికను ఉపయోగిస్తుంది. ఎన్వీఎస్02 ఉపగ్రహాన్నిఇతర ఉపగ్రహ ఆధారిత వర్క్ సెంటర్ల సహకారంతో యుఆర్ శాటిలైట్ సెంటర్ (యుఆర్ఎస్సి)లో రూపొందించి అభివృద్ధి చేసి, ఇంటిగ్రేట్ చేశారు. ఉపగ్రహం వివిధదశల్లో దాని పని తీరు సమ్మతి సమగ్ర ప్రీషిప్‌మెంట్ సమీక్ష డిసెంబర్ 27, 2024న పూర్తయింది. ఈ ఉపగ్రహాన్ని 2025 జనవరి 05న భారత ప్రయోగ కేంద్రం ఎస్డీఎస్సీ షార్కు పంపారు. ఇది విజయవంతం అయింది. జై భారత్ ! జై భారత్! •

# ట్రంప్ టారిఫ్ ఆంక్షల బెదిరింపులు

బి.మధుపాళి

డెబ్బైఎనిమిదేళ్ల డొనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్ష ఎన్నికల్లో ప్రచారం నుంచి మొదలుకొని జనవరి 20, 2025 రోజుల ప్రమాణ స్వీకారం చేసే వరకు సంచనాలకు తెరలేపుతూనే ఉన్నారు. అమెరికాలో తిష్టవేసిన అక్రమ వలసదారులంటూ కొందరిని గుర్తించి, అమానవీయంగా వారి కాళ్లకు, చేతులకు బేడీలువేసి, అంతర్జాతీయ నేరస్తుల వలె వారివారి దేశాలకు అమెరికన్ మిలటరీ విమానాల్లో తరలించడం లేదా డిపోర్టైషన్ కూడా చూస్తున్నాం. ఏ దేశమైనా తమ పౌరులను వెనక్కి తీసుకోవడానికి నిరాకరిస్తే ఆ దేశాల వస్తు దిగుమతులకు భారీగా టారీఫ్‌లు లేదా సుంకాలు విధిస్తామంటూ ఆంక్షల కొరడాతో తన అతితెలివిని ప్రదర్శించి ఒప్పిస్తున్నారు. అమెరికా ఫస్ట్ అంటూనే యూఎస్‌కు బంగారు భవిష్యత్తు ఇస్తానని, తన దేశ పౌరులను అధిక ధనవంతులుగా మార్చుతానని పలుమార్లు ప్రకటనలు కుమ్మరించారు. కాళ్లకు, చేతులకు బేడీలు వేసి అమానవీయంగా, అమెరికాకు నష్టం కలిగించే అన్ని దేశాల మెడలపై అధిక సుంకాల కత్తులను ఝలుపుతానని, భారత్‌తో సహా ఏ దేశాన్ని వదలనని బెదిరిస్తున్నారు. విదేశీ వస్తు దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తూ, అమెరికన్ పౌరులపై పన్నుభారాన్ని పూర్తిగా తగ్గిస్తానని, అసలు ఆదాయ పన్నువిధానాన్ని తొలగిస్తానని తన వీరప్రతాపం చూపిస్తున్నారు. డిపోర్టేషన్ చేస్తున్న సైనిక విమానాలను అనుమతించేది లేదని అడ్డుకునే ప్రయత్నాలుచేస్తున్న బ్రెజిల్,మెక్సి కొలంబియా,గ్వాటెమారా, హోండూరస్, ఎల్‌సాల్వడార్ లాంటి దేశాలను టారీఫ్ ఆంక్షల బెదిరింపులతో లొంగదీసుకోవడం జరుగుతుంది. చైనా వస్తువులపై కనీసం 10 శాతం సుంకం విధించడంతోపాటు మెక్సికో, కెనడా దిగుమతులపై 25శాతం సుంకాలు విధిస్తామని నిర్ణయించడంతో ట్రంప్ టారీఫ్ సంక్షోభంతో ప్రపంచ దేశాలు గజగజవణుకుతున్నాయి. నిజానికి ఒక దేశ వస్తు దిగుమతులపై విధించే టారీఫ్ లేదా సుంకం అనేది దేశీయ పన్నుగా మాత్రమే పరిగణించబడుతుంది. విదేశాల నుంచి అమెరికాకుచేరే ప్రతి వస్తువుపై దిగుమతి సుంకం లేదా టారీఫ్ అనే పన్నును అమెరికన్ వినియోగదారులు మాత్రమే చెల్లిస్తారని విశ్లేషిస్తున్నారు. అందుకే కాబోలు, అమెరికన్ పౌరులకై పన్నుల భారాన్ని తగ్గించేందుకు సుంకాలను పెంచుతున్నామని ట్రంప్ ప్రకటనలు చేస్తున్నారు. ఉదాహరణకు చైనాలో తయారై అమెరికాకు దిగుమతి అయిన ఒక కారు ఖరీదు 50,000 అయితే దానిపై 12,500 సుంకాన్ని దిగుమతి చేసుకున్న అమెరికన్ కంపెనీ మాత్రమే చెల్లిస్తుందని తెలుసుకోవాలి. ఇదే కారును అమెరికన్ వినియోగదారుడు కనీసం 70,000 చెల్లించి కొనాల్సివస్తుంది.అనగా 50,000 ఖరీదైన కారును సుంకం విధించడంతో 70,000లకు అమెరికా వినియోగదారుడే కొనడం వల్ల ట్రంప్ పెంచిన టారీఫ్ భారం దిగుమతిచేసిన దేశంపై (చైనా)కాకుండా దిగుమతి చేసుకున్న దేశంపై (అమెరికా) మాత్రమే పడుతుందని గమనించాలి. అనగా ట్రంప్ పెంచనున్నా టారీఫ్ ఆర్థికభారం అమెరికా వినియోగదారులపై మాత్రమే పడడంతో నేటి ట్రంప్ అమెరికన్లపై పన్నుల భారం ఉండదని తన పిడివాదాన్ని వినిపిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌లను పెంచడం వల్ల ఆయా వస్తువుల ధరలు అమెరికాలో చుక్కలను చూస్తాయని, కొన్నవారికి పరోక్షంగా టారీఫ్ ఆర్థికభారం వాతలు పడతాయని హెచ్చరిస్తున్నారు. అమెరికా ఎగుమతి చేసే వస్తువులకు ఆ దేశాలు సుంకాలను పెంచవద్దని, ఆ హక్కు తమకు మాత్రమే ఉందని నేరుగానే ట్రంప్ చెబుతున్నారు. గెలిచినా, ఓడినా తానదే పైచేయిగా ఉండాలనేతత్వం ట్రంప్‌ది మాత్రమేకాదు. అమెరికన్లదికూడా అని గత చరిత్ర రుజువు చేసింది. ప్రస్తుత ట్రంపరితనం చేస్తున్నది. అమెరికన్ డాలర్‌ను అంతర్జాతీయ ద్రవ్యంగా గుర్తించకపోతే లేదా అలాంటి ఆలోచనలు చేస్తే ఆ దేశాల అంతుచూస్తానని ఆర్థికంగా ట్రంప్ ఆవేశపడుతున్నాడు.మేం ఏంచేసినా ప్రపంచదేశాలు తలవంచుకొని వినాల్సిందేఅంటూ ప్రత్యక్షంగానే హెచ్చరిస్తున్నారు. మేధో వలసలతో అన్ని దేశాల నుంచి సర్వోన్నత మేధావులను ఉచితంగా తమ దేశానికి రప్పించుకొని,పౌరసత్వం ఇస్తూ తను అగ్రరాజ్యంగా వెలు గొందుతున్న అమెరికా, ఒకవేళ వారందరినీ డిపోర్టేషన్ చేస్తే ట్రంప్ అమెరికా చుట్టు అజ్ఞానపు చీకట్లు కమ్ముకుంటాయని డొనాల్డ్ మరిచిపోయారు కాబోలు. •

# ఉద్యోగ కల్పనతోనే దేశాభివృద్ధి సాధ్యం

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రజలచే ఎన్నుకున్న మన పాలకులు ప్రజల క్షేమం కోసం పెట్టుబడిదారుల్లాగా ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పన కల్పిస్తే అప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. అయితే మన పాలకులు మేము పాలించే వాళ్లమే కానీ పెట్టుబడిదారుల్లాగా పెట్టుబడులు పెట్టలేమంటారు.డెమోక్రసీ దేశంలో ప్లూటోక్రసీగా మారింది. దీనిని ఆసరాగా చేసుకుని మన కార్పొరేట్లో పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పన చేసేందుకు ఎన్ని రాయితీలు కల్పించిన ఉద్యోగ కల్పన అంతంత మాత్రంగానే ఉంది.అంతేకాకుండా పనిచేస్తున్న ఉద్యోగస్తుల పనిగంటలుపెంచి దేశాన్ని అభివృద్ధి చేస్తామని వారివాదన. పెట్టుబడిదారులకు లాభాలు పెరిగేందుకు పని గంటలు పెంచుతారని 150సంవత్సరాల క్రితమే కార్ల్‌మార్క్స్ అన్నారు.యువజనులు సుదీర్ఘ గంటలపాటు చేసే ఉత్పాదక కృషి ఒక వర్తమాన దేశాన్ని ధనిక దేశంగా మారుస్తుందని యువతరం మనసుల్లో నాటుకునేందుకే వారానికి 70 లేదా 90గంటల పాటు పనిచేయాలని నారాయణమూర్తి సుబ్రహ్మణ్యం చెప్పారు. వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు అని భావించవచ్చు కానీ యువత నిరుద్యోగాన్ని తగ్గించేది ఎట్లా? యువతలో నిరుద్యోగత 2011-12లో ఆరుశాతం ఉండగా 2022-23లో 11 శాతానికి పెరిగింది. లక్షల్లో నిరుద్యోగ యువత ఉంటే వేళల్లో కూడా ఉద్యోగాలు నేడు దేశంలో లేవు. ఇక పనిగంటలు పెంచి ఉన్న యువ ఉద్యోగుల ద్వారా పనిచేయిస్తే కొత్తగా ఉద్యోగాలు అసలే ఉండవుకదా? మన యువతకు సాంకేతిక పరిజ్ఞానం లేదని అసలు ఉద్యోగాలు లభించని ఈ రోజుల్లో ఈ ఆలోచన విధానం సరైనదేనా? మరొకవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేడు సాంకేతిక రంగాని శాసించే పరిస్థితి వచ్చింది. యువతకు ఈ సాంకేతిక పరిజ్ఞానం లభించినదే కొత్త ఉద్యోగాలు కల్పనకు. కానీఉన్న ఉద్యోగాలు పోయే పరిస్థితి రాబోయే రోజుల్లో జరుగుతుందని ఈ ఏఐతో 9 కోట్లకు పైగా ఉండే ఉద్యోగాలు పోతాయని, 40శాతం పైగా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకుంటాయని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులుపై ఈ ప్రభావం ఉంటుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తాజా నివేదిక తెలియజేసింది. ఈ నేపథ్యంలో పని గంటలు పెంచడం నిరుద్యోగాన్ని నిర్మూలించడం ఆర్థిక అభివృద్ధిని సాధించడం అభివృద్ధిబాటలోయువత అడుగులు వేయడం సాధ్యమేనా? ముందుగా యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. నిరుద్యోగంతో విదేశాలకు పోయేవారు 2011నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వం వదులుకున్నారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యా ఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి భారతీయ విద్యార్థులు 8.5 బిలియన్ డాలర్లకు విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే మన




దేశం ఎటుపోతున్నది అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృద్ధి కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు, ప్రజలకు కనీస అవసరాలు తిండి వసతి విద్యా వైద్యం మేరకు జరుగుతున్నది అనేది ముఖ్యం.దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రతిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగమే. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తు సేవల ఉత్పత్తి అవసరం ఇంకాపెరిగే, ఉద్యోగ కల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పని చేసే వయసులో ఉన్న వారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం.ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగాపాలు పంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహాలతో పనిపాట లేకుండా ఉంటే ఈదేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిరక్ష్యం చేస్తున్నందున యువతి జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు.అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లేకదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే. అయితే శ్రమ ఒకటే సరిపోదు. వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకుముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నా రని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవదూరంకాదు.ఇంతవరకు దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతి యువకులు నిరాశ నిస్పృహాలతో నీరసించిపోతున్నారు.ఇప్పుడు బహుళ జాతి కంపెనీల యజమానులు కూడా పని గంటలు పెంచి ఉన్న ఉద్యోగుల ద్వారా పనిచేయించాలనుకోవడం దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. దీని వల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురి కాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతతో దేశం మెరిసిపోతుంది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగిఉన్నారు.మొత్తం శ్రామికులలో చైనాలు 24శాతం, అమెరికాలో52శాతం,యునైటెడ్ కింగ్డమ్ 68శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతోఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. నేడు మౌలిక వసతుల కల్పనకోసం ప్రభుత్వాలు భారీగా ఉద్యోగకల్పనతో ఆర్థికాభివృద్ధి జరిగి ప్రజల ఆదాయాలు, డిమాండు

# ప్రజావాక్కు



## జమిలి ఎన్నికలు నష్టమే!

ఇకపైదేశంలో జరిగేసార్వత్రికఎన్నికలు జమిలి ప్రాతి పదికపై జరిపేందుకు కేంద్రప్రభుత్వం సమయాత్తమవుతోంది.అయితే జమిలీఎన్నికలు మనదేశానికి నష్టమని, లౌకిక విలువలు, రాజ్యాంగమూలాలకువిఘాతం కలిగిస్తుందని, రాజ్యాంగ బద్ధమే కాదని, అమలులో అసాధ్యమని, రాజకీయ సంక్లిష్ట సంక్షోభాలకు దారితీస్తుందని మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు.విదేశీ పాలకుల నియంతృత్వం తట్టుకోలేకస్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకోసంపోరాడి ప్రజాస్వామ్య పాలన ఏర్పరుచుకున్నాం. దీన్ని బలహీనపరచడం మంచి చర్యకాదు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే ఎంతఖర్చు అవుతుందనే విషయంపై సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ గత ఏడాదిలోనే అంచనాలను విడుదలచేసింది.ఒకేసారిఎన్నికలు నిర్వహిస్తేరూ.10 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర అసెంబ్లీకి ఎమ్.ఎల్.ఎ.గా ఎన్నికయిన తరువాత సెషన్సు జరుగుతున్నంత కాలం హాజరు అవ్వాలి. వీరికి అత్యధిక జీతాలు ప్రజల సొమ్మునుండి చెల్లింపబడుతున్నాయని తెలుసుకోవాలి.నియోజకవర్గ సమస్యలను సభకునివేదించి పరిష్కారాలనుసూచించాలి.అంతేకాని సభకు హాజరు కాకుండా బయట నుండి విమర్శలు చేయడం సబబుకాదు.ఏవో కొన్ని విపత్కర పరిస్తుతులలో హాజరు కాకపోవచ్చు.అదివేరేసంగతి.తెలంగాణాలోప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్‌రావు ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమకు అసెంబ్లీకిరావడం ఇష్టం లేకుంటే రాజీనామాలు చేసి మరొకరికి అవకాశం ఇవ్వాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రిజర్వేషన్ గడువు పెంచాలి

రైల్వే రిజర్వేషన్ ఇంతకుముందు మూడు నెలల ముందు చేసుకునే సౌకర్యం ఉండేది.కాని ఇప్పుడు రెండు నెలలకు కుదించారు. జనప్రయాణ రద్దీ దృష్ట్యా మళ్లీ 90 రోజులు పెడితే బాగుంటుంది. మామూలు ప్రయాణాలు కాకుండా తిరుమల సేవా, దర్శన టిక్కెట్లు, రైలు టిక్కెట్ల సమన్వయం కాకుండా ఉంది. అందువలన కూడా 90 రోజుల ముందు రిజర్వేషన్ సౌకర్యంగా ఉంటుంది.

-తిరుమల దేవి, హైదరాబాద్

## కేసులు రోజు వారీ విచారించాలి!

జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో రోజువారీ విచారణ జరపాలని సిబిఐ కోర్టును సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది. గతంలో కూడా సుప్రీంకోర్టు ఎం.పి.ల, ఎమ్మెల్యేల కేసులను సత్వరం విచారణజరిపి పరిష్కరించమనిఆదేశించినా అమలుకు నోచుకోలేదు! ఇప్పుడుకూడా రోజువారీ విచారణ చేపట్టామన్నారుకానీ నిర్దిష్టకాలంలో పరిష్కారంచేయమనిచెప్పలేదు? అలాగే మరి ఇతర ప్రజా ప్రతినిధుల కేసుల మాటేమిటి? సుప్రీంకోర్టు ప్రజా ప్రతినిధుల కేసుల విషయంలో మరింత స్పష్టమైన ఆదేశాలుఇవ్వాలి.జడ్జీలకు నాట్ బిఫోర్‌మి సౌలభ్యాన్ని రద్దు చేయాలి. అలాగే విచారణ మధ్యలో జడ్జీలను బదిలీ చేయడం సరి కాదు! న్యాయ కోవిదులు వీటిపై చొరవ చూపాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ట్రంప్ చేతిలో చిన్నదేశాలు

అమెరికా గ్రేట్ అగైన్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ తనవిధాన నిర్ణయాలతో అమెరికాకు ఉన్న నాయకత్వ స్థానాన్ని పక్కకు తప్పించేట్టుఉన్నారు. కంచెలతో అల్పాదాయ దేశాలను తన గుప్పిట్లో పెట్టుకోవాలి అనిచూడడం ఎంతవరకు సమంజసం. ఇప్పుడు ఒక్కటిమాత్రం స్పష్టంయూరప్ తన ప్రాభవాన్ని కోల్పోతున్నది. ఇక ఆసియా ప్రపంచ రారాజు కాబోతోంది. ఎందుకని భారత్ లాంటి దేశాలను ఇవ్వాళ ప్రపంచ విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తున్నాయ్‌మరి.ఇకపోతే ఇండో పసిఫిక్‌గా మారడమే దీనికి పెద్ద నిదర్శనం. అవుతే ఇక ప్రపంచ వాతావరణ ఒప్పందం 2015 నాటి పారిస్ ఒప్పందం నుండి బయటికి వచ్చి అమెరికా లాంటి దేశాలు మరింత బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ మరింతప్రభావాన్ని కోల్పోతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

## అధికారులను నియమించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య అభివృద్ధికి ఎక్కువగా కృషి చేస్తుంది.టీచర్స్,లెక్చరర్స్,నియామకాలనుచేపట్టడం జరిగింది. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులను కూడా నియమించాలి. ప్రతి జిల్లాలో చాలా తక్కువమంది మండల విద్యాశాఖ అధికారులుండడం వలన ఇతర మండలాలను ఇన్చార్జిగా అదనపు విధులను నిర్వహించడం వలన పరిపాలన పర్యవేక్షణ ఇబ్బందులున్నాయి. మండల పరిధిలో ఉన్న ప్రతి పాఠశాల విద్యార్థులకు విద్య అభివృద్ధికి కృషి చేయాలి. నియామకాలు పూర్తి అయ్యేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అందరికి ఆరోగ్యం.. రూ. 25 లక్షల బీమా



## ఢిల్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్ మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశరాజధాని అసెంబ్లీ ఎన్నికలంటేనే అన్ని రాజకీయపార్టీలకు ప్రతిష్టాత్మకం అవుతుంది. ఎవరికి వారు హామీల వర్షం కురిపిస్తున్నారు. బిజెపి అయితే రెండు మేనిఫెస్టోలు విడుదలచేసింది. ఇక అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ అయితే రోజుకొక కొత్త హామీ వినిపిస్తోంది. అన్ని పార్టీలతోను పోలిస్తే చివరికి కాంగ్రెస్ పార్టీకూడా తన మేనిఫెస్టో రెండోసారి విడుదలచేసినట్లే భావించాలి. అందరికీ ఆరోగ్యం పథకం కింద రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమా కల్పిస్తామంటూ ముందుకువచ్చింది. కీలకంగా ఐదు గ్యారంటీలతో కూడిన మేనిఫెస్టోతో ముందుకువచ్చింది. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఆర్థికసాయం ఇస్తామని వెల్లడించింది. మెహంగై ముక్తియోజన కింద సిలిండర్‌కు రూ.500 చప్పున వంటగ్యాస్; ఉచితరేషన్ కిట్, సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, నిరుపేదలకు నెలకు ఐదువేల చొప్పునపింఛన్ ఇస్తామని ప్రకటించింది. యువతకోసం ప్రైవేటు లేదా ప్రభుత్వరంగంలో ఒక ఏడాది అప్రెంటిస్‌షిప్ నెలకు రూ.8500 భృతి కల్పిస్తామని వెల్లడించింది. ప్యారీదీదీ కింద మహిళలకు ప్రతినెల రూ.2500 ఆర్థికసాయం చేస్తామని ప్రకటించింది. 300 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలు హస్తం పార్టీప్రకటించింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ పార్టీ అధ్యక్షుడు దేవేంద్రయాదవ్ బుధవారం ఈమేనిఫెస్టోను విడుదలచేసారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీప్రజలకోసం ఐదు గ్యారెంటీలుప్రకటించారు.

గ్యారంటీ అంటే పౌరుల హక్కు. అర్థం. ఆప్ ,బిజెపిలు ఢిల్లీ కాలుష్యాన్ని కట్టడిచేయలేక పోతున్నాయని విమర్శించారు. ఇక ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని పూర్వాంచల్ వాళ్లకోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని దేవేంద్ర యాదవ్ తెలిపారు. కాగా ఫిబ్రవరి ఐదున ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆప్ బిజెపి, కాంగ్రెస్‌లు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి.



## సౌదీలోని జిజాన్‌లో రోడ్డు ప్రమాదం

### తొమ్మిదిమంది భారతీయులు మృతి

**దుబాయి, జనవరి 29:** సౌదీ అరేబియా పశ్చిమప్రాంతంలోని జిజాన్ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో తొమ్మిది మంది భారతీయులు మరణించడంపట్లసౌదీ విదేశాంగశాఖ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్‌కు పూర్తిసమాచారం ఇచ్చామని, పూర్తిసహకారం అందిస్తోందని అధికారులు చెప్పారు. భారత్‌లోని అధికారులు, బాధితకుటుంబాలతో టచ్‌లో ఉన్నామని, ఈఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలనికోరుకుంటున్నట్లు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో పోస్టుచేసింది. మృతులు ఏప్రాంతానికి చెందినవారనేది ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ఈఘటనపై కేంద్ర విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ స్పందించారు. ప్రమాదంలో భారత పౌరుల మరణవార్త తనను తీవ్రంగా కలిచివేస్తోందన్నారు. బాధిత కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతున్న జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు తెలిపారు.



## కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం కేసునమోదు

**న్యూఢిల్లీ,జనవరి 29:** ఆమ్ ఆద్మీ పార్టీఅధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై హరియాణాప్రభుత్వం కేసునమోదుచేస్తున్నట్లు మంత్రి విపుల్‌గోయల్ వెల్లడించారు. యమునా నదిని బిజెపి ప్రభుత్వం విషపూరితంచేస్తోందని కేజ్రీవాల్ చేసిన అసంబద్ధమైన ఆరోపణల నేపథ్యంలో ఈచర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ మా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హర్యానా ఢిల్లీప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే మేం ఊరికే విడిచిపెట్టమని దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని కేజ్రీవాల్‌మాటలు అవాస్తవమని నిరూపిస్తామని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానాలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యమునానదిలోకి కావాలనే పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని కేజ్రీవాల్ సోమవారం ఆరోపించారు.

నదిలో విషం కలపడంద్వారా ప్రజలను హతమార్చాలని చూస్తోందన్నారు. ఉద్దేశ పూర్వకంగానే పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదే అంశంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి విలేకరులతో మాట్లాడుతూ యమునను కలుషితంచేయడం జల ఉగ్రవాదం అని అభివర్ణించారు. హరియాణా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమ్మోనియం స్థాయిలు ఆరురెట్లు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా కేజ్రీవాల్‌చేసిన ఆరోపణలను ఢిల్లీ జల్‌బోర్డు కొట్టిపడేసింది. ఈ ఆరోపణల్లో నిజం లేదని ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని ఢిల్లీ జల్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి హితవుపలికారు. ఈ అంశాన్ని ఎల్జీదృష్టికి తీసుకెళ్లాలని ఛీఫ్ సెక్రటరీని కోరారు.

# 30 లక్షల ఉద్యోగులకు ట్రంప్ ఉద్వాసన!



## ఖర్చు ఆదా పనిలో ట్రంప్ సర్కార్

**వాషింగ్టన్, జనవరి 29:** అమెరికాలోప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బై ఔట్‌ను ప్రకటించింది. ఆఫీస్ ఆఫ్ పర్సనల్‌మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో కూడా జారీ అయింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లుతెలిపారు. ఈ మేరకు ఒక ఈమెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు పంపించారు. స్వచ్ఛందంగా ఉద్యోగాలు వదులుకుంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఫిబ్రవరి ఆరవతేదీలోపు తమ నిర్ణయం వెల్లడించాలని స్పష్టంచేసారు.

ఉద్యోగాలు మానేద్దామని అనుకుని ఆగిపోయిన వారు ఈ విధానంఎంచుకోవచ్చని కొవిడ్ తర్వాత చాలా మంది ఉద్యోగులు రిమోట్ విదానంలో పనిచేస్తున్నారని, తాజాగా వారు వారానికి ఐదురోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. విధులకు హాజరుకావడం ఇష్టంలేని ఉద్యోగులు ఈకొత్తపద్ధతి ఎంచుకోవచ్చని చెపుతున్నారు. పదినుంచి 15శాతం మంది ఈ కొత్త వ్యవస్థను ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతం అయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్లవరకూ తగ్గుతాయనిఅంచనా. ఓవైపు ఫెడరల్ నిధులు రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త వెలుగులోకిరావడం ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అయింది. స్థానిక సంస్థల ప్రభుత్వాలు, లాభాపేక్షలేని సంస్థలపై ఈప్రభావం ఎక్కువ ఉంటుంది.

2023 చివరినాటికి సుమారు 30 లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెపుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి కేంద్రం లెక్కలప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పనిచేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్దిశాతం మంది ఆమోదించినా అది ప్రభుత్వపాలన ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావంచూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, నీటిపరీక్షల విభాగం వైమానిక రంగం నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని అంచనా. మరోవైపు అమెరిన్ ఫెడరేషన్ ఆఫ్‌గవర్నమెంట్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీమాట్లాడుతూ వలంటరీ బైఔట్‌గానే చూడాలని డిమాండ్‌చేస్తున్నారు.

# కాంగ్రెస్, ఆప్‌ల పాలనలో చితికిన ఢిల్లీ ప్రజల బతుకులు



## ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశరాజధానిలో వచ్చేనెల 5వ తేదీ తర్వాత ఆప్ సర్కారు పోయి బిజెపి ప్రభుత్వం వస్తుందని, ఈమాట తాను చెప్పడంలేదని యావత్ ఢిల్లీప్రజలంతా ఆదే అంటున్నారని ప్రధానిమోడీ అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికీ నల్లానీళ్లు కావాలని ట్యాంకర్ మాఫియానుంచి విముక్తికల్పించాలని కోరుకుంటున్నారని ప్రధానిచెప్పారు. గత 11 ఏళ్లుగా అదికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలం అయిందని విమర్శించారు. ఆప్ అబద్ధపు ఆహామీలను ఇపుడు ఢిల్లీప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని, ప్రజలు డంబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈసభకు హాజరయిన జనసంఖ్యే చెపుతోందన్నారు.

ఢిల్లీ బిజెపి విడుదలచేసిన మేనిఫెస్టోను ప్రధాని ప్రశంసించారు. అన్ని వర్గా లకు సంక్షేమఫలాలు అందించేలా మానిఫెస్టో ఉందన్నారు. 21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని, అయినా ఢిల్లీప్రజల బతుకుల్లో చెప్పుకోదగిన మార్పులు రాలేదని ప్రధాని విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు పేలవమైన మౌలిక సదుపాయాలుడ్రైనేజి వ్యవస్థ కాలుష్యం మురుగునీరు తదితర సమస్యలు ఢిల్లీప్రజలను వేధిస్తున్నాయన్నారు.

కాగా సుమారు 27 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరమైన బిజెపి ఈసారి కచ్చితంగా అదికారంలోకి రావాలని పట్టుదలగా ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోందని మళ్లీ అధికారం తమదేనని ఆప్‌కూడా ధీమాతో ఉంది. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఢిల్లీ నియోజకవర్గాల్లో ప్రధానిమోడీ తన ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ప్రధానితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా తదిత రులు కూడా ప్రచారంలో తమ జోరుహోరును కొనసాగిస్తున్నారు. మోడీ తన ప్రచారం మొత్తం కాంగ్రెస్, ఆప్‌లపైనే ఎక్కుపెట్టారు. హర్యానా యమునానదిని కలుషితం చేస్తోందని విష పూరితంచేస్తోందని ఆరోపించడంపై మోడీ మండి పడ్డారు.

హర్యానా ఢిల్లీలో నివసించేప్రజలు ఒకరు కాదా అని హరియానా ప్రజల బంధు వులు ఢిల్లీలోలేరా, తమ సొంతప్రజలు తాగే నీటిని హర్యానా విషపూరితంచేస్తుందా అని ప్రశ్నించారు. హర్యానాపంపిస్తున్న నీటిని ఢిల్లీలో ప్రతి ఒక్కరు వాడుకుంటున్నారని, అందులో ఈ ప్రధాని కూడా ఉన్నారనికేజ్రీవాల్ వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో ట్రాఫిక్ జామ్‌లు, నీళ్ల నిలవడం కాలుష్యం అన్ని సమస్యలు అలాగే ఉన్నాయని, మీ ఓటుమాత్రమే వీటికి విముక్తి కల్పిస్తుందని అన్నారు.

# లోక్‌సభలో మెజారిటీ లేకున్నా బిజెపికే అధికారం..



## అందుకు కాంగ్రెస్ పార్టీనే కారణం! : మమతా బెనర్జీ

**కోల్‌కతా, జనవరి 29:** గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి అధికారం రావడానికి కాంగ్రెస్సే కారణమంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా బంగ్లార్ నిర్చచోన్ ఒ అమ్రా పేరుతో తాను రాసిన మూడు పుస్తకాలను ఆమె విడుదల చేశారు. ఆ పుస్తకంలో 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై లోతైన విశ్లేషణ చేశారు. అయితే బిజెపి గెలుపుకు కాంగ్రెస్ కారణమని అందులో దీదీ పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ఓటమి లక్ష్యంగా ప్రతిపక్షాన్నీ ఓ కూటమిగా ఏర్పడ్డాయి. అన్ని కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకెళ్లాయి.

కానీ నాయకత్వం కోసం కూటమి లోని అభ్యర్థులు పరస్పరం పోటీకిదిగారు. తృణమూల్ కాంగ్రెస్ శాయశక్తులా కృషి చేసి నప్పటికీ కాంగ్రెస్ వైఫల్యం కారణంగా ఇండియా కూటమికి గెలుపు దక్కకుండా పోయింది. మెజారిటీ రాకపోయినా బిజెపి అధికారం దక్కింది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు కూడా మిత్రపక్షాల మద్దతు వల్లే దక్కాయి. ఇండియా కూటమికి ఎక్కువ మద్దతు రావడానికి తృణమూల్ కాంగ్రెస్ కారణం. మా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ప్రజా మద్దతు లభించింది. రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలోని వామపక్షాలతో కాంగ్రెస్ సీట్ల పంపకాల ఒప్పందం చేసుకున్నప్పటికీ టిఎంసికి వ్యతిరేకంగా తీవ్రంగా పనిచేసింది. బిజెపితో రహస్య ఒప్పందం చేసుకుంది అని ఆమె ఆరోపించారు.

గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే 240 స్థానాలు గెలుచుకుని భారీ విజయం సాధించింది. మూడోసారి అధికారం చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు, ఇండియా కూటమి కూడా గట్టిపోటీ ఇచ్చింది. అయినప్పటికీ అధికారం సొంతం చేసుకోలేక పోయింది. దీనికి కాంగ్రెస్ అతివిశ్వాసమే కారణమంటూ భాగస్వామ్య పార్టీలన్నీ విమర్శలు చేస్తున్నాయి. తాజాగా టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ తన పుస్తకంలో లోక్‌సభ ఎన్నిలపై లోతుగా విశ్లేషణ చేశారు.

# మహాకుంభ్‌కు ప్రత్యేకరైళ్లను నిలిపివేసిన రైల్వేశాఖ

**మహాకుంభ్‌నగర్, జనవరి 29:** మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళాలో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్‌నుంచి ప్రయాగరాజ్‌కు వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారులనుంచి మళ్లీ ఉత్తర్వులు వచ్చేంతవరకూ సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాట్‌కు భక్తులు వస్తున్న వాహనాలు బస్సులను ప్రయాగరాజ్ సరిహద్దుల్లో 24 గంటలపాటు నిలిపివేసామన్నారు. కుంభమేళాప్రాంతంలో ఇప్పటికే పదికోట్లమంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనావేస్తుండటంతో 24 గంటలపాటు ఇతరులను అనుమతించడంలేదని జిల్లామేజిస్ట్రేట్ దినేశ్‌చంద్ర అన్నారు.

మరోవైపు ఇతరప్రాంతాలనుంచి ప్రయాగరాజ్‌కు వస్తున్న రైలు సదుపాయాలను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాగరాజ్‌నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసామన్నారు. రైల్వేస్టేషన్‌లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రజలు భద్రతా నియమాలు పటించి తమతో సహకరిం చాలని కోరారు. ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభ మేళాకు మౌని అమావాస్య సందర్భంగా కోట్ల మందిప్రజలు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. మరో 100 మందికిపైగా గాయపడినట్లు సమాచారం త్రివేణిసంగమం ప్రధానకేంద్రం వద్దకు రాకుండా సమీపంలోని ఘాట్లవద్ద పుణ్యస్నానాలు ఆచరించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అయితే మరణాల సంఖ్యపైయూపి సర్కారు ఇంకా అదికారిక ప్రకటన మాత్రంచేయలేదు.



సెంచరీ కొట్టేశాం.. రాకెట్, ఉపగ్రహ నమూనాలు చూపిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు

# ఇస్రో, నాసా సంయుక్త ఉపగ్రహం నిసార్ ప్రయోగం త్వరలోనే

## ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

**శ్రీహరికోట (తడ), జనవరి 29 ప్రభాతవార్త:** ఇస్రో, నాసాలు కలిసి సంయుక్తంగా నిసార్ ఉపగ్రహాన్ని శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. జిఎస్ఎల్వి-ఎఫ్16 రాకెట్‌ద్వారా ఈ ప్రయోగం ఉంటుందన్నారు. బుధవారం ఆయన షార్‌లోని మీడియా సెంటర్లో సహచర శాస్త్రవేత్తలతో కలిసి మాట్లాడారు. రాకెట్ ప్రయోగం జరుగుతున్నంత సేపు నూతన సారధి నారాయణన్ కొంత ఉద్విగ్నతతో కనిపించారు. మూడు దశలు రాకెట్ ప్రయోగం ముగిసిన తర్వాత ఆయన ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పక్కనే ఉన్న షార్ డైరెక్టర్ తదితరులను హత్తుకొని ఆనంద భాష్పాలు కార్చారు. బుధవారం తమిళులకు అత్యంత ఇష్టమైన తైఅమావాస్య కావడంతో పక్కా తమిళవాసి నారాయణన్‌కు అదేరోజు తొలి విజయం లభించింది. అనంతరం మీడియా సెంటర్లో ఆయన సహచర శాస్త్రవేత్తలతో కలిసి ఉపగ్రహం, రాకెట్ నమూనాలు ప్రదర్శించారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఆయన మాట్లాడుతూ గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

శ్రీహరికోటలో మూడవ ప్రయోగ వేదిక శంకుస్థాపన కోసం ప్రధాని నరేంద్రమోడీని ఆహ్వానిస్తున్నామని, త్వరలోనే కార్యక్రమాల వివరాలు అందుతాయన్నారు. నాలుగవ ప్రయోగ వేదిక తమిళనాడులోని కులశేఖరపట్టణంలో నిర్మాణంలో ఉన్న సంగతిని గుర్తుచేస్తూ అక్కడ మరో రెండేళ్ల తర్వాత మాత్రమే రాకెట్ ప్రయోగాలు ఉంటాయని చెప్పారు. మిషన్ డైరెక్టర్ థామస్ కురియన్ మాట్లాడుతూ ఖచ్చితమైన ప్లేస్‌కి నావిక్ ఉపగ్రహం ప్రవేశించినట్లు చెప్పారు. వెహికల్ డైరెక్టర్ ధన, అసోసియేట్ వెహికల్ డైరెక్టర్ మేరీ మాథ్యూ, శాటిలైట్ డైరెక్టర్ కార్తీక్‌తోపాటు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ కున్హికృష్ణన్, యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ శంకరన్, శాట్ డైరెక్టర్ నీలేష్ దేశాయ్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ మోహన్, ఇశాక్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్ఆర్ఎస్‌సి డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్, హెచ్ఎఫ్ఎఫ్‌సి డైరెక్టర్ టికె సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# శిశువు కడుపులో పిండం..

### మహారాష్ట్రలోని బుల్దానా ఆసుపత్రిలో చోటు చేసుకున్న ఘటన..

**ముంబయి, జనవరి29:** మహారాష్ట్రలో ఓ అరుదైన ఘటన వెలుగు చూసింది. ఓ గర్భిణి కడుపులో పెరుగుతున్న శిశువు కడుపులో పిండం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర బుల్దానా జిల్లాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో 32 ఏళ్ల గర్భిణి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఆ పరీక్షల్లో గర్భస్థ శిశువు కడుపులో పిండం ఉన్నట్లు బయటపడింది. దీన్ని ఫీటస్ ఇన్ ఫీటుగా పిలుస్తుంటారని వైద్యులు తెలిపారు. కవలలు ఏర్పడే క్రమంలో అడ్డంకులు కలిగి ఇలాంటివి జరుగుతాయట. ఇలాంటి అరుదైన కేసులు ప్రపంచవ్యాప్తంగా 200 నమోదు కాగా భారత్‌లో 15,20 కేసులు వెలుగచూశాయని అక్కడి డాక్టర్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యంగానే ఉన్నారని ఆమెకు సాధారణ కాన్పు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అయితే పుట్టిన వెంటనే ఆ బిడ్డకు ప్రత్యేక సంరక్షణ అవసరమన్నారు.

# వైట్‌హౌస్‌లోకి ఇక న్యూమీడియా ఎంట్రీ

**వాషింగ్టన్, జనవరి 29:** శ్వేతసౌధంలో రెండోసారి అధ్యక్షుడిగా పగ్గాలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ కొత్త ఒరవడికి నాంది పలుకుతున్నారు. వైట్‌హౌస్‌లో సాంప్రదాయ మీడియాతోపాటు ఇన్‌ఫ్లుయెన్సర్లు, పాడ్‌కాస్టర్లు, కంటెంట్ క్రియేటర్లకు చోటు కల్పించినట్లు మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు.

లక్షలమంది అమెరికన్లు యువత సాంప్రదాయేతర మీడియాపై ఎక్కువ ఆధారపడుతున్నారని అందుకే స్వతంత్ర పాత్రికేయులు, పాడ్‌కాస్టర్లు, సోషల్‌మీడియి ఇన్‌ఫ్లూయెన్సర్లు, కంటెంట్‌క్రియేటర్లకు వైట్ హౌస్‌లో అవకాశం కల్పిసున్నామని, ఇది అధ్య క్షుడు ట్రంప్ సందేశాలు వీలైనంత ఎక్కువ మందికి చేరేలా చేస్తుందని అదే మా బృందం కర్తవ్యంకూడా అని లీవిట్ తెలిపారు. సాంప్రదా యంగా వస్తున్న మీడియా బ్రీఫింగ్ రూమ్‌లో ప్రెస్ సెక్రటరీ సిబ్బందికి రిజర్వుచేసిన మొదటి ముందువరుస సీటును న్యూమీడియా సీటుగా మారుస్తున్నట్లు వెల్లడించారు. యాక్సియోస్, బ్రెయిట్ బార్ట్ వంటి ఔట్‌లెట్లకు రోజూ శాశ్వత సీటు కల్పిస్తామని హామీఇచ్చారు. గతపాలనలో రద్దయిన 400 మంది జర్నలిస్టుల ప్రెస్ పాస్‌లను తిరిగిపునరుద్ధరిస్తామన్నారు.

# సెర్బియా సంక్షోభంలో ప్రధాని రాజీనామా!

**బెల్‌గ్రేడ్, జనవరి 29:** సెర్బియాలోని నోవీసాడ్ నగరంలో గత ఏడాది నవంబరులో రైల్వేస్టేషన్ ముఖద్వారం పైకప్పు కూలి 15 మంది మరణించినప్పటినుంచి విద్యార్థులుచేపట్టిన అవినీతి నిర్మూలన ఉద్యమం ఉధృత రూపం దాల్చింది. ఉద్యమ తీవ్రతకు తలొగ్గిన ప్రధాన మంత్రి మిలోస్ వుచెవిచ్ రాజీనామాచేసారు. అయినా దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ ఉచిచ్ నిరంకుశ పాలనపై ప్రజల ఆగ్రహం చల్లారడం లేదు. ప్రధాని వుచెవిచ్‌తో రాజీనామా చేయిస్తే అంతమాత్రాన సమస్య పరిష్కారం అవుతుందని ఉచిచ్‌భావిస్తే అంతకంటే పెద్దపొరపాటు మరోటి ఉండదని బెల్‌గ్రేడ్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు బ్రానిమిర్ జొవానోవిచ్ అన్నారు. సెర్బియాలో నియంతృత్వం నశించాలంటే సంపూర్ణ రాజకీయ మార్పులు రావాలని ఆయన ఉద్ఘాటించారు. అవినీతినిర్మూలనకు విద్యార్థులుచేపట్టిన ఉద్యమానికి మేధావులు, న్యాయమూర్తులు, రైతులు, న్యాయవాదులు నటులు కూడా మద్దతు తెలుపుతున్నారు.

ప్రభుత్వ అవినీతివల్లే రైల్వేస్టేషన్ ముఖద్వారా పైకప్పు కూలిందని ఆరోపిస్తూ విశ్వవిద్యాలయ విద్యార్థులు సోమవారం రాజ ధాని బెల్‌గ్రేడ్ వీధుల్లో 24 గంటలపాటు రవాణాను స్తంభింపచేసారు. వీరికి మద్దతుగా అన్ని రంగాలవారూ వీధుల్లోకి వచ్చారు. ప్రధానివుచెవిచ్ రాజీనామాను సెర్బియా పార్లమెంటు 30 రోజుల్లో ఆమోదించి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడమాలేక మధ్యంతర ఎన్నికలు జరిపించడమా అన్ని తేలాల్సి ఉంది. మంత్రివర్గంతో అధ్యక్షుడు ఇదే విషయమై చర్చలు జరుపుతున్నారు.

# గుండెపోటుతో ఆసుపత్రికి వచ్చిన మహిళ.. పట్టించుకోని డాక్టర్, వైద్యం అందక మృతి!

**లక్నో, జనవరి 29:** ఓ వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా మహిళ మృతిచెందిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని మైన్‌పురిలో చోటుచేసుకుంది. గుండెపోటుతో బాధపడుతున్న మహిళను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తీసుకువచ్చినా వైద్యులు సరైన సమయంలో వైద్యం అందించకపోవడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైన్‌పురి జిల్లాకు చెందిన ప్రవేశ్‌కుమారి(60) అనే మహిళకు ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు ఆమెను వెంటనే సమీపంలోని మహారాజా తేజ్‌సింగ్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ ఆదర్శ్ సెంగార్‌ను సంప్రదించగా బాధితురాలి వద్దకు నర్సులను పంపి ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూస్తూ కూర్చున్నాడు. మహిళ కుటుంబ సభ్యులు వైద్యం చేయాలని అడిగినా పట్టించుకోలేదు. అయిదు నిమిషాల పాటు బాధతో విలవిలలాడిన బాధితురాలు సరైన వైద్య సహాయం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోయింది. ఆగ్రహించిన మృతురాలి కుటుంబసభ్యులు డాక్టర్‌పై దాడి చేశారు. దీంతో ఆసుపత్రికి సిబ్బందికి మధ్య వివాదం నెలకొంది. వైద్యం చేయమని పదే పదే అడిగినా తమ తల్లి ప్రాణం పోయేదాకా డాక్టర్ రీల్స్ చూస్తూ కూర్చున్నాడని మృతురాలి కుమారుడు గురుశరణ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

తమ తల్లికి ఎందుకు వైద్యం చేయలేదని ప్రశ్నించినందుకు వైద్యుడు తమపై దాడి చేశాడని పేర్కొన్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వైద్యుడిపై కేసు నమోదు చేశారు. చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సిసిటివిని పరిశీలిస్తున్నామని, ఆరోపణలు నిజమైతే వైద్యుడిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.


# తహసిల్దార్ వద్ద ఎనిమిది మందిని బైండోవర్



**చాట్రాయి, జనవరి 29, ప్రభాతవార్త :** నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో నేరమునకు పాల్పడిన చాట్రాయి తహసిల్దారు ఎదుట ఎనిమిది మందిని బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య చెప్పారు. ఈ సందర్భంగా బైండోవర్ అయిన వారిని చాట్రాయి తహశీల్దార్ మరలా నేరములకు పాల్పడితే లక్ష జరిమానా మరియు ప్రభుత్వం వారు అందించే సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించినట్లు ఆయన చెప్పారు.వారి వివరాలను వెల్లడిస్తూ రేగుల రమ దేవి,తుమ్మగూడెం దారవతు సోమరాజు,దరవతు కుమార్, పోతనపల్లి ధరావతు శ్రీను,పోతనపల్లి ములుగుమాటి కిరణ్ కుమార్,టి. గుడిపాడు హసవతు బాల రాజు, పోతనపల్లి చల్లారంగారావు, తుమ్మగూడెం లను బైండోవర్ చేసినట్టు ఆయన వెల్లడించారు.

# బాక్స్ టెండర్లపై దద్దరిల్లిన కౌన్సిల్

- లేని లిప్టుకు నిధులా... వెలగని దీపాలకు కొరతా..
- కౌన్సిల్ కుదిపేసిన కొత్తపల్లి....కేసరి
- చిత్రగుప్తుడు మళ్ళీ పుట్టాడా... నాని వెంగ్య బాణాలు





**ప్రభాతవార్త నరసాపురం:** నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బర్రె వెంకటరమణ అధ్యక్షతన బుధవారం జరిగింది. కంపోస్ట్ యార్డ్ నిమిత్తం వేముల దీవిలో కొనుగోలు చేసిన ఐదు ఎకరాల స్థలం విషయంలోనూ బాక్స్ టెండర్లు వీధి దీపాల వ్యవహారం మున్సిపల్ స్థలాల కబ్జా వార్డుల్లో తిష్ఠ వేసిన సమస్యలు కమిషనర్ను ఊపిరాడకుండా చేశాయి. కొత్త పన్నులు వేయడం 300 కొళాయల నీటి చార్జీల వసూలు తదితర అంశాలపై సభ్యులు కేసరి గంగరాజు కొత్తపల్లి నాని వన్నెం రెడ్డి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. బాక్స్ టెండర్ వ్యవహారంలో చైర్ పర్సన్ కూడా తెలియకుండా నడుస్తుందని ఆరోపించారు. దీన్ని వెనక ఎవరు ఉన్నది బయట పెట్టాలన్నారు. రోప్ లైటింగ్ విషయంలో మున్సిపాలిటీకి నష్టం కలిగే పనులు చేశారని దీనికి బాధ్యులు ఎవరని గంగరాజు నిలదీశారు. పరిపాలన ఆమోదం కోసం అజెండాలో ప్రవేశ పెట్టిన పనులు అసలు చేయగలమా అని ఇన్ని పనులకు బడ్జెట్ ఎలా వస్తుందని అజెండా చదివాక



లెక్కల తీరితేనులు చూసి చిత్రగుప్తుడు మళ్లీ పుట్టాడా అనే అనుమానం కలుగుతుందని వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని వ్యంగంగా అన్నారు. కంపోస్టు యార్డు నిమిత్తం మున్సిపాలిటీకి చెందిన స్థలాల్లో మునిసిపాలిటీ తెలియకుండా రెవిన్యూ వారు పట్టాలు ఎలా ఇస్తారని సభ్యులు ప్రశ్నించారు. అక్కడ చెత్త వేయడానికి గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు కాబట్టి మంచి దర వస్తే ఆ స్థలాన్ని విక్రయించి మున్సిపాలిటీకి ధనం ఇచ్చి ఆ స్థలం తీసుకోవాలని సూచించారు. కోటిపల్లి సురేష్ జనసేన కౌన్సిలర్లు వై.కే.ఎస్ బొంతు రాజశేఖర్ వి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

**ఏలూరు టౌన్ ,జనవరి, 29, ప్రభాత వార్త :** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్నిరాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఆ షెడ్యూల్ ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ఆరోజు నుండి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరణ, ఫిబ్రవరి 10న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 4.00 గం. వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, ఫిబ్రవరి 3వ తేదీన కౌంటింగ్ ఉంటుందన్నారు. మార్చి 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు, కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 440 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిలో 3,15,261 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అదే విధంగా ఈ ఎన్నికల నేపద్యంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందన్నారు. సమావేశంలోజిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నెరుసు నెలరాజు(బిజెపి), ఎస్. అచ్యుత బాబు(టిడిపి), డిఎన్ విడి ప్రసాద్(సిపిఐఎం), ఎం. కృష్ణ(జనసేన), ఎ. రతన్ కాంత్(బిఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.



# కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా.

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ.

**ఏలూరు టౌన్ , జనవరి 29, ప్రభాత వార్త :** కొల్లేరు ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న ప్రజల సమస్యలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకువెళ్లి, న్యాయం చేసేందుకు తను వంతు కృషి చేస్తానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయం ప్రతినిధులను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కొల్లేరు పరిరక్షణ సమితి నాయకులు యేసు రాజు, సత్యనారాయణ, బీకేఎం నాని, కొల్లి బాబి, తదితరులు కలిసి కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలతో కూడిన సమగ్ర నివేదికను బుధవారం అందజేశారు. అనంతరం అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కొల్లేరు పరిరక్షణ సమితి నాయకులు ఎంపీ మహేష్ కుమార్ కు ఫోన్ లో వివరించారు. గతంలో చంద్రబాబు నాయుడు కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపారని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టనట్లు వ్యవహరించడం వల్ల కొల్లేరు సమస్య మొదటికొచ్చిందని పరిరక్షణ సమితి నాయకులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కైకలూరులో జరిగిన సమావేశంలో తీర్మానించిన వివరాలు, కొల్లేరు ప్రాంత ప్రజల అభిప్రాయాలను త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కలిసి వివరిస్తానని ఎంపీ మహేష్ కుమార్ కొల్లేరు పరిరక్షణ సమితి నాయకులకు భరోసా ఇచ్చారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడానికి ఎమ్మెల్యేలతో కలిసి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విస్మరించడంతో ప్రస్తుతం ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకుందని ఎంపీ పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగరాణి

**పెనుమంట్ర, జనవరి-29, ప్రభాతవార్త:** పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు జనవరి-31న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా తొలుత హెలిపాడ్ ప్రాంతాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, జెసి రాహుల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి సెక్యూరిటీ పర్యవేక్షకులు అడిషనల్ ఎస్పీ రమణ, తదితరులు పరిశీలించారు. పెనుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు జరుగుతున్న హెలిపాడ్ కాంక్రీట్ పనులను పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులకు తగు సూచనలు చేశారు. అదే ప్రాంగణంలో ప్రముఖులు, అతి పెద్ద ప్రముఖులు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసేందుకు ఏర్పాటు చేస్తున్న ఎల్-వన్, ఎల్ -టు ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్ ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని డిపిఓను ఆదేశించారు. అనంతరం శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంను సందర్శించి నగరేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం, ఆలయానికి ఆనుకుని ఉన్న నిత్యాన్నదాన సత్రం ప్రాంగణంలో జనవరి-31న హోమం నిర్వహించే ప్రాంతాన్ని సెక్యూరిటీ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయంలోని గోశాలను పరిశుభ్రంగా ఉంచి ముగ్గులతో అలంకరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం శ్రీ వాసవి శాంతి ధామ్ ఋషి గోత్ర సువర్ణ మందిరాన్ని సందర్శించి ఆలయ ట్రస్టీ డా. పిఎన్ గోవిందరాజులుతో శాంతి ధామ్ లో నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం అధికారులతో సమావేశమై కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షించారు. ఏ విధమైన లోటుపాట్లకు కావు లేకుండా అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ కె.సుబ్బారావు, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ముఖ్యమంత్రి సెక్యూరిటీ పర్యవేక్షకులు అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్డిఓలు దాసిరాజు, ఖతీబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్



కుమార్ రెడ్డి, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఇ.వి సుబ్బారావు, డి.ఎస్.పిలు డా. శ్రీ వేద, ఎం వి వి సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఈఈ రామరాజు, డి ఈ ఈ జి. వరలక్ష్మి, డిపిఓ అరుణ శ్రీ, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వరరావు, జిల్లా విద్యుత్ అధికారి రఘునాథ్ బాబు, సర్పంచ్ నక్క శ్యామల, దేవాలయాల తనిఖీ అధికారులు వి.వెంకటేశ్వరరావు, జి.ప్రసాద్, తహసిల్దార్ అనిత కుమారి, ఎంపీడీవో టి.ఎస్ మూర్తి, శ్రీ వాసవి దామ్ సెక్రటరీ కె.రాజా, పెనుగొండ సిఐ ఆర్.విజయ్ కుమార్, ఎస్.ఐ గంగాధర్, అధికారులు, మార్కెట్ యార్డ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నాగిరెడ్డి గూడెం లో 700 లీ బెల్లపు ఊట స్వాధీన పరుచుకున్న ఎక్సేంజ్ శాఖ

**చింతలపూడి.. ప్రభాతవార్త:** చింతలపూడి మండలంలో నాగిరెడ్డిగూడెం మరియు పతంగులగూడెం గ్రామాల్లో దాడులు నిర్వహించి! నాగిరెడ్డి గూడెంలో దిత్య కృష్ణ ,జాతుతూ తారా అను ఇరువురిని 700 లీటర్ల బెల్లపు ఊటతో పట్టుకోవడం జరిగినది. అదే విధంగా పంతంగుల గూడెంలో 700 లీటర్ల బెల్లపు ఊట 10 లీటర్ల నాటు సారాయిని పట్టుకోవడం జరిగింది.తదుపరి పాత నాటు సారా కేసులలో ముద్దాయిలు అయిన నాగిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన వదిత్య కృష్ణ జాతోతూ తార ఇరువురిని 129 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం చింతలపూడి ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేయుట జరిగినది అని చింతలపూడి ఎక్సైజ్ సి ఐ అయిన పి.అశోక్ తెలిపినారు.ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ పీ. ఎస్. డి. భోగేశ్వర రావు , ఏలూరు స్టేషన్ ఎస్ఐ వై .గౌరీ శంకర్ చింతలపూడి ఎస్సైఅయిన ఖలీల్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందించిన న్యాయమూర్తి





**ప్రభాతవార్త నరసాపురం :**ఆంధ్రరాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలమేరకు గత డిసెంబర్ మాసంలో శ్రీ వై.ఎన్. బి. ఈడి, కళాశాలలో మానవ అక్రమ రవాణా, బాల్య వివాహం, అనే సబ్జెక్ట్ లపై మండల న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన వ్యాసరచన, రీల్స్ పోటీ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ రోజు సాయంత్రం నర్సాపురం 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ స్థానిక కోర్ట్ ప్రాగణంలో విద్యార్థులను బహుమతులను సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు చట్టపరమైన అంశాలపై కూడా దృష్టి సారించాలని, అందుకే ఉన్నత న్యాయ స్థానాలు ఇలాంటి చట్టాలపై అవగాహన పొందేందుకు, వ్యాసరచన, డిబేట్, షార్ట్ ఫిల్మ్స్, రీల్స్ మొదలగు పోటీలను నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా కూడా ప్రజలలో అవగాహన కల్పించడానికి ఇదొకమార్గం అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, కార్యదర్శి ఆర్ . పుల్లాజీ , వై. ఎన్ బి. ఇడి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శాంతి , కళాశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల విజయం కోసం కృషి చేయాలి -ఎమ్మెల్యే పితాని



పెనుమంట్ర, జనవరి-29, ప్రభాతవార్త: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం కృషి చేసి విజయ పతాకాన్ని ఎగరవేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. బుధవారం పెనుమంట్ర మండలం మార్టేరు శ్రీ వేణుగోపాలస్వామి ఆడిటోరియంలో ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు జనసేన, బిజెపి, టిడిపి నాయకులకు నిర్వహించారు. ఎన్నికల పరిశీలకుడు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, నరసాపురం పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు బిజెపి జిల్లా అధ్యక్షురాలు అ అయితంపూడి శ్రీదేవి మాట్లాడుతూ కూటమి అభ్యర్థి విజయం కోసం జనసేన టిడిపి బిజెపి నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు ప్రతి గ్రామంలోనూ గ్రాడ్యుయేషన్ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కు వేయించాలని సూచించారు. ఉభయగోదావరి జిల్లాలో అత్యధిక ఓట్ల మెజారిటీతో ఓటమి అభ్యర్థులను గెలిపించేందుకు జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసే విజయదుండు విమోగించాలని పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందని ఫిబ్రవరి-27వ తేదీన ఎన్నికల నిర్వహించేందుకు మార్చి 3వ తేదీన కౌంటింగ్ తేదీలను ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కే హెచ్ వి ప్రసాద్ రెడ్డి, ఆచంట మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కేతా మీరయ్య, ఆచంట ఎంపీపీ సూర్యకుమారి, వాటర్ డిస్ట్రిబ్యూటరీ సంఘం చైర్మన్లు వెలగల బుల్లి రామిరెడ్డి రామకృష్ణ ప్రసాద్, జక్కం చెట్టి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ, కర్రీ అచ్యుతరామిరెడ్డి, రుద్రరాజు రమేష్ రాజు, మన్నే రమేష్, జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు వెలగల బాలాజీ రెడ్డి, గూడూరు మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15న ఐటి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో టెక్ ఫ్లీట్



**భీమవరం జనవరి 29 ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో ఫిబ్రవరి 15వ తేదీన సిఎస్ఐ స్టూడెంట్ ఛాప్టర్ ఆధ్వర్యంలో ఐటి విభాగం టెక్ ఫ్లీట్ అనే కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ బుధవారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి రవి కిరణ్ వర్మ మాట్లాడుతూ టెక్ ఫ్లీట్ కార్యక్రమాల్లో భాగంగా ఫిబ్రవరి 10 నుండి 14 వరకు దేవాప్స్ వర్క్ షాప్ కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్కు చెందిన బ్రెయినో విజన్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహణ జరుగుతుందన్నారు. మొదటి రెండు రోజులు వర్క్ షాప్ ,మిగిలిన రెండు రోజులు హేక థాన్ నిర్వహించి అందులో విజేతలైన వారికి 30 వేల రూపాయలు నగదు బహుమతి కూడా అందించనున్నట్లు వివరించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం క్రీడా స్ఫూర్తి కలిగించే విధంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 వరకు స్పోర్ట్స్ ఫెస్ట్ కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అడ్వైజర్ గా సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ హేమలత, డాక్టర్ కే కిషోర్ రాజు వ్యవహరిస్తున్నారు. కోఆర్డినేటర్లుగా ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ వి ఎస్ ఎస్ లక్ష్మి ,ఎం రాధ, స్టూడెంట్ కోఆర్డినేటర్లుగా ఎం విజయ్, టి సుధీర్, ఎమ్మెస్ కే శరణ్య, ఏ అక్షర, లోకేష్ ,గోకుల్ తో పాటు సిఎస్ఐ బాడీ మెంబర్స్ కూడా కోఆర్డినేట్ చేస్తున్నారు.

# వరిగేడు లో లేగ దూడల అందాల పోటీలు .



అత్తిలి - జనవరి 29 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం, వరిగెడు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం , లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కూటమి నాయకులు ఆనాల ఆదినారాయణ , ఆల్తి సత్యనారాయణ ,దాసం ప్రసాద్ , ఇన్చార్జ్ ఎంపీపీ సుంకర నాగేశ్వరావు , పూ తినీడి శ్రీనివాసరావు ,బోడపాటి సూర్యచంద్రరావు , జంతు సంక్షేమ డైరెక్టర్ ఆల్తి అజయ్ కుమార్ , నల్లూరి సురేష్ ,గ్రామ సర్పంచి పంపన సత్యవతి ,ఎంపీటీసీ సభ్యుడు అనిశెట్టి త్రిమూర్తులు , ఒరిగేడు గ్రామం కూటమి నాయకులు అడ్డాల సాయినాబా , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ టి.కె. రాజేష్, డాక్టర్ శంకర్ పాల్గొన్నారు. లేగ దూడల అందాల పోటీల్లో ప్రథమ బహుమతి అడ్డాల వెంకట రామారావు ఆవు దూడకి, ద్వితీయ బహుమతి అడ్డాల వీర వెంకట రామకృష్ణ గేదె దూడకి, మూడో బహుమతి గోన వెంకట సత్యనారాయణ కి సర్పంచి మండల కూటమి నాయకులు అందజేశారు. ఈ శిబిరంకు వచ్చిన పశుపోషకుల కు బహుమతులు కూటమి నాయకులు అందజేశారు.ప్రాంతీయ పశు వైద్యశాల, అసిస్టెంట్ డైరెక్టర్,డాక్టర్ కే. నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో గేదె దుడలకి ,గేదలకి, ఆవులకి నట్టల నివారణ మందులు, ఎదకు రాని తిరిగి పొర్లే పశువులకి మినరల్ మిక్సర్ ప్యాకెట్లు మందులు అందజేశారు.

# క్రిస్టియన్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా విజయబాబు




నూజివీడు, జనవరి 29 ప్రభాతవార్త: విస్సన్నపేట క్రిస్టియన్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా రెవ సి. హెచ్. విజయబాబు ఎన్నికయ్యారు. స్థానిక లైన్స్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్నికల కమిషనర్ గా రెవ. కే. దాసన్, రెవ. పి.డి విల్సన్, సి జే.డబ్ల్యూ .కె. బాబు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించబడింది. ఉపాధ్యక్షులుగా పాస్టర్ లు డి. ఏలియా, సెక్రటరీ గా పాస్టర్ పి. జాషువా, సహాయ కార్యదర్శిగా బ్రదర్. కే. జాన్ వెస్లీ, ట్రెజరర్ గా పాస్టర్ సి. హెచ్ .అన్వేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులను కూడా ఎన్నిక చేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రెవ విజయబాబు మాట్లాడుతూ ఫెలోషిప్ అభివృద్ధికి, సంఘ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో వి.సి .ఎఫ్ సభ్యులు తదితరులు దేవుణ్ణి మహిమ పరిచారు.

# నూజివీడు ఏ.ఎం.సీ ఎస్సీ జనరల్ కే

నూజివీడు, జనవరి29 ప్రభాతవార్త: నూజివీడు ఏ.ఎం.సి ఎస్సీ జనరల్ కేటగిరీకి రిజర్వు కావటంతో ఎస్సీ వర్గీయు లు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. నూజివీడు నియోజకవర్గం లోని గత ప్రభుత్వ హయాంలోనూ నూజివీడు మార్కెట్ యార్డ్ ఎస్సీ మహిళకు రిజర్వు అయినప్పటికీ ప్రభుత్వ కాలం ముగిసే సమయం వరకు పదవి భర్తీ జరగలేదు. ఎన్నికలు సమీపించే ముందు హడావుడిగా ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామానికి చెందిన ఒక మహిళకు ఆ పదవి కేటాయించారు. వెంటనే జరిగిన ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం పరాజయం చవిచూడటంతో ఆ పార్టీకి చెందిన నామినేటెడ్ పదవులు అనుభవిస్తున్న వారందరూ రాజీనామాలు చేశారు. దీంతో ఎస్సీ మహిళ కు కేటాయించిన పదవి మూన్నాళ్ళ ముచ్చటగా మారింది. మరల ఎస్సీలకు అవకాశం ఎప్పుడు వస్తుందోనని అందరూ అనుకున్నారు. ప్రస్తుతం ఎస్సీ జనరల్ కు ఆ పదవి కేటాయించటంతో మరోసారి ఎస్సీలకు ఈ పదవి వస్తుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ప్రభుత్వంలో ఆలస్యం చేయకుండా తక్షణమే ఈ పదవి భర్తీ చేస్తే ఎస్సీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగబద్ధంగా తమకు ఉన్న అన్ని సంవత్సరాలు పూర్తిగా పదవి అనుభవించేందుకు వీలు కలుగుతుంది అన్నారు. అగ్రకులాలకు చెందిన రాజకీయ పార్టీలు ఎస్సీ, బీసీలను కూరలో కరివేపాకు మాదిరిగా ఎన్నికల సమయంలో ఉపయోగించుకుని తర్వాత పట్టించుకోవటం లేదని పలువురు విమర్శన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూజివీడు ఏ.ఎం.సీ ని త్వరగా భర్తీ చేయాలని ఎస్సీ వర్గాల వారు కోరుకుంటున్నారు.

# జిపిడిపి వార్షిక ప్రణాళికపై శిక్షణ



**పెనుమంట్ర, జనవరి-29, ప్రభాతవార్త:** మండల పరిషత్, గ్రామ పంచాయతీల స్థాయిలో 2025-26 (జి పి డి పి) ఆర్థిక సంవత్సరానికి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకొని, ఆ ప్రకారం ప్రగతి సాధించాలని మండలం ఏపిఎం పద్మ అన్నారు. బుధవారం పెనుమంట్ర మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన అభివృద్ధి, ప్రణాళిక ఒక రోజు శిక్షణా కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శామ్యూల్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగాల్లో మండల, గ్రామాల్లోని అన్ని విభాగాల్లో ఆశించిన అభివృద్ధి కోసం కార్యాచరణ చేయాలని పెంచుకోవాలని అన్నారు.

ఈ శిక్షణ లో ఎమ్.పి.పి. కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు), పలువురు ఎంపిటీసీ లు, గ్రామ సర్పంచ్ లు, మండల పరిషత్ కార్యాలయం అధికారులు, వ్యవసాయ శాఖ, ఐసీడిఎస్, పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు

జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త : ఇంటర్మీడియట్ బోర్డ్ ఉత్తర్వులను గురించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 1వ తేదీన ''నైతిక విలువలు మానవ విలువలు'',3వ తేదీన ''పర్యావరణ విద్య'' నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎస్ డి ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బోడపాటి వెంకటేశ్వరరావు బుధవారం మీడియాకు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతాయని అన్నారు. ఈ పరీక్షలకు ప్రస్తుతం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, ఇంతకు ముందు ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులందరూ హాజరు కావాలని తెలిపారు. 2025 సంవత్సరం పబ్లిక్ పరీక్షలలో భాగంగా నిర్వహిస్తున్నందున విద్యార్థులు అందరూ తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలని,విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. తమ కళాశాల నుంచి మొత్తం 165 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ప్రిన్సిపాల్ బి వెంకటేశ్వరరావు తెలిపారు.

## సబ్సిడీపై సోలార్ ను సద్వినియోగం చేసుకోండి -విద్యుత్ ఎ.ఈ సంజయ్



చాట్రాయి, జనవరి 29, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై సోలార్ విద్యుత్తును అందిస్తోందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ సంజయ్ చెప్పారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు సిబ్బందికి సోలార్ వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు తగ్గించుకునేందుకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. సోలార్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఒక కె.వి సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం 30వేల రూపాయలు సబ్సిడీ అందజేస్తుందని ఆ విధంగా ఎన్ని కె.విలు దరఖాస్తు చేసుకుంటే దానికి సబ్సిడీ వస్తుందని చెప్పారు. గృహ వినియోగం బిల్లులో లోడు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఉండే విధంగా ఉండాలని ఆయన సూచించారు. మూడు కె.విల వరకు సబ్సిడీ వస్తుందని గరిష్టంగా 78,000 రూపాయలు సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. దీనివల్ల విద్యుత్ బిల్లును ఆదా చేసుకునేందుకు అవకాశం ఉంటుందని అయన చెప్పారు. గ్రామాలలో డ్వాక్రా మహిళలకు సోలార్ విధానం పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విజయలక్ష్మి, విద్యుత్ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం - తోట సీతారామలక్ష్మి.



భీమవరం జనవరి 29 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడిచిన వైసీపీ జగన్ ఐదేళ్ల కాలంలోపాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి చంద్రబాబు ప్రభుత్వం లోటు బడ్జెట్ తో అనేక సవాళ్లను ఎదుర్కొని రాజధాని లేని ఏపీకి అమరావతి రాజధానిగా, ప్రతి సోమవారం పోలవరం నిర్మాణానికి కేటాయించి అత్యంత వేగవంతమైన సుస్థిర పరిపాలన అందించారన్నారు. జగన్ పాలనలో అప్పుల ఊబిలో ఉన్న ఏపీ బీహార్ కన్నా దారుణ పరిస్థితి నెలకొని ఉన్న ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పెన్షన్ పెంపు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అనేక సంక్షేమ పథకాలను వరుసగా అమలు చేసుకుంటూ వస్తున్నారని ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదురైనా సంక్షేమం పక్కాగా అమలు చేసే సమర్థత చంద్రబాబు కుందని ఆర్థిక సంక్షోభం ఉన్న మెల్ల మెల్లగా రాష్ట్ర సంపదను పెంచుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి ఫోటోతో ధృవపత్రం మంజూరు పంచాయితీ కార్యదర్శి ,డేటా ఎంట్రీ అధికారి సస్పెన్షన్




టి. నర్సాపురం, జనవరి-29, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి ఫోటోతో ఉన్న మరణ ధ్రువపత్రాన్ని ఓ కుటుంబానికి మంజూరు చేయటంతో టి నర్సాపురం పంచాయితీకార్యదర్శి జి లక్ష్మీనారాయణ మరియు డేటా ఎంట్రీ అధికారి మోదుగు కుమారి లు మంగళవారం సస్పెండ్ అయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 3వ తేదీన పెద్దిన చంద్రశేఖర్ అనే తెలుగుదేశం పార్టీ నాయకుడు మరణించడంతో మరణ ధ్రువపత్రానికై ఆ కుటుంబం అర్జీ పెట్టుకుంది. దీంతో మాజీ ముఖ్యమంత్రి ఫోటోతో ఉన్న ధృపత్రాన్ని మంజూరుజేశారు. ఈ కుటుంబానికి బీమా కోసం దృపత్రాన్ని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయముకు పంపించగా అక్కడ నేతలు జగన్ బొమ్మను గుర్తించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి ఫిర్యాదు చేశారు.దీంతో వీరు ఇరువురిని మంగళవారం సస్పెండ్ చేశారు. ఈ సంఘటనతో పలు కార్యాలయాలలో ఇంకా వైకాపా ఆనవాళ్లు వివిధ శాఖల అధికారుల పని తీరులో కనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు .కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా ప్రభుత్వ అధికారులు వైకాపా పై ప్రేమ చూపిస్తూనే ఉన్నారని అంటున్నారు.

## సీఎం చంద్రబాబుకు కపుల్స్ క్లబ్ కృతజ్ఞతలు




జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : రాష్ట్ర కార్యక్రమంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం చేయడంపై సీఎం చంద్రబాబు నాయుడుకు జంగారెడ్డిగూడెం ఉప్పల మెట్ట కపుల్స్ క్లబ్ బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి ఆత్మర్పణ రోజున ఏట మాఘ శుద్ధ విదియ తిథి నాడు రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం, అదేవిధంగా ఈ నెల 31వ తేదీన పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి సీఎం చంద్రబాబు నాయుడు దర్శనానికి విచ్చేస్తున్నందుకు కపుల్స్ క్లబ్ సభ్యులందరూ హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ అర్చకులు ఇమ్మడి బాల భాస్కర్,ఓలేటి కృష్ణకుమార్,కపుల్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, ట్రెజరర్ సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు గొల్లపూడి మురళీకృష్ణ ,సీనియర్ మెంబర్ కొల్లెపర నారాయణఆనంద్,డాక్టర్ చక్రవర్తి,తదితరులు పాల్గొన్నారు.

## ఉండి లయన్స్ క్లబ్ కు ఉత్తమ అవార్డులు




**ఉండి, జనవరి 29, ప్రభాతవార్త :**
ఉండి లయన్స్ క్లబ్ కు పలు ఉత్తమ అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు బుదవారం ఒక ప్రకటన విడుదల చేసారు. గణపవరంలో బుధవారం జరిగిన లయన్ జోన్ శాంతి సమావేశంలో జోన్ ఛైర్మెన్ రామూర్తి చేతుల మీదుగా ఈ ఏడాది ఉత్తమ సేవలు అందించి నందుకు ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్తి బ్రహ్మారెడ్డికి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ సెక్రటరీ అవార్డు ఉండి లయన్స్ కార్యదర్శి ముదునూరి శివరామరాజు కు బెస్ట్ ట్రెజరర్ అవార్డు ఉండి కోశాధికారి పాలతీర్థపు నరసింగ్రావుకు దక్కాయి ఈ అవార్డులను క్లబ్ అడ్మినిస్ట్రేషర్ రుద్రరాజు నరసరాజు, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గాదిరాజు రంగరాజు, రుద్రరాజు యువరాజు, పెన్మెత్స రంగప్రసాద్ రాజు గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు వాళ్ల తరపున స్వీకరించారు.

## గీత కులాలకు మద్యం షాపుల కేటాయింపు

**పోడూరు (పాలకొల్లు), జనవరి-29, ప్రభాతవార్త:**
పోడూరు మండలాలకు సంబంధించి రెండు కల్లు గీత కులాల మద్యం షాపులు ప్రభుత్వం కేటాయించినట్లు పాలకొల్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఆచంట మండల పరిధిలో-01 షాపు, పోడూరు మండలం పరిధిలో-01 షాపు ఏర్పాటు చేసుకోవడానికి శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన వారికి రిజర్వేషన్ గా ప్రభుత్వ జీవోలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్, ఆఫ్లైన్ ప్రక్రియలో సమర్పించవచ్చని తెలిపారు. వచ్చే నెల అనగా ఫిబ్రవరి-05వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు సమర్పణ ప్రక్రియకు గడువు ఉందన్నారు. 06వ తేదీ వచ్చిన దరఖాస్తుల పరిశీలన చేసి, 7వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో లక్కీ-డ్రా నిర్వహిస్తారని తెలిపారు. ఇందుకోసం బిసీ శెట్టిబలిజ కుల ధ్రువీకరణ పత్రము, పశ్చిమ గోదావరి జిల్లా స్థానికత ధ్రువీకరణ పత్రముతో ఆశావహులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## వరిలో విచక్షనా రహితంగా పురుగు మందులను వాడొద్దు - పొలం పిలుస్తుంది సభలో ఎడిఏ శ్రీనివాసరావు



**ఉండి, జనవరి 29, ప్రభాతవార్త :**
వరిసాగులో విచక్షణా రహితంగా పురుగు మందులను వాడొద్దని ఆకివీడు ఎడిఏ కె.ఎ. ఎస్. ఎస్ శ్రీనివాసరావు కోరారు. మండలంలోని చెరుకువాడ గ్రామంలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాదికారి బి.సంధ్య అద్యక్షతన జరిగిన సభలో ఎడిఏ మాట్లాడారు. సమగ్ర సస్యరక్షణ, వరిలో సమతుల్య పోషక విధానం, నీటియాజమాన్య పద్ధతులు, గురించి రైతులకు వివరించారు. సాగునీటి పంపిణీలో వంతులవారి విదానంపై రైతులు తగు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వ్యవసాయాదికారి సంధ్య మాట్లాడుతూ ఇకెవైసి, ఫార్మర్ ఎనరోల్ మెంటు విధానం గురించి వివరించారు. అనంతరం దాళ్వా సాగులో రైతులు అడిగిన పలు ప్రశ్నలకు ఎఓ సంధ్య సమాధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిపై ఎంపిటిసిజం దృష్టి పెట్టాలి.



అత్తిలి - జనవరి 29 ( ప్రభాత వార్త ):గ్రామ అభివృద్ధిపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అత్తిలి ఎంపీడీవో పి.శ్యామ్యూల్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి, 2025-26 వార్షిక ప్రణాళికలు సిద్ధం చేయటం పై సర్పంచులు, ఎంపీ టీసీలకు శిక్షణ తరగతులను ఎంపీపీ సుంకర నాగేశ్వరావు ప్రారంభించారు. ఎంపీపీ నాగేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధితో పాటు పారిశుద్ధంపై శ్రద్ధ చూపాలన్నారు. గ్రామపంచాయతీలు ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నారు. తొలుత మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీపీ, ఎంపీడీవో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి ఎం.శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఉనికిలి,మంచిలి గ్రామ పంచాయితీ కార్యదర్శి లు పి.ఫణి రాజు, బి జి ప్రసాద్ లు శిక్షణ ఇచ్చారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రాణాలు కాపాడుకోండి



టి. నర్సాపురం, జనవరి-29, ప్రభాతవార్త: రహదారి భద్రత మహోత్సవం సందర్భంగా టీ నర్సాపురంలో ఆటో మరియు ట్రక్ యూనియన్ వారి సమక్షంలో రవాణా శాఖ వారు రహదారి భద్రత మసోత్సవాలు ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం యం వి ఐ ఎస్ ఎస్ రంగనాయకులు మరియు ఏ ఎం బి ఐ వై. సురేష్ బాబు మరియు ఏఎస్ఐ వి జయ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ఇరువైపులా పాసెంజర్లను కూర్చోబెట్టుకుని ప్రయాణం చేయకూడదని మరియు మద్యం సేవించి వాహనమును నడపరాదనిఅన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని సూచించారు. సురేష్ బాబు మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ ఆటో నడపరాదని అతివేగం ప్రమాదకరమని రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానం చేరాలని సూచించారు ఏఎస్ఐ జయ కుమార్ మాట్లాడుతూ హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్ అండ్ ఓనర్ మరియు ట్రక్ డ్రైవర్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు.

## జింక్ లోప నివారణ చర్యలు తీసుకోండి.



అత్తిలి - జనవరి 29 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం లో ప్రస్తుతం వాతావరణ మార్పులవల్ల వరిచేలలో జింక్ లోపం కనబడుతోందని అత్తిలి మండల వ్యయసాయాధికారి టికే. రాజేష్ తెలిపారు. మండలంలో మంచిలి , ఉనికిలి , వరిగేడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. జింక్ లోప నివారణ కోసం చిలిటెడ్ జింక్ ఎకరాకు 2 వందల మిల్లీగ్రాములు వంతున పిచికారీ చేయాలని సూచించారు. మండలం లో 14 వేల ఎకరాలలో 11 వేల ఎకరాలు ఈ క్రాప నమోదు జరిగిందన్నారు. రైతు సేవా కేంద్రాలలో మిగిలినవారు వెంటనే నమోదు చేయించు కోవాలని కోరారు.

## ఫిబ్రవరి 1నుంచి వంతుల వారి విధానం


భీమవరం జనవరి 29 ప్రభాతవార్త : గోదావరి నదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున గోదావరి పశ్చిమ డెల్టా 11 ప్రధాన కాలువలకు వంతులు వారి విధానము (టర్న్ సిస్టం) ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమలు చేయడం జరుగుతుంది. వంతుల వారి విధానం రెండువంతులుగా ఉంతుంది. మొదటి వంతు ఆరు రోజులు, రెండో వంతు ఆరు రోజులుగా అమలు చేయడం జరుగుతుందని నరసాపురం ఇరిగేషన్ సబ్ డివిజన్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ సిహెచ్ వెంకట నారాయణ తెలిపారు.

## వీధిలైట్ల సమస్య పరిష్కారం



జీలుగుమిల్లి, జనవరి-29, ప్రభాతవార్త: మండలంలోని తాటి యాకులగూడెంలో వీధిలైట్ల సమస్యను జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధి గడ్డఘుగు రవికుమార్ పరిష్కరించారు. బుధవారం గ్రామంలోని కిలోమీటర్ మేర విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసే పనులను ఆయన పరిశీలించారు. గతంలో ప్రధాన రహదారి నుండి గ్రామానికి వెళ్లాలంటే చీకటి మయంగా ఉండేది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు రవికుమార్ హామీ ఇచ్చారు. దీంతో రహదారిని విద్యుత్ వెలుగులతో నింపేందుకు శరవేగంగా దగ్గరుండి పనులు పూర్తి చేయిస్తుండడంతో రవి కుమార్ ను తాటియాకులగూడెం ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిర్రి శ్రీనివాసరావు, గుత్తేదారు కుటుంబరావు, విద్యుత్తు లైన్మెన్ వార జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొటాయికి భారీ లైటింగ్



ఆగిరిపల్లి జనవరి 29 ప్రభాత వార్త : శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు గురువారం నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో స్వామివారి కళ్యాణ మండపం కొట్టాయి కి విద్యుద్దీపాలంకరణ కన్నుల పండుగగా ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 55 అడుగుల భారీ సెట్టింగ్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆగిరిపల్లి కి చెందిన శ్రీ దుగ్గిరాల బాలరవమ్మ లైటింగ్ అండ్ మైక్ సర్వీస్ వర్ద్ మైక్ సర్వీస్ సగ్గుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## పాఠశాల విద్యార్థుల పరిశీలనలో ప్రత్యేక అధికారి డీజే రాజు



కాళ్ళ జనవరి 29, (ప్రభాతవార్త) :పాఠశాలల విద్యార్థుల నమోదు, యుడైస్ లో ఉన్న విద్యార్థుల వివరాలు, ప్రస్తుత విద్యార్థుల హాజరులో ఏమైనా తేడాలు ఉన్నాయా అనే అంశంపై ప్రత్యేక అధికారి వై. దోసిరాజు పలుపాఠశాలను తనిఖీ చేశారు. కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. యుడైస్ కు, విద్యార్థులు నమోదుకు, విద్యార్థుల హాజరుకు ఏ విధమైన తేడా లేకపోవడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. బాల బాలికల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలల్లో పరిశీలించి వివరాలు సేకరించామన్నారు. ఎంఈఓ ఏ రవీంద్ర మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలలో యు డేస్ లో వివరాలు పాఠశాలలో నమోదు వివరాలు విద్యార్థుల హాజరు లకు ఏ విధమైన వ్యత్యాసం లేదని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో స్వాతి, ఎంఈఓ ఏ రవీంద్ర , ఆయాపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలోనూ సచివాలయ సిబ్బంది విద్యార్థుల యుడైస్, విద్యార్థుల నమోదు, విద్యార్థుల హాజరు తదితర విషయాలను పరిశీలించారు.

# ఉత్సవాలకు టిక్కెట్లు గోల.....



కొయ్యలగూడెం జనవరి-29, ప్రభాతవార్త: పోలవరం ఫిబ్రవరి 26 న పట్టిసంలో జరిగే శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఉత్సవాలకు రేవు దాటడానికి మరో 10 రూపాయలు పెంచడంతో వైసీపీ నాయకులు , ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, రాజబాబు, బుజ్జులు, దొరబాబు, సూర్యనారాయణ పంచాయతీ అధికారులపై ఒక్కసారిగా ధ్వజమెత్తారు. పంచాయతీ బోర్డు మెంబర్లు బోర్డు తీర్మానం చేసుకుంటే సరిపోతుందా, గ్రామ సభ పెట్టి గ్రామ తీర్మానం తర్వాతనే రేటు పెంచుకోవాలని తెలిపారు. రేవు పాటదారుడు పాట పాడుకునే సమయంలో రేటు పెంచితే పాట ఎక్కువగా పాడుకుంటారని పంచాయతీ ఆదాయం వస్తుంది. కానీ మీరు ఉత్సవాలు మూడు రోజులకు ఇప్పుడు రేట్లు పెంచడం మంచిది కాదని నిలదీశారు. ఇప్పటిదాకా ఉన్న 30 రూపాయల టిక్కెట్టు మరో 10 రూపాయల పెంచడంతో ఇది భక్తులపై భారం పడుతుందని, లకు ఇక్కడకు వచ్చే భక్తులు చాలా దూరం నుండి వస్తారని వారిపై టిక్కెట్ భారం పెట్టకూడదన్నారు. దీంతో జనసేన నాయకులు మాట్లాడుతూ పెంచిన 10 రూపాయలు పంచాయతీకి ఇవ్వడం జరుగుతుందని, దీంతో పంచాయతీకి కొద్దిపాటి ఆదాయం వస్తుందని ఇది ఉత్సవాలు ఖర్చుకు ఉపయోగించుకోవచ్చు అన్నారు. పట్టిసీమ ఉత్సవాలకు మీరు న్యాయం చేస్తున్నట్టు మేము అన్యాయం చేస్తున్నట్లు ఉందని కొద్దిసేపు వీరిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆర్డిఓ ఎంవి రమణ, తహసిల్దార్ సాయి రాజు, ఏవో శ్రీనివాస్ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఉన్నారు

## మానవతా ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి 29: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మాటూరు సుధీర్ ఆధ్వర్యంలో స్థానిక వి ఎస్ ఎన్ కళాశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రామచంద్ర శంకర నేత్ర చికిత్సలయం వారు 100 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉచితముగా కంటి ఆపరేషన్లు చేయించి, కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి సాయి కృష్ణ, త్రిపుర రమేష్, మోటమర్రి ఉమామహేశ్వరరావు, వెత్స స్వామి, నక్క బాబి, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, మందపాటి రామకృష్ణ, రామ్మోహన్రావు, చంటిబాబు, శేఖర్, కంటి వైద్య నిపుణులు ఎండి నాగూర్, సిబ్బంది, పాల్గొన్నారు.

## అదనపు తరగతులను నిర్వహించుటకు అవకాశం ఇవ్వండి. సర్పంచ్ సున్నం శాంతకుమారి



కొయ్యలగూడెం ప్రభాత వార్త జనవరి 29: పదవ తరగతి వరకు హై స్కూల్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ సున్నం శాంతకుమారి మండల విద్యాశాఖ అధికారికి గ్రామస్తులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాంత కుమారి మాట్లాడుతూ మండలంలో దిప్పకాయల పాడు గ్రామంలో ప్రస్తుతం ఎనిమిదవ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ పాఠశాల నిర్వహించడం జరుగుతుందని, ఇదే గ్రామంలో పదవ తరగతి వరకు హై స్కూల్ ఏర్పాటు చేయాలని, తొమ్మిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు వేరే గ్రామం వెళ్లి విద్యను అభ్యసించవలసి వస్తుందని, ప్రతిరోజు విద్యార్థులు ఉదయం సాయంత్రం వేళల్లో పాఠశాలకు వెళ్లి రావడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇదే గ్రామంలో హై స్కూల్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సౌకర్యార్థంగా ఉంటుందని ఆమె తెలిపారు. పాఠశాల ఏర్పాటుకై ఉన్నత అధికారులకు తెలియజేస్తానని ఎంఈఓ సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దె.రామ్మోహన్ రావు, గెడ. సుబ్బారావు, సున్నం. వెంకటేష్ , ఆశీర్వాదం, లక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ సమీనా రాణి దిప్పకాయలపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలు చేపట్టి అదిగ దిగుబడిని పొందండి - వ్యవసాయ అధికారి శివశంకర్



చాట్రాయి, జనవరి 29, ప్రభాతవార్త : మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులను పొందాలని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ అన్నారు. చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధికంగా కాంప్లెక్స్ ఎరువులు వాడటం వల్ల పంటకు నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విచక్షణారహితంగా పురుగు మందులు పిచికారీ చేసినా మిత్ర పురుగులు వాన పాములు, అక్షింతల పురుగులు, సాలిపురుగులు చనిపోయే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.గుళికలు కూడా ఎక్కువగా వాడటం వల్ల నష్టం జరిగే అవకాశం ఉందని చెప్పారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల పంటకు మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని ఆయన చెప్పారు. ఆవు పేడ అన్నిటికైనా శ్రేష్టమైందని రైతులు గమనించి సేంద్రియ ఎరువులు అధికంగా వాడి దిగుబడులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది విజయ, ఫాతిమా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కులాలకు మద్యం షాపులు

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త : ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ జంగారెడ్డిగూడెం పరిధిలో మున్సిపాలిటీ, మండలంలో గీత కార్మికులకు రెండు మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరూ చేసిందని, జంగారెడ్డిగూడెం సీఐ కె.శ్రీను బాబు తెలిపారు. జంగారెడ్డిగూడెంలో మున్సిపాలిటీకి శెట్టిబలిజ,రూరల్ లో గౌడ కులాల వారు అర్హులని అన్నారు. వీటికి సంబంధించిన దరఖాస్తులు ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు జంగారెడ్డిగూడెం ఎక్సేంజ్ స్టేషన్ వద్ద స్వీకరించబడతయని, దరఖాస్తు రుసుము రూ. 2లక్షలు అని తెలిపారు. దరఖాస్తులు ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం ఏలూరు సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆడిటోరియం అమీనాపేట నందు డ్రా తీయడం జరుగుతుందని సి ఐ కె.శ్రీను బాబుతెలిపారు.

## 31న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆత్మార్పణం

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : జంగారెడ్డి గూడెంలోనీ ఈ నెల 31 వ తేదీ శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆత్మర్పణం చెందిన పవిత్రమైన రోజు కావడంతో ఆలయంలో అభిషేకాలు,హెూమాలు, కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ,ఉత్సవ కమిటీ తరపున టి.వి బి ఎ వి తారకం బుధవారం తెలిపారు.

# ‘తండేల్’ ట్రైలర్ లాంచ్ ఈవెంట్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, స్టార్ హీరోయిన్ సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం ‘తండేల్’. ‘కార్తికేయ2’ లాంటి బంపర్ హిట్ కొట్టిన డైరెక్టర్



చందూ మొండేటి దర్శకత్వంలో సక్సెస్‌ఫుల్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్ ఓ రేంజ్‌లో చేస్తున్న చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్‌ను వైజాగ్‌లోని రామా టాకీస్ రోడ్డులోని శ్రీరామ పిక్చర్ ప్యాలెస్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో లాంచ్ చేసింది. అభిమానుల మధ్య ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ వేడుకకు మెగా నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు హీరో అక్కినేని నాగచైతన్య హాజరయ్యారు. నాగచైతన్యకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ట్రైలర్ విషయానికి వస్తే.. లవ్ స్టోరీ తర్వాత జంటగా వచ్చిన నాగచైతన్య, సాయిపల్లవి స్క్రీన్‌పై అదరగొట్టేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య అదిరిపోయిన కెమెస్ట్రీకి తోడు కాస్త దేశభక్తిని కూడా జోడించి డైరెక్టర్ చందూ మొండేటి ఈ సినిమాను భారీగా ప్లాన్ చేసినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ ఇద్దరి నోటా ఉత్తరాంధ్ర యాస బాగా పలికింది. తండేల్ అంటే లీడర్ అనే విషయాన్ని ఈ ట్రైలర్ ద్వారా తెలియజేశారు. ‘రాజూ.. ఊళ్లో అందరూ మన గురించి ఏటేటో మాట్లాడుకుంటున్నారు రా’ అనే సాయి పల్లవి డైలాగుతో ట్రైలర్ మొదలవుతుంది. వాళ్లు అనుకుంటున్నదే నిజం చేసేద్దామని ఆమె అనగానే ఇద్దరి లవ్ స్టోరీ మొదలవుతుంది. అయితే తరచూ చేపల వేటకు వెళ్లే అతడు.. ఆమెకు దూరమవుతూ ఉంటాడు. కానీ ఓసారి పాకిస్థాన్ సరిహద్దుకు వెళ్లి అక్కడే చిక్కుకుపోతాడు. అక్కడితో ట్రైలర్ కాస్తా లవ్ ట్రాక్ నుంచి దేశభక్తి వైపు వెళ్తుంది. మా దేశంలోని ఊరకుక్కలన్నీ ఉత్తరం వైపు తిరిగి పోస్తే.. ప్రపంచ పటంలో పాకిస్థాన్ లేకుండా పోతుంది.. మా యాసను మాత్రం ఎటకారం చేస్తే రాజులమ్మ జాతరే అని రెండు పవర్ ఫుల్ డైలాగులు చైతూ నోటి వెంట వినిపిస్తాయి. మొత్తం ట్రైలర్ ఒక పవర్ ప్యాక్డ్‌గా ప్రేక్షకులను తొలిరోజే థియేటర్లకు రప్పించేలా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన పోస్టర్స్, పాటలు అన్నీ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ అంచనాలను ఆకాశానికి పెంచేసింది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో హీరో నాగచైతన్య మాట్లాడుతూ, మన పుష్ప కా బాప్ అల్లు అరవింద్. ఏడాదిన్నర నుంచి నా లైఫ్‌లో నిజమైన తండేల్ ఆయనే. చివరికి వచ్చేసరికి ఆయన లేకుండా ఇంకో సినిమా నేను ఎలా చేయగలను అనే ఫీలింగ్ వచ్చేసింది. ఈ సినిమాలో ఆయన ఇన్వాల్వ్‌మెంట్ చాలా ఉంది. ఆయన గైడెన్స్ చాలా విలువైనది. నేను జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటా. వైజాగ్ విషయానికి వస్తే, ఏ సినిమా రిలీజ్ అయినా వైజాగ్ టాక్ ఏంటి అనేది కనుక్కుంటా. ఇక్కడ సినిమా ఆడిందంటే ప్రపంచంలో ఎక్కడైనా ఆడాల్సిందే. వైజాగ్ నాకు ఎంత క్లోజ్ అంటే నేను ఇక్కడి అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నా.


# ‘బాపు’ టీజర్ రిలీజ్

కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై సీనియర్ హాస్య నటుడు బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ‘బాపు’. ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ అనేది ట్యాగ్‌లైన్. బలగం సుధాకర్ రెడ్డి, ఆమని, అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు ప్రధాన పాత్రల్లో నిజ జీవిత ఘటనల ఆధారంగా దర్శకుడు దయా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని రాజు, సీహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో స్పీడ్ పెంచింది. ఈ సందర్భంగా స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సోషల్ మీడియా వేదికగా ‘బాపు’ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ, నా ఫస్ట్ సినిమా కూడా ఇండిపెండెంట్ సినిమా. ఇండిపెండెంట్ సినిమా గెలవడం చాలా ముఖ్యం. ఇలాంటి సినిమా సక్సెస్ అయితేనే మేకర్స్‌కు ఉత్సాహం వస్తుంది. అలాగే ఇలాంటి సినిమాలు చేయాలనుకునే మిగతా వాళ్లకు కూడా ధైర్యం వస్తుంది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అని అన్నారు. నిర్మాత మధుర శ్రీధర్ మాట్లాడుతూ, మలయాళ సినిమాలు చూసి మన తెలుగులో నేటివిటీ సినిమాలు రావని అనుకుంటారు. కానీ బాపు సినిమా చూస్తే అది తప్పని అర్థమవుతుంది. పల్లెటూర్లలో మానవసంబంధాలు ఎలా ఉంటాయి? డబ్బు అవసరాలు వచ్చినప్పుడు ఎలా ఆలోచిస్తారు అనే విషయాలు చాలా ఆసక్తికరంగా ఇందులో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సినిమాను సపోర్ట్ చేయాలనే ఉద్దేశంతో ఈ సినిమాను థియేటర్లలోకి తీసుకొస్తున్నాం. చిన్న సినిమాలకు ప్రేక్షకులు రావట్లేదని చాలా మంది అన్నారు. కానీ పెళ్లి చూపులు, కేరాఫ్ కంచెరపాలెం సినిమాలకు ఎలా వచ్చారో అలా సినిమాకు కూడా వస్తారనే గట్టినమ్మకంతోఉన్నాం. అందుకే సినిమా 21న విడుదల చేస్తున్నా.. వారం ముందుగానే ఫిబ్రవరి 14 నుంచి ప్రీమియర్ షోలు వేయాలని డిసైడ్ అయ్యాం. మంచి సినిమాను అందరికీ తెలియజేయండి అని చెప్పారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ, చాలా సినిమాలకు చిరంజీవి వచ్చి బ్లెస్సింగ్స్ ఇచ్చేవారు. అలాగే ఇప్పుడు చిన్న సినిమాలకు విశ్వక్ సపోర్ట్ చేస్తున్నారు. విశ్వక్ లాంటి వాళ్లు ఉండడం వల్ల ఇండస్ట్రీ చాలా బాగుంది. థ్యాంక్యూ వెరీ మచ్. సీనియర్ నటి ఆమని మాట్లాడుతూ, ఈ సినిమా గురించి చాలా చెప్పొచ్చు కానీ చెప్పకూడదు. చాలా మంచి సినిమా. ఇందులో కథే హీరో. మేమంతా చాలా ఇన్వాల్వ్ అయి చేశాం. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. డైరెక్టర్ దయగారు చాలా బాగా తీశారు. డబ్బింగ్ చెప్పేటప్పుడు చూశాను. చాలా పెద్ద హిట్ అవుతుందనిపించింది అన్నారు. డైరెక్టర్ దయ మాట్లాడుతూ, విశ్వక్ అన్నకు థ్యాంక్యూ. నా నిర్మాతలకు థ్యాంక్యూ. టీజర్ చూశారు కదా.. సినిమా ఇంతకంటే చాలా బాగుంటుంది అన్నారు. బలగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఒక కుటుంబ సమస్యతో చాలా గొప్ప సినిమా తీశారు దర్శకుడు దయాకర్ రెడ్డి. బ్రహ్మాజీ, ఆమని లాంటి గొప్ప నటులతో యాక్ట్ చేయడం సంతోషంగా ఉంది. బలగంలో నటించినప్పుడు నాకు ఏమీ తెలీదు. ఈ సినిమాలో నేను ఒక ప్రధాన పాత్రలో కనిపిస్తా అన్నారు. సంగీత దర్శకుడు ధ్రువన్ మాట్లాడుతూ, బాపు సినిమా నా కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీ. మధుర శ్రీధర్ అన్న నాకు ‘మైల్స్ ఆఫ్ లవ్’ సినిమాకు పని చేసే అవకాశం కల్పించారు.



# రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ‘సంహారం’

గతంలో దాసరి, మోహన్ బాబు, జగపతిబాబు, శ్రీకాంత్ తదితరుల వద్ద వందకుపైగా సినిమాలకు స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేసిన ధర్మ ఇప్పుడు మెగా ఫోన్ పట్టారు. రత్న మేఘన క్రియేషన్స్ పతాకంపై దర్శక, నిర్మాతగా ఆయన తెరకెక్కించిన చిత్రం సంహారం. ఆదిత్య, కవిత మహతో హీరో హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుని ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో జరిగింది. చిత్రం పాటలను, ప్రోమోస్‌ను ప్రదర్శించారు. దీనికి అతిధిగా విచ్చేసిన ప్రముఖ



దర్శకుడు రాజా వన్నెం రెడ్డి మాట్లాడుతూ, గురువు దాసరి కాంపౌండ్‌లో పలు చిత్రాలకు ధర్మ పనిచేయడం వల్ల నాకు పరిచయం ఉంది. చిత్రపరిశ్రమలోని ఆటుపోట్లను సుదీర్ఘ అనుభవంలో అర్థం చేసుకుని, అవపాగాన చేసుకున్న టెక్నీషియన్ ధర్మ ఈ చిత్రం ద్వారా దర్శక, నిర్మాతగా మారడం అభినందనీయం. పాటలు, ప్రోమోస్ చాలా బావున్నా యన్నారు. దర్శక, నిర్మాత ధర్మ మాట్లాడుతూ, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఒక అమ్మాయి తనకు, తన అక్కకు అనుకోని ఘటనలు ఎదురైనపుడు తను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్‌తో దుష్టులను ఎలా ఎదుర్కొంది అన్న పాయింట్‌తో ఈ సినిమాను మలిచాం. తమను తాము కాపాడుకునేందుకు అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ అత్యంత ఆవశ్యకమని ఈ చిత్రంలో చూపించాం.

# ‘ప్రేమిస్తావా’ ట్రైలర్ లాంచ్

ఆకాష్ మురళి, అదితి శంకర్ (స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె) జంటగా ‘పంజా’ఫేం విష్ణు వర్ధన్ తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ ‘ప్రేమిస్తావా’. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా తమిళంలో ‘నేసిప్పాయా’ పేరుతో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో కంటెంట్ ఉన్న సినిమాలకు కేరాఫ్‌గా నిలిచిన మైత్రీమూవీ మేకర్స్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేసేందుకు ముందు కొచ్చింది. గతంలోనూ ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను వేరే భాషల నుంచి తెలుగులో విడుదల చేసిన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగువారికి నచ్చేలా డబ్ చేసి, తెలుగు నేటివిటీ ఎక్కడా దెబ్బతినకుండా టైటిల్‌ను కూడా తెలుగులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుని మరీ రిలీజ్ చేస్తోంది. ‘ప్రేమిస్తావా’ అనే చక్కటి తెలుగు టైటిల్‌తో జనవరి 30న ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్. ఈ నేపథ్యంలో తెలుగు ట్రైలర్ లాంచ్ వేడుకను మంగళవారం ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు మేకర్స్. ట్రైలర్ విషయానికి వస్తే ప్రేమజంట మధ్య లవ్, రిలేషన్ షిప్, గొడవలు ఇలా ఎంతో ఆసక్తికరంగా ట్రైలర్‌ను డిజైన్ చేశారు. ఇప్పటి వరకు వచ్చిన లవ్ స్టోరీస్‌కు డిఫరెంట్‌గా ఈ సినిమా ఉందని చెప్పేలా ట్రైలర్‌ఉంది. ఆకాష్ మురళి ఎంతో అనుభవం ఉన్న నటుడిగా తొలి సినిమాతోనే అదరగొట్టాడని ట్రైలర్ చూస్తే అర్థమవు తోంది. ఇక అదితి శంకర్ విషయానికి ప్రేమికురాలిగా తనలోని కొత్త కోణాన్ని చూపించారు. శరత్ కుమార్, ఖుష్బూ ఎమోషనల్ సీన్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తంగా సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్‌ను కట్ చేశారని



తెలుస్తోంది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ శశి మాట్లాడుతూ మేము ఒకప్పుడు చిరంజీవి ఫ్యాన్స్. పవన్ కళ్యాణ్‌తో పంజా సినిమా చేసిన డైరెక్టర్‌తో ఇప్పుడు పని చేయడం సంతోషంగా ఉంది. మురళి నటించిన ‘హృదయం’ సినిమా మాథియేటర్‌లో అప్పట్లో 50డేస్ ఆడింది. ఆయన కుమారుడు ఆకాష్ ఇప్పుడు ఈ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. నిర్మాత స్నేహ బ్రిట్టో మాట్లాడుతూ, ప్రేమిస్తావా మూవీకి అందరూ సపోర్ట్ చేయండి. విష్ణువర్ధన్ గారి స్టైలిష్ మేకింగ్ ఇందులో చూస్తారు. అదితి స్క్రీన్ మీద చాలా బబ్లీగా కనిపించి ఆకట్టు కుంది. ఆకాష్‌కి ఇది మంచి డెబ్యూ సినిమా. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌తో అసోసియేట్ అవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. డైరెక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ, ఏడెనిమిదేళ్ల తర్వాత తెలుగువారిని కలుస్తున్నా. నేను తెలుగులో మాట్లాడితే మా అమ్మ సంతోషపడుతుంది. మా సినిమాను సపోర్ట్ చేసి రిలీజ్ చేస్తున్నందుకు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌కు చాలా థ్యాంక్స్. ఈ సినిమా ఆకాష్ అదితి మధ్య ప్రేమ గురించి చెబుతుంది అన్నారు.

# ‘పరాశక్తి’ నుంచి టైటిల్ పోస్టర్

విభిన్న కథా చిత్రాలతో ఆకట్టుకుంటున్న విజయ్ ఆంటోనీ ఎప్పటికప్పుడు ఆడియన్స్ పల్స్ పట్టేస్తున్నారు. వినూత్న కథాంశాలతో వైవిధ్యభరితమైన పాత్రలతో అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు తన 25వ చిత్రాన్ని ఓ డిఫరెంట్ సబ్జెక్టుతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. పరాశక్తి అనే పేరుతో ఈ సినిమా రాబోతోంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఈ సినిమా టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. అరువు, వాజిల్ వంటి ప్రసిద్ధ చిత్రాలను రూపొందించిన ప్రముఖ దర్శకుడు, రచయిత అరుణ్ ప్రభు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. విజయ్ ఆంటోనీ ఈ సినిమాలో అసాధారణమైన నటన, అంకితభావాన్ని ప్రదర్శించనున్నారట.



ఈ చిత్ర టైటిల్ పోస్టర్ మరింత ఆకట్టుకోవడమే గాక, ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది. పరాశక్తి ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని అందించేందుకు మాస్ అప్పీల్, అత్యుత్తమ యాక్షన్, హృదయాన్ని హత్తుకునే కుటుంబ కథ ఎలిమెంట్స్ కలిగి ఉంది. విజయ్ ఆంటోనీ ఫిల్మ్స్ కార్పొరేషన్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రాన్ని మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఈ సినిమా గ్రాండ్ ఎంటర్‌టైనర్‌గా నిలిచే అవకాశం ఉంది. ఈ సినిమాలో విజయ్ ఆంటోనితో పాటు వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణ, సెల్ మురుగన్, త్రుప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్ వంటి ప్రతిభావంతమైన నటీనటులు భాగంగా ఉన్నారు. టెక్నికల్ విభాగంలోనూ అత్యుత్తమ బృందం పని చేస్తోంది. సినిమాటోగ్రఫీ షెల్లీ కాలిస్ట్, సంగీతం విజయ్ ఆంటోనీ, ఎడిటింగ్ రేమండ్ డెరిక్ క్రస్టా, యాక్షన్ కొరియోగ్రఫీ రాజశేఖర్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటున్న ఈ సినిమా 2025 వేసవిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: విజయ్ ఆంటోనీ, వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణ, సెల్ మురుగన్, త్రుప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్, టెక్నికల్ టీం: రచయితదర్శకుడు: అరుణ్ ప్రభు, సినిమాటోగ్రఫీ: షెల్లీ కాలిస్ట్.




# ‘తల’ ట్రైలర్ విడుదల

అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా రూపొందిన చిత్రం తల. అంకిత నాన్సర్ హీరోన్ నటించింది. పి.శ్రీనివాస్ గౌడ్ నిర్మాతగా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ రాధ రాజశేఖర్ వ్యవవహరించారు. రోహిత్, ఎస్తేర్ నోరోన్హా, సత్యం రాజేష్, ముక్కు అవినాశ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ గాండ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్లో జరిగింది. సోహైల్, హీరో అశ్విన్ చేతుల మీదుగా ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడిటర్ శివ సామి మాట్లాడుతూ, ట్రైలర్లో ఎంత గూస్ బంప్స్ ఉన్నాయో సినిమాలో అంతకు మించి ఉంటాయి. ప్రతి సీన్‌లో ఎలివేషన్స్ ఉంటాయి. ట్రైలర్తో చాలా తక్కువ చూపించాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఫిబ్రవరి 14న మీముందుకు వస్తున్నాం ఆశీర్వదించండి అన్నారు. డి వెంకట్ మాట్లాడుతూ, అమ్మ రాజశేఖర్ సినిమాలు ఇది వరకే చూసి ఉన్నారు. చాలా గ్యాప్ తీసుకుని మీ ముందుకు వస్తున్నారు. చాలా కసితో తల తాకట్టు పెట్టైనా హిట్ కొట్టాలనుకున్నారు. ఈ సినిమాను నిర్మించిన శ్రీనివాస్‌కి, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు. మీ బ్లెస్సింగ్స్ మాకు ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ, ఈ సినిమా చాలా ఎఫర్ట్స్ పెట్టి చేశాం. ఈ సినిమా ట్రైలక్కు మించి ఉంటుంది. ఈ సినిమాని ఫిబ్రవరి 14న మీ ముందుకు తీసుకొస్తున్నందుకు దీపా ఆర్ట్స్ వారికి ధన్యవాదాలు. రాగిన్ రాజ్ చాలా బాగా యాక్ట్‌చేశాడు. సినిమా అంతా చాలా నాచురల్‌గా ఉంటాడు అన్నారు. సందీప్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. సెట్లో చాలా సౌకర్యకరమైన వర్క్ చేశాం. ఈ సినిమాతో చేయడంలో చాలా ఆనందంగా ఉంది. చాలా ఎంజాయ్ చేశాను. అమ్మ రాజశేఖర్‌కి కృతజ్ఞతలు, ప్రతి ఒక్కడూ ఈ సినిమాను ఇష్టపడతారు. రాగిన్ చాలా బాగా నటించారు అన్నాడు. ఎస్థర్ మాట్లాడుతూ, ఈ క్యారెక్టర్ మీరే చేయాలని చెప్పి నాతో నటింపజేశారు. ఫస్ట్ చూసినప్పుడు చాలా బాగా అనిపించింది. అంకితను కూడా చాలా బాగా చూపించారు. సినిమా బాగా రావాలి అనుకున్నప్పుడు ఒక్కరు పని చేస్తే చాలదు. ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించిన సినిమా. ఈ సినిమా మా మమ్మీని హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఆమెతో కలిసి చూడాలని ఉంది. ప్రతి ఒక్కరూ సినిమా చూడండి. మీ బ్లెస్సింగ్స్ వల్ల ఈ సినిమా కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి టర్నింగ్ పాయింట్ అవ్వాలి. అంతేకాక కెరియర్ గ్రాఫ్ డబుల్, త్రిబుల్ అవుతుందని నా కోరిక. ప్రొడ్యూసర్‌కి స్పెషల్ థ్యాంక్స్ అని తెలిపాడు. హీరోయిన్ అంకిత మాట్లాడుతూ, నాకు తెలుగు రాదు. నేను బెంగాలీ. ఇదినా ఫస్ట్ సినిమా. ఫస్ట్ ఎక్స్పీరియన్స్. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు అమ్మ రాజశేఖర్‌కి థాంక్యూ. ఫిబ్రవరి 14న మా సినిమా వస్తోంది వాలెంటైన్స్‌డే రోజున. ప్రతి ఒక్కరూ సినిమా చూసి మమ్మల్ని ఆదరించండి అన్నారు. హీరో అమ్మ రాగిణ్ రాజ్ మాట్లాడుతూ, మూవీలో అంతా చాలా కష్టపడ్డారు. వారందరికి ధన్యవాదాలు చెబుతున్నాను. క్లైమేట్ చేంజెస్ కారణంగా బాగా ఇబ్బంది పడ్డాం. మాఅమ్మ, నాన్న ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సహాయం చేశారు. శ్రీనివాస్ గౌడ్ ఈ సినిమాను నిర్మించినంచుకు ధన్యవాదాలు. మీ డబ్బులకు ఈ మూవీ న్యాయం చేస్తుంది. ఫిబ్రవరి 14న తప్పక చూడండి వైలెంట్ వాలెంటైన్స్ థాంక్యూ అన్నారు. రాద రాజశేఖర్ మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన వారందరికి ధన్యవాదాలు. ఈ సినిమా ఫిబ్రవరి 14న విడుదల అవుతుంది.



వైలెంట్ వాలెంటైన్ ఈచిత్రం అనిపిస్తుందని కోరుకుంటున్నాం. ఈసినిమా మిమ్మల్ని ఎక్కడికో తీసుకెళుతుంది. యాక్షన్, సాంగ్స్ అన్నీ కంటెంట్‌లు ఉంటాయి. కథకు ఇచ్చి అమ్మ రాజశేఖర్ ఈ సినిమాను చెక్కాడు అన్నారు. నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ, రాగిన్ రాజ్ నాకు చిన్నప్పటి నుంచి తెలును. అమ్మ రాజశేఖర్ ఫస్ట్ సినిమా రణం చేస్తున్నప్పుడు నుంచి వేషం ఉందని చెప్పారు. ఆ సినిమాలో వేషం ఇవ్వలేదు. అదే అడిగితే నెక్స్ట్ సినిమా అన్నారు. రెండు సినిమాల తర్వాత అవకాశం ఇచ్చారు. ఒకసారి అనుకోకుండా మేం కలిశాం. ఉదయం నుంచి సాయంత్రం వరకూ చెన్నై మొత్తం తిప్పి చూపించారు. రాగిన్ పుట్టినరోజుకి వెళ్లాను.

# ‘ఎల్2ఇ ఎంపురాన్’ టీజర్

ది కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ టైటిల్ పాత్రలో నటించి 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన చిత్రం ‘లూసిఫర్’. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా ‘ఎల్2ఇ ఎంపురాన్’ రూపొందుతోన్న సంగతి తెలిసిందే. మలయాళ, తెలుగు, హిందీ, కన్నడ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 27న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. కంటెంట్ సినిమాలతో పాటు స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. లూసిఫర్, బ్రో డాడీ చిత్రాల తర్వాత మోహన్ లాల్, పృథ్వీరాజ్ కాంబినేషన్‌లో వస్తోన్న మూడో సినిమా ఇది. ఈ క్రేజీ మూవీతో జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ మలయాళ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. తొలి భాగం లూసిఫర్ హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ రోజు నుంచే సినిమా ఎలా ఉంటుందోనని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఎల్2ఇ ఎంపురాన్’ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లేలా మేకర్స్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రియదర్శిని రాందాస్ పాత్రను పోషించిన మంజు వారియర్ మాట్లాడుతూ, ‘ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్లో ఎన్ని చిత్రాలు చేశానో కూడా నాకు గుర్తులేదు. లూసిఫర్‌లో నా పాత్ర కెరీర్ బెస్ట్‌గా నిలిచింది. ఈ సీక్వెల్‌ని కూడా ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను’ అని అన్నారు. టోవినో థామస్ మాట్లాడుతూ, నా పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తుందని పృథ్వీరాజ్ నాతో చెప్పారు. ఆర్టిస్ట్‌గా జతిన్ రాందాస్ పాత్ర నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎంపురాన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. లలెట్టాన్‌తో స్క్రీన్‌ను పంచుకునే అవకాశం రావడం ఎంతో అదృష్టం. ఈ ప్రయాణంలో ఆయన్నుంచి ఎంతో నేర్చుకున్నాను’ అని అన్నారు. దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, ‘ఈ చిత్రంతో మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న లైకా ప్రొడక్షన్స్‌కు స్వాగతం. వారికి ఈ ఎంపురాన్ సినిమా గొప్ప డెబ్యూ అవుతుందని ఆశిస్తున్నాను. మా సోదరుడు, మా నిర్మాత ఆంటోనీ పెరుంబవూర్ మొదటి నుంచీ ఈ ప్రాజెక్ట్‌కు మద్దతు ఇస్తూనే వచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రయాణంలో ప్రతీ క్షణం ఆయన నాతోనే ఉన్నారు. మోహన్ లాల్ లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. ఈ ప్రయాణంలో ఆయననాకెంతో సపోర్ట్ ఇచ్చారు. వాతావరణ పరిస్థితుల కారణంగా మోహన్ లాల్‌ని ఓ వారం మొత్తం ఖాళీగా కూర్చోబెట్టాను. అప్పుడు ఆయన పరిస్థితిని అర్థం చేసుకున్నారు అన్నారు.



# పిల్లల కోసం !

కేకు, పిజ్జాలు, చాక్లెట్లు, ఐస్క్రీమ్ అంటూ పిల్లలందరికీ ట్రీట్ ఇవ్వాలన్న అమ్మలు ఆలోచనలో చిన్న మార్పు చేస్తే మంచి దంటున్నారు.ఆహారనిపుణులు. 'గిల్ట్ ఫ్రీ కిడ్స్ పార్టీ' సరికొత్తగానూ ఉంటుందని చెబుతున్నారు.



◆ నీటితోకి ఐనిస్టాగ్రస్టుకు అలవాటుపడిన పిల్లలకు పోషక విలువలపై ఆసక్తి కలిగించేలా చేస్తే ఈ 'గిల్ట్ ఫ్రీ కిడ్స్ పార్టీ'. కేకు కటింగ్ తప్పనిసరి అంటే పిల్లల మాటను పెద్దవాళ్ళు అంగీకరించాల్సిందే. లేదంటే పిల్లలకు పుట్టినరోజు సంతోషం దూరమవుతుంది. అయితే ఆ పై అందించే స్నాక్స్ పానీయాల విషయానికి వస్తే మాత్రం పుష్కలంగా పోషకా లుండేలాగా చూసే బాధ్యతను మనమే తీసుకోవాలి.

◆ పిజ్జాలకు బదులుగా వేరుశనగ, తృణధాన్యాలతో చేసే స్నాక్స్‌గా అందించవచ్చు. డిజర్ట్ పిల్లలకిష్టమైనా ఆకర్షితులవుతారు. అలా వాళ్ళ నోటిని తీపి చేయడానికి రిఫైండ్ చక్కెరతో చేసిన పదార్థాలు కాకుండా కోకొనెట్ షుగర్, కర్జూరం లేదా బెల్లం వంటి సహజసిద్ధమైన తీపితో చేసిన వంటకాలను, పండ్లతో చేసిన ఐస్క్రీమ్ అందిస్తే సరి. అలాగే ఓట్స్, నాక్స్, విత్తనాలు, డ్రైఫ్రూట్స్, చియా విత్తనాలతో తయారుచేసే ప్రోటీనిస్ అయితే పిల్లలకు పూర్తిగా పోషకాలను అందిస్తాయి.

◆ సోడా, తీయని శీతలపానీయాల్లో పోషకవిలువలు శూన్యం. వీటివల్ల పిల్లలకు పలురకాల అనారోగ్యాలు వచ్చే ప్రమాదమూ ఉంది. అందుకే వీటి స్థానంలో తాజా పండ్లు, మూలికలు, నిమ్మ, అల్లం, కీరదోసవంటివాటితో చేసే జ్యూస్లు ఆరోగ్యాన్నిస్తాయి. డీహైడ్రేట్ కాకుండా కాపాడ తాయి. తక్షణశక్తినిచ్చే కొబ్బరినీళ్ళు అయితే మరీ మంచిది.

◆ ఆహారపదార్థాలు ఆకర్షణీయంగా ఉంటే పిల్లలు ఇష్టపడతారు. కాబట్టి రంగు రంగుల పండ్ల రసాలు నింపిన సీసాలతో స్ట్రాలు వేసివ్వండి. పండ్లు, కూరగాయ లతో చేసిన ఆయితే విటమిన్లు వాళ్లకు అందు తాయి. అలాగే పార్టీ వినోదాత్మకం గా ఉండేలా డ్యాన్స్, యోగా, వంటి గేమ్స్ చిన్నారులను ఉత్సాహంగా ఉంచుతాయి. మరి మీ బుజ్జిగాడి పార్టీని ఇలా చేయడానికి మీరు సిద్ధమేనా? □



# మహిళా 'పద్మా'లు-2

## ప్రముఖ దర్శకుల చిత్రాల్లో.. - మమతా శంకర్ ...



మమతా శంకర్.... ప్రముఖ సంగీత దర్శకులు పండిట్ రవిశంకర్ మేనకోడలు. గొప్ప నృత్యకారులైన ఉదయ్ శంకర్, అమల శంకర్ బిడ్డ ఆమె. కళాకారుల ఇంట పుట్టడు వల్లనేమో ఆమె బాల్యమంతా నృత్యం, సంగీతం, నాటకాలతో సాగిపోయింది తల్లిదండ్రుల వారసత్వాన్ని అందుకున్న మమత చిన్నతనంలోనే నాట్యంలో అరం గేట్రం చేశారు. తన ప్రతిభతో పాటు అందంతోనూ ఆకట్టుకునే వారమె. దీంతో ప్రముఖ దర్శకుడు మృణాల్ సేన్ బెంగాలీ చిత్రం 2 'మృగయా'లో నటించే అవకాశం ఇచ్చారు. ఇందులో మమత తన సహజ నటనతో మెప్పించారు. అపై సత్యజితే దృష్టిని ఆకర్షించి ఘనశత్రు అనే సినిమాలో మెరిశారు అది మొదలు బుద్ధదేవ్ దాస్ గుప్తా గౌతమ్ ఘోష్ రితుపర్ణోఘోష్... వంటి పేరున్న బెంగాలీ దర్శకుల సినిమాల్లో నటిగా గుర్తింపు పొందారు. మరోపక్క ఉదయన్ మమతా శంకర్ డ్యాన్స్ కంపెనీ, మమతా శంకర్ బ్యాలే ట్రూప్లను ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా నృత్య ప్రదర్శనలెన్నో ఇచ్చారు. ఈ ప్రత్యేకతలే మమతకు పద్మశ్రీ దక్కేలా చేశాయి.

## వందేళ్ల యోధురాలు... - లిబియా లోబో సర్దేశాయ్ ...

ఓవైపు ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగం, చేతికొచ్చిన లా డిగ్రీ పట్టా, సీరియస్‌గా కెరియర్‌పై దృష్టి పెట్టాల్సిన సమయం కానీ ఎంతో మంది మాతృభూమి స్వతంత్రం కోసం పోరాడుతుంటే తాను తన స్వార్థం చూసుకోవడం న్యాయం కాదను కున్నారు. లిబియా లోబో సర్దేశాయ్. ఈమెది గోవా, 1950లో గోవా పోర్చుగీసువారి ఆధ్వర్యంలో ఉండేది. తినడానికి తిండి ఉండేది కాదు. వార్తలు, ఉత్తరాలు రానిచ్చే వారు కాదు. పెళ్లి పత్రికలు అచ్చు వేయించాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరి ఈ బానిస సంకెళ్ల నుంచి పుట్టిన గడ్డకి విముక్తి కల్పించాలను కున్నారు లిబియా దీని కోసం అడవి బాట పట్టారు. 'వాయిస్ ఆఫ్ ఫ్రీడమ్' పేరుతో రహస్యంగా భూగర్భ రేడియో. వామన్ సర్దేశాయ్ తో కలిసి పోర్చుగీసు, కొంకణి భాషల్లో



స్వాతంత్రం కోసం భారత్ అహింసా మార్గంలో పోరాడిన తీరును వినిపించే వారు. రోజుకు 18 గంటల సమాచార సేకరణ, స్క్రిప్ట్ రాయడం, రేడియో లో వినిపించడం, పాంప్లెట్లు రాసి పంచడంలో గడిపేవారు ఇలా రోజులు కాదు ఏళ్లపాటు కొనసాగించారు. వీళ్ల కృషి ఫలించి ప్రజలంతా ఒక్కట య్యారు. దీంతో పోర్చుగీసు ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. స్వాతంత్ర్యం లభించిందన్న సమాచారం అందక పోర్చుగీసు గాలి పేల్చేసే ప్రమాద ముందని విమానమెక్కి గోవా అంతటా చక్కర్లు కొట్టారామె. మైకు ద్వారా స్వాతంత్రం పొందామని చెప్పడమే కాదు... ఆ సందేశాన్నిచ్చే పేపర్లనీ గాల్లోకి విసిరారు. కొన్నాళ్ళు గోవాకి టూరిజం డైరెక్టర్‌గా చేసిన ఆమె లా ప్రాక్టీసు కొనసాగింది. గోవా సంస్కృతి, స్థానిక భాష సంప్రదాయాలు సజీవంగా ఉండటానికి కృషి చేశారు. మహిళా సాధికారతకి పాటుపడ్డారు. ఆమె సేవలకు గుర్తింపుగా తాజాగా వందేళ్ల వయసులో 'పద్మశ్రీ' అందుకున్నారు. లిబియా.

## రొమ్ము క్యాన్సర్ నిపుణురాలు .. - డాక్టర్ విజయలక్ష్మి

కలబురగికి చెందిన ప్రముఖ క్యాన్సర్ నిపుణురాలు, 70 ఏళ్ల విజయలక్ష్మి మ... నాలుగు దశాబ్దాలపాటు వైద్యసేవలు అందించారు. క్యాన్సర్పై అవగాహనను పెంచడంలో కీలకపాత్ర పోషించారు. దళిత కుటుంబానికి చెందిన ఈమె చదువుకునేరోజుల్లో ఎన్నో కష్టాల్ని ఎదుర్కొ న్నారు. తండ్రి ఒక మిల్లు కార్మికుడు. తల్లి కూరగాయల దుకాణం నడిపేవారు. ఎనిమిది మంది సంతానంలో విజయ లక్ష్మి పెద్ద. తండ్రి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన ప్రోత్సా హంతో పిల్లలంతా చదువుకు న్నారు. చదువుతూనే కూర గాయల దుకాణం నడపడంలో తల్లిఖార్ "తా సాయపడేవారు.



కర్ణాటక మెడికల్ కాలేజీ హుబ్బళ్లి నుంచి 1980లో ఎంబీబీఎస్ పూర్తిచేశారు. వార విజయలక్ష్మి కూతురిని డాక్టర్ చేయడానికి ఈమె తల్లి మంగళసూత్రాన్ని సైతం అమ్మేశారు. ఆపై బరిలో ఎం.ఎస్. పూర్తిచేశారు. సర్జికల్ ఆంకాలజీలో పైచదువుల కోసం ముంబయిలోని టాటా మెమోరియల్ హాస్పిటల్, బెంగళూరులోని కిద్వాయి హాస్పిటల్లో పనిచేశారు. రొమ్ము క్యాన్సర్ నిపుణు రాలిగా రాణించారు. వ్యాధి నిర్ధారణ కోసం అనేక సులభమైన మార్గాలను కనుగొన్నారు. కిద్వాయి హాస్పిటల్లో అంకాలజీ విభాగాధిపతిగా పనిచేసిన మొదటి మహిళ. అనేక హోదాల్లో మొదటి మహిళగా నిలుస్తూ వచ్చారు. 2014 లో ఉద్యోగ విరమణ తర్వాత క్యాన్సర్ అవగాహన కార్య క్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్ శిక్షణపైనా ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేశారు. కెరియర్ కోసం అవివాహిత గా ఉన్న విజయలక్ష్మి ప్రస్తుతం బెంగళూరులో 'అబలాశ్రమం' అనే బాలికల హోంలో సేవలు అందిస్తున్నారు.

## ఆమె.. పర్వతాల 'గాంధీ '

రాధా బెహన్ భట్ 18 ఏళ్లకే ఉద్యమబాట... 21ఏళ్లకే జైలుకి వెళ్లడం... సర్వోదయ భూదాన్, చిప్కో, మద్యపాన వ్యతిరేకం లాంటి ఎన్నో ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించారు రాధా బెహన్ భట్, 91 ఏళ్ల వయసులోనూ గుజరాత్‌లోని గాంధీ ఆశ్రమంలో సేవలందిస్తున్నారీమె. ఆ సేవల్ని మెచ్చిన ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది.రాధ స్వస్థలం ఉత్తరాఖండ్‌లోని అల్మోర. చిన్నప్పట్నుంచీ గాంధీ అంటే ఇష్టం. తెల్ల టోపీలు పెట్టుకున్నవారంతా మహాత్ముడి అనుచరులే అనుకునేవారట. పెద్దయ్యాక తానూ అలానే ఈ ఉద్యమాలు చేసి గ్రామంలో మహిళలకు విద్య, వైద్యం అందించాలను కున్నారు... ఆ రోజు రానే వచ్చింది. భూదాన్ ఉద్యమం జరుగుతున్న రోజులవి. అప్పటికి రాధకు 18 ఏళ్లే. ఇంటినుంచి ఒకరు పాల్గొనాలన్న పిలుపు విని బయలుదేరారీమె. అది మొదలు దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రశ్నించే గొంతు కయ్యారు. ఏడు దశాబ్దాలుగా సామాజిక కార్యకర్త‌గా, రచయితగా కొన సాగుతున్నారు.రాధ ఉద్యమ జీవితమంతా లక్ష్మీ ఆశ్రమంలోనే గడిచింది. దీన్ని గాంధీ అనుచరురాలైన సరళా బెన్ స్థాపించారు. ఆమె మరణాంతరం ఆశ్రమ బాధ్యతల్ని రాధ తీసుకున్నారు. 1951లో సాధారణ ఉపాధ్యాయు లుగా ఉన్నప్పుడే... కూలిపనులకు వెళ్లే బాలబాలికలకు వన్ అవర్ స్కూల్ పద్ధతిని ప్రవేశపెట్టారు. ఆర్థిక స్వావలం బనే మహిళా సాధికారతకు ముఖ్య మని భావించే రాధ... ఆశ్రమంలో వృత్తివిద్యా నైపుణ్యాలను నేర్పించేవారు. ఆమె చేసిన పాదయాత్రలూ కెరి యర్ చెప్పుకోదగినవే ఉత్తరప్రదేశ్, అసోంల్లో పర్యావరణ పరిరక్షణకోసం వేల కి.మీ.నడిచాయి. హోమ పాఠశాలలేక పర్వత ప్రాంతాల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని గమనించి, అక్కడ 25 బాల మందిరాల్ని ఏర్పాటు చేశారు. దీనిద్వారా 15వేల మంది చదువుకోగలిగారు. అందుకే ఆమెను 'పర్వాతాల గాంధీ' అని పిలుచుకుంటారంతా. పర్యావరణంపై ప్రేమతో 1,60,000 మొక్కల్ని నాటారు. ఆమె తీసుకొచ్చిన సంస్కరణలన్నీ నేటికీ కొనసాగుతున్నాయి. 'పోరాడటం, ప్రశ్నించడం తప్పు కాదు. అందుకు ఎలాంటి విధానాలను అనుసరిస్తున్నామనేది ముఖ్యం. మనం కావాలను కునేది అహింసా మార్గంలోనూ సాధించవచ్చు అంటారు రాధమ్మ.



## ఒడియా సాహిత్యంలో.. -ప్రతిభా శతపథి ....

నాలుగు దశాబ్దాలుగా తన రచనలతో విశిష్ట స్థానం అందుకున్నారు ప్రతిభా శతపతి. ఆమె ప్రముఖ ఒడియా రచయిత్రి, విద్యావేత్త, సామాజిక సమస్యలు, వ్యక్తిగత భావోద్వేగాలు, మహిళల జీవితంలో విభిన్న కోణాలను స్పృశిస్తూ సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేశారు. ఉత్కళ్ విశ్వవిద్యాలయంలో ఎంఏ, పీహెచ్ చేశారీమె. త్రైమాసిక ఒడియా మ్యాగజీన్ ఉద్భాసకు సంపాదకురాలు. పాతికేళ్లపాటు మరో మ్యాగజీన్ ఇస్తాహార్కు ఎడిటర్‌గా వ్యవహరించారు. ప్రతిభ రాసిన పుస్తకాలెన్నో హిందీలోకి తర్జుమా అయ్యాయి. పెరల్ ఎస్.బక్ వంటి రచయితల ప్రసిద్ధ ఆంగ్ల సాహిత్య రచనలను ఈమె ఒడియా భాషలోకి అనువదించారు. సాహిత్య అకాడమీ సహా మరెన్నో ప్రతిష్ఠాత్మకమైన అవార్డులు అందుకున్నారు..



## తండ్రి బాటలోనే... డాక్టర్ సోనియా నిత్యానంద్

'ఆర్థికంగా వెనకబడిన వాళ్లకే వైద్యం అందాలి. డబ్బు లేని కారణంగా ఎవరి ప్రాణమూ 'పోటానను' ఇంట్లో ఎప్పుడూ ఇవే మాటలు వినేదాన్ని. నాన్న డా. నిత్యానంద్ సెంట్రల్ డ్రగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ మాజీ డైరెక్టర్, శాస్త్రవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత కూడా, ఆయన్ని చూసే కావాలను కున్నా అనే డాక్టర్ సోనియా నిత్యానంద్ స్వస్థలం లఖ్నవూ. ప్రస్తుతం కింగ్ జార్జ్ మెడికల్ కళాశాలలో (కెజీఎమ్సీ) హెమ టాలజీ విభాగంలో సేవలంది స్తున్నారు. దీనికామె వైస్ఆన్సలర్ కూడా. దేశంలోని అతికొద్ది మంది బోన్ మ్యారో స్పెషలిస్ట్‌లో సోనియా ఒకరు. గతంలో రామ్ మనోహర్ లోహియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో డైరెక్టర్ గానూ విధులు నిర్వర్తిం చారు. ఇప్పటిదాకా 25 బోన్‌మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీలను చేశారు. ఈమె కెజీఎమ్‌సి నుంచి ఎంబీబీఎస్, ఎండీ పూర్తిచేశారు. దీని తర్వాత స్వీడన్లోని కరోలిన్‌స్కా ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్టాక్‌హోమ్ నుంచి ఇమ్యు నాలజీలో పీహెచ్‌డి చేశారు. విదేశాల్లో ఎన్ని అవకాశాలు వచ్చినా వదులుకొని తండ్రి కోరిక మీద ఇక్కడే డాక్టర్‌గా స్థిరపడ్డారామె. పేదల కోసం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారీమె. □



# వ్యాయామం ఆరోగ్యం..

✦ రోజూ వ్యాయామం చేయాలి అన్నది మీ బకెట్ లిస్ట్‌లో ఉండమంటే ఇప్పట్నుంచే రోజూ ఓ పావు గంట చేయండి. తక్కువ సమయమే కాబట్టి, సరదాగా ఉంటుంది. అలా చేస్తూనే తెలియకుండానే



అలవాటుగా మారుతుంది. ఈ ఏడాదిలో కొనసాగి స్తాం. అనుకున్నది చేస్తున్నామన్న సంతృప్తి.

✦ కొత్త సంవత్సరం మాట దేవుడెరుగు కానీ ఎంత ఒత్తిడి? 'ఈ సంవత్సరంలో వాళ్లని ప్రయత్ని స్తున్నారు. వీళ్లివి చేస్తున్నారు అని తెగ కంగారుపడతాం మనమూ గలగల ఓ జాబితా సిద్ధం చేస్తాం. తీరా అవన్నీ చేయలేక ఇంకో ఇబ్బంది. అదే ముందే మొదలుపెట్టాం అనుకోండి. ఒక్కోటిగా ప్రయత్నించొచ్చు. ఉదాహరణకు రోజుకో పది పేజీలు చదవాలి అని అనుకున్నారనుకోండి. రెండు రోజులు చదివేసరికి అది అసాధ్యం అనిపించొచ్చు అయిదు పేజీలకు తగ్గించుకుని చూస్తే సులువుగా తోయొచ్చు. అదే కొనసాగిస్తే సరిపోతుంది. అంటే మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందన్నమాట.

✦ జంకుఫుడ్ దూరంగా ఉండాలి. పోనీ ఆరోగ్యకర మైనవే తినాలన్నది లక్ష్య మనుకుందాం. కొత్త ఏడాది చికెన్ వద్దు, నూనె వద్దు, కూరగాయలు పండ్లే తినాలి అను కుంటూ వెళితే నోరు చప్పబడి పోదూ? ఇంకేం కొనసాగి స్తాం? ఈ సమయంలో రుచిగా ఆరోగ్యంగా చేసుకునే రెసిపీలు వెతి కేయండి. ఒక్కొక్కటీ నెమ్మ దిగా వెళ్లండి. అప్పుడు కఠినం అనిపించ దుగా! □

# ప్రసవం తర్వాత ఆఫీసుకు !

నిపుణులు చెబుతు న్నారు.తల్లిగా కొత్త బాధ్యత లు, వాటితోపాటు తిరిగి ఆఫీసు పని... ఈ రెండిం టినీ సమన్వయం చేయడం ఒత్తిడితో కూడుకున్నది. దీనికితోడు భావోద్వేగాలనూ బ్యాలెన్స్ చేయాలి. వీటన్నింటినీ ప్రణాళికగా దాటాలి. ముందు ఆఫీసులో విధులు సాఫీగా సాగేలా అక్కడి వాతావరణం ఉందో లేదో తెలుసుకోవాలి. జాయిన్ అవ్వాల్సిన తేదీని కన్ఫమ్ చేసుకోవడం, అలాగే ప్రసూతి సెలవు మరి కొన్నాళ్ల పాటు కొనసాగించడానికి లేదా ఇంటి నుంచే కొద్ది రోజులు విధులు నిర్వహించే అవకాశం వంటివి ఉన్నాయేమో ప్రయత్నించాలి. అలా ఇంటి నుంచి చేయడానికి ఛాయిస్ ఉంటే గడువులోపల ఓ కార్యాచరణ ప్రణాళిక వేసుకోవాలి. రోజూవారీ చేసే పనుల సమయాలను మార్చడం, ఆఫీసు విధులకంటూ సమయాన్ని కేటాయించి చూడాలి. పాపాయి నిద్ర సమయాన్ని మార్చి చెక్ చేయాలి. తనకు ఆహారం అందించడంలో ఇతరుల సాయం



ఆఫీసులో తీసుకున్న ప్రతి సెలవులు మహిళకు పూర్తయ్యాయి. విధుల్లో చేరాల్సిన సమయం దగ్గరపడటంతో ఆమెకు ఒత్తిడి మొదలైంది. ఇలా ఆఫీసు పని పునః ప్రారంభించాల్సినప్పుడు ఆందోళన పడకుండా ప్రణాళికతో అడుగు ముందుకెలా వేయాలో

తీసుకోవడం వంటి ఏర్పాట్లు చేసుకోవాలి.

**ఆఫీసుకు వెళ్లాలంటే...** ఇంట్లో పెద్దవాళ్లుంటే పాపాయి అవసరాలు, సమయానికి అలవాటు చేయాలి. అలాకాకుండా డేకేర్ తప్పనిసరి అంటే వాటి వివరాలు సేకరించాలి. అక్కడి పరిస్థితిని నేరుగా వెళ్లి చూడాలి. విధులకు వెళ్లేలోపే రెండుమూడు రోజులు ముందుగా పాపాయిని డేకేర్‌లో ఉంచి చూడాలి. అక్కడి వాతావరణం పాపాయి కి సౌకర్యంగా ఉందోలేదో తెలుస్తుంది. బాగుం దంటే కొనసాగిం చొచ్చు. అయితే కేర్ సెంటర్లో దింపిన తర్వాత వేరొకరి సంరక్షణలో పాపాయిని వదిలినట్లుగా మనసుకు అనిపిస్తుంది. తన భద్రతపై అనుమానంతో అక్కడ వదిలి వచ్చాననే అపరాధ భావన మొదలవు తుంది. ఈ భావోద్వేగాలని సమన్వయం చేసుకోవాలంటే మీలాంటి తల్లులతో మాట్లాడాలి. అటువంటి గ్రూపుల్లో సభ్యు రాలిగా చేరి సలహాలు, సూచనలు పొందితే మంచిది. □

# అవిగో ! అడక్కడున్నాయిగా !!

విజయకృష్ణ గోస్వామి ప్రభు అద్వైతాచార్యుని వంశంలోని వాడు. నామదేవుడు పాండురంగని తో చనువుగా ఉన్నట్లు, విజయకృష్ణ గోస్వామి శ్యామసుందరునితో చనువుగా ఉండేవాడు. ఒకసారి విజయకృష్ణ గోస్వామి కలకత్తాలో ఉంటున్నప్పుడు శ్యామసుందరుడు స్వప్నంలో సాక్షాత్కరించి నీవు నన్ను బంగారు నగలతో అలంక రించు అని అడిగాడు. విజయకృష్ణుడు నేను బంగారు నగలు చేయించేటంతటి ధనవంతుడిని కాను అన్నాడు ఆ సంగతి శ్యామసుందరునికి తెలియదా ! సరే! నీవు నీ అత్త దగ్గరకు పోయి బంగారు నాణేలు తీసుకుని, నాకు నగలు చేయించు అన్నాడు శ్యామసుందరుడు. విజయకృష్ణ అత్త దగ్గర బంగారు నాణేలు ఉన్నాయో లేదో అని సందేహం వెలిబుచ్చాడు. ఆ నాణేలు ఫలానా చోట ఉన్నాయి అని ఆ ప్రదేశం కూడా చెప్పాడు. అడుగు ఆమె ఇస్తుంది. నగలు చేయించు అన్నాడు శ్యామసుందరుడు. విజయకృష్ణ గోస్వామి అత్తను 'బంగారు నాణేలివ్వు, శ్యామ సుందరునికి నగలు చేయిస్తాను అనగా అత్త ' నా దగ్గర నాణేలు లేవు అన్నది. 'లేకేమి. ఉన్నాయి. ఆ నాణేలు ఎక్కడ ఉన్నాయో శ్యామసుందరుడు చెప్పాడు అని ఆ రహస్య స్థలం చెప్పాడు. ఆమె ఆశ్చర్యపడింది. తరువాత ఆ నాణేలను విజయకృష్ణకు ఇచ్చింది. అతడు నగలు చేయించాడు దైవానికి.

1914 జూన్‌లో సాయి శరనానంద షిరిడీ నుండి తన ఇంటికి తిరిగి వెళుతూ, రాధాకృష్ణమాయి ఇంటిలో కొంత డబ్బును ఒక కంపాస్ పెట్టెలో పెట్టి ' సాయి సర్వాంతర్యామి అయితే ఈ డబ్బును తాను స్వీకరించాలి' అని అనుకున్నారు. ఆ సంగతి రాధాకృష్ణ మాయికి కబురు చేసాడు. తన వద్ద ఎటువంటి డబ్బు లేదని జవాబు పంపింది. సాయి ఆ డబ్బు ఉన్న స్థలాన్ని చెప్పి మళ్ళీ కబురు పంపాడు. రాధాకృష్ణమాయి ఆ స్థలంలో చూడగా అక్కడ డబ్బులున్న కంపాస్ పెట్టె ఉన్నది. ఆమె సాయి సర్వాంతర్యామిత్వానికి అబ్బుర పడి, సాయి శరణానందకు ఈ వార్తను పంపింది. ఆ వార్తను విన్న సాయి శరణానంద బాబా సర్వాంత ర్యామిత్వాన్ని గ్రహించి సంతసించాడు.

-యం.పి. సాయినాథ్



ఆధ్యాత్మికం

# శనగపప్పు స్వీట్..

**కావలసిన పదార్థాలు:**
శనగపప్పు: ఒక కప్పు, పాలు: రెండున్నర కప్పులు, నెయ్యి: అర కప్పు, చక్కెర: ముప్పావు కప్పు, కోవా: పావు కప్పు, యాలకుల పొడి: ఒక టీస్పూన్, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

**తయారీ విధానం :**
శనగపప్పును బాగా కడిగి రెండు గంటలపాటు నానబెట్టాలి. స్టవ్‌మీద కుక్కర్ పెట్టి.. నానబెట్టిన శనగపప్పు, పాలు పోసి మూతపెట్టి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ప్రెషర్ పోయాక శనగపప్పును మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి పావు కప్పు నెయ్యి వేయాలి.వేడయ్యాక శనగపప్పు మిశ్రమం జోడించి సన్నని మంటపై కలుపుతూ వేయించాలి. ప్రతి ఐదు నిమిషాలకు రెండు టీస్పూన్ల నెయ్యి వేస్తూ బాగా వేయించాలి. నెయ్యి పైకి తేలేలా వేగిన మిశ్రమంలో కోవా, చక్కెర, యాలకుల పొడి వేసి దగ్గర పడేవరకు ఉడికించాలి. చివరగా తరిగిన బాదం చిలకరించి దింపుకుంటే శనగపప్పు హల్వా సిద్ధం. □

# వివేకం కలిగితే వ్యామోహం తగ్గుతుంది !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మా అమ్మాయి సోషియల్ మీడియాలో పరిచయమైన వ్యక్తితో ప్రేమలో పడింది. అతను ఎవరో ఏమిటో తెలుసు కోకుండా పెళ్లి చేసుకుంటాను అంటోంది. బి.టెక్ ఫస్ట్ ఇయర్ చదువు తున్న ఆమె ఇప్పుడు చదువుపై దృష్టిపెట్టలేక పోతోంది. రోజంతా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, రీల్స్‌తో కాలం తడుపుతోంది. ఇంటర్ చదివే సమయంలో ఐఐటిలో బిటెక్ చదివి పెద్ద ఇంజనీర్ కావాలని కలలుకనేది. అయితే పెద్ద ర్యాంకులు రాకపోవడంతో హైదరా బాద్‌లోనే న పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పించాము. అయితే ఇప్పుడు చదువు మీద ధ్యాస తగ్గించి ప్రేమపై దృషి పెట్టింది. కాలేజీవారు ఫోన్ చేసి అమ్మాయి చదువులో వెనుకబడుతుందని చెప్పారు. క్లాసులో కూడా పరధ్యానంగా ఉంటోందని తెలిపారు. రాత్రంతా నిద్ర మేలుకుని సోషియల్ మీడియాతో గడుపుతున్నదని, క్లాసులో నిద్రపోతోందని స్నేహితులు చెప్పారు. హాస్టల్ వార్డెన్ కళ్ళుగపి స్మార్ట్‌ఫోన్ వాడుతోందని చెప్పారు. కాలేజీలో చేరిన తరువాత ఇప్పటికి నాలుగైదు కిలోల బరువు తగ్గింది. అన్నం తినడంకూడా తగ్గిం చింది అడిగితే తలనొప్పి, మెడనొప్పి, గుండెలో భారం, చేతులు లాగుతుంటాయని చెప్పింది. ఒక్కోసారి గుండెదడ ఎక్కువగా ఉంటోందని కళ్ళు తిరిగి కింద పడిపోయేలా ఉంటోందని తెలిపింది. దీనితో నెలక్రితం హాస్టల్ నుంచి ఇంటికి తీసుకుని వచ్చాము. ఇక్కడ కూడా ఆమె ప్రవర్తన అలాగే ఉండటంతో అన్ని ఆరాలు తీసాము. తనకు చదువు పట్ల ఆసక్తి లేదని, ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయిన అబ్బాయిని పెళ్ళాడ తానని చెప్పింది. అతనిది చిత్తూరు వద్ద ఒక మారు మూల గ్రామం పాలి టెక్‌నిగ్ డిప్లొమా చదివి ఉద్యోగం కోసం ప్రయత్ని స్తున్నారు. వారి తల్లిదండ్రుల కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు. వారిది మాది వేరు వేరు కులాలు. మా వారు తెలంగాణలో గెజిటెడ్ ఆఫీసరు. ఆ అబ్బాయి మాకు ఏ విధంగాను సరిపోడు. అయితే మా అమ్మాయి మొండిగా వాదిస్తోంది. ఈ దశలో ఆమె మనసు మార్చి, చదువుపై గురి కుదిరేలా చేయడానికి తగిన సలహా ఇవ్వండి. - సోదరి, హైదరాబాదు .

జవాబు : అమ్మా మీ అమ్మాయి సోషియల్ మీడియా వ్యసనానికి గురై వ్యామోహంతో తపిస్తోందని భావించాలి. ఆధునిక సమాజంలో కొందరు యువతీ యువకులు వ్యామోహాన్ని నియంత్రించుకోలేక ప్రవర్తనా లోపాలకు గురవుతుంటారు. దానికి అందమైన ప్రేమ ముసుగు వేస్తుంటారు. కొందరు తల్లి తండ్రులను ఎదిరించి పెళ్లి చేసుకోవడం, ప్రేమించిన వారితో వెళ్ళి పోవడం జరుగుతోంది. ఇలాంటి వారిలో ఎక్కువ మంది సమస్యల ఊబిలోకి నెట్టబడుతున్న సంఘటనలు వార్తల్లో చూస్తున్నాము. సహజంగా టీనేజి పిల్లల్లో లైంగిక కోర్కెలు కలుగుతుంటాయి. దీనికి హార్మోన్లు కారణంగా చెప్పవచ్చు. ఇది ప్రకృతి ధర్మం కూడ. అయితే ఎక్కువ శాతం మంది తమలో కలిగే కోర్కెలను నియంత్రించుకుని



లక్ష్యంపై దృష్టి పెడుతుంటారు. కుటుంబం సమాజం, ఆచారం, వ్యవహారం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రవర్తిస్తుంటారు. అతి కొద్ది మందిలో హార్మోన్ల ప్రభావం ఎకునకవగా ఉంటుంది. దీనికి పరిసరాలు, పరిస్థితులు, సోషియల్ మీడియా తోడవడంతో నింత్రణ కోల్పోతాయి. విపరీత వ్యామో హానికి గురై దారి తప్పుతుం టారు. మీ అమ్మాయి కూడ అతి కొద్ది మంది జాబితాలో ఉందని భావించాలి. ఆమెలో వివేకం కల్పిస్తే వ్యామోహం తగ్గుతుంది. కాబట్టి సైకాల జిస్టును కలసి కౌన్సెలింగ్ ఇప్పించండి. అనవసర వాదనలు, మందలింపుల వల్ల పెద్ద ప్రయోజనం ఉండదు. సైకాలజిస్టు నెమనమదిగా ఆమె ప్రవర్తనలో మార్పు తీసుకుని వస్తారు. ఆయన సలహామేరకు మీరు కూడ జాగ్రత్తగా వ్యవహరించండి. □

వ్యథ




# బ్రేక్ కాని రికార్డులు

## వీటిని అధిగమించడం అసాధ్యం

### అద్భుతాలు చేసిన టీమిండియా స్టార్‌లు

**ఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో రికార్డుల జాబితా చాలా పెద్దది. ఎన్నో రికార్డులు నమోదవుతూనే ఉన్నాయి. మరెన్నో బద్దలవుతున్నాయి. అయితే, కొన్ని మాత్రం ఎప్పటికీ బ్రేక్ కాకుండా అలానే ఉండిపోతున్నాయి. ఇది బద్దలు కొట్టడం అసాధ్యం అనిపిస్తోంది. ఇలాంటి వ్యక్తులను క్రికెట్‌లో అద్భుతాలుగా పేర్కొంటుంటారు. ఇలా ఎవరూ అధికమించలేని భారీ రికార్డులు కొట్టిన ప్లేయర్ల జాబితాలో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు. వారిని గూర్చి తెలుసుకుంటే ఎంఎస్ ధోని కెప్టెన్ కూల్, ఫినిషర్ లేదా ఫాస్టెస్ట్ వికెట్ కీపర్ అని పిలుస్తుంటారు. క్రికెట్‌లో మహి సాధించిన విజయాలను ఎవరైనా లెక్కించవచ్చు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక స్టంపింగ్‌లు చేసిన ఆటగాడిగా ధోనీ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ కెరీర్‌లో స్టంపింగ్ ద్వారా 195 వికెట్లు పడగొట్టాడు. అలాగే లిటిల్ మాస్టర్‌గా ఫేమస్ అయిన సునీల్ గవాస్కర్ కూడా తన కెరీర్‌లో ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. వాటిలో కొన్ని బద్దలు అయ్యాయి. కానీ, ఆ రికార్డును ఇంకా ఎవరూ సరిచేయలేకపోయారు. గవాస్కర్ టెస్టులో 4 ఇన్నింగ్స్‌ల్లోనూ డబుల్ సెంచరీలు సాధించిన ఘనత సాధించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డును ఎవరూ పునరావృతం చేయలేకపోయారు. ఇక 60 ఏళ్ల క్రితం తన బౌలింగ్‌తో అద్భుతం చేసిన భారత బౌలర్. 1964లో బ్రిటిష్ వారి ముందు వరుసగా 21 మెయిడిన్ ఓవర్లు బౌలింగ్ చేసి అద్భుత రికార్డు సృష్టించాడు నాదకర్ణి. ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. మరో ప్లేయర్ గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల గొప్ప రికార్డు గురించి అందరికీ తెలుసు. వన్డేల్లో సచిన్ సెంచరీల రికార్డును విరాట్ కోహ్లీ బద్దలు కొట్టాడు. అయితే, ఇప్పటి వరకు ఎవరూ 100 సెంచరీల సంఖ్యను అందుకోలేకపోయారు. కాగా ప్రస్తుత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను హిట్‌మ్యాన్ అని పిలుస్తుంటారు. రోహిత్ వన్డేల్లో ఎన్నో ఫీట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన రికార్డ్ ఒకటి ఉంది. మూడుసార్లు డబుల్ సెంచరీ చేసి రికార్డులు సృష్టించాడు. వన్డే ఇంటర్నేషనల్స్‌లో 264 పరుగులు చేసిన రోహిత్ రికార్డును ఇంకా ఎవరూ చేరుకోలేకపోయారు.

## మహిళల అండర్19 వరల్డ్ కప్‌లో..

# శ్రీలంక హ్యాట్రిక్




### అయినా లంకకు సెమీస్ ఆశలు గల్లంతు

**ఢిల్లీ:** ఐసీసీ అండర్19 మహిళల టీ20 వరల్డ్ కప్ 2025 చివరి సూపర్ సిక్స్ మ్యా చ్‌లో శ్రీలంక ఆస్ట్రేలియాకు షాకిచ్చింది. ఈ మెగా టోర్నీలో ఓటమి ఎరుగని ఆసీస్‌కు శ్రీలంక ఓటమి రుచి చూపించింది. మలేసియాలోని బంగి వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక ఆసీస్‌పై 12 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. లంక ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు సంజన కవిండి (19), సుముదు నిసంసల (18), కెప్టెన్ మనుడి ననయక్కార (15), హిరుని హన్సిక (14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్ల కేపరిమితమయ్యారు. ఆసీస్ బౌలర్లలో లిల్లీ బాస్సింగ్‌వైత్ అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టింది. హాస్రత్స గిల్, టెగాన్ విలియమ్సన్ కూడా పొదుపుగా బౌలింగ్ చేసి చెరి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా లంక బౌలర్లు మూకుమ్మడిగా అటాక్ చేయడంతో ఒక్కో పరుగు చేసేందుకు నానా ఇబ్బందులు పడింది. చమోది ప్రబోద, ప్రముది మెత్సర, అసేని తలగుణేతలో 2 వికెట్లు తీయడంతో పాటు, అత్యంత పొదుపుగా బౌలింగ్ చేశారు. లిమాంస తిలకరత్న ఓ వికెట్ పడగొట్టింది. లంక బౌలర్ల ధాటికి ఆస్ట్రేలియా 20 ఓవర్లు బ్యాటింగ్ చేసి కూడా 8 వికెట్ల నష్టానికి 87 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో బే (27) టాప్ స్కోరర్‌గా నిలువగా, మెక్కియోన్ (10), కెప్టెన్ హ్యామిల్టన్ (10), వికెట్ కీపర్ గ్రేస్ లయన్స్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కాగా ఈ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండానే ఆసీస్ ఇదివరకే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. మరోవైపు శ్రీలంక సైతం ఈ ట ర్నీలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ జట్టుకు అదృష్టం కలిసిరాలేదు. గ్రూప్ దశలో శ్రీలంక, మలేసియా, వెస్టిండీస్ జట్లపై విజయాలు సాధించినప్పటికీ, భారత్ చేతిలో ఘోరంగా ఓడి సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఆతర్వాత సూపర్6లో తప్పక గెలుస్తుందనుకున్న మ్యాచ్‌కు వరుణుడు అడ్డుతగిలాడు.

# ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో.. సత్తా చాటిన టీమిండియా ప్లేయర్లు



**ఢిల్లీ:** ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తా చాటారు. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకుని తొలిసారి టాప్5లోకి చేరాడు. ఇంగ్లండ్ సిరీస్లో తొలి మూడు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీసిన వరుణ్ 679 రేటింగ్ పాయింట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక వెటరన్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఈ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. రషీద్ స్పిన్నర్ అకీల్ హుసేన్‌ను రెండోస్థానానికి దించి అగ్ర పీఠాన్ని అధిరోహించాడు. రషీద్ ఖాతాలో 718 రేటింగ్ పాయింట్లు ఉండగా, అకీల్ ఖాతాలో 707 పాయింట్లు ఉన్నాయి. అలాగే ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గణనీయంగా తన ర్యాంక్‌ను మెరుగుపర్చుకున్నాడు. ఆర్చర్ 13 స్థానాలు ఎగబాకి 6వ స్థానానికి చేరాడు. భారత బౌలర్ అక్షర్ పటేల్ కూడా 5 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికిచేరాడు. కాగా భారత్ నుంచి టాప్10లో వరుణ్ చక్రవర్తి (5), అర్షదీప్ సింగ్ (9), రవి భిష్ణోయ్ (10) ఉన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఆశించి నంతగా రాణించ లేకపోయిన భిష్ణోయ్ 5 స్థానాలు కోల్పోయి ఐదో స్థానం నుంచి 10వ స్థానానికి పడిపోయాడు. ఇంగ్లండ్ మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడి భారత్‌ను గెలిపించిన తిలక్ ఈ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబాకాడు. ఆసీస్ విధ్వంసకర ఆటగాడు ట్రవిస్ హెడ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత్ నుంచి తిలక్‌తో పాటు, సూర్యకుమార్ యాదవ్ (4), యశస్వి జైస్వాల్ (9) టాప్10లో ఉన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌లో తొలి మ్యాచ్లో చెలరేగిన అభిషేక్ శర్మ, ఆతర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనప్పటికీ 59 స్థానాలు మెరుగుపర్చుకుని 40వ స్థానానికి చేరాడు. మరో భారత ఓపెనర్ సంజూ శాంసన్ వరుసగా మూడు వైఫల్యాల కారణంగా 12 స్థానాలు కోల్పోయి 29వ స్థానానికి పడిపోయాడు. ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే భారత ఆటగాడు హార్దిక్ పాండ్యా టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు.

ఆట



## క్రికెట్ చరిత్రలో అసాధారణ రనౌట్

**ఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో ఓ విచిత్రమైన రనౌట్ నమోదైంది. సౌతాఫ్రికా అండర్19 జట్టుతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఆటగాడు ఆర్యన్ సావంత్ అసాధారణ రీతిలో రనౌటయ్యాడు. మ్యాచ్ 3వ రోజు బుధవారం సావంత్ 11 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తూ జేసన్ రౌల్స్ వేసిన బంతిని స్లాగ్‌స్వీప్ చేశాడు. అయితే బంతి షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న జోరిచ్ వాన్ షాల్క్‌విక్ హెల్మెట్‌ను బలంగా తాకి, స్టంప్స్ పైకి తిరిగి వచ్చింది. ఆ సమయంలో సావంత్ క్రీజ్ బయట ఉన్నాడు. సెకెన్ల వ్యవధిలో జరిగిపోయిన ఈ తంతు చూసి కొందరు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు రనౌట్‌కు అప్పీల్ చేయగా, మరి కొందరు బంతి హెల్మెట్‌కు తాకి గాయపడిన జోరిచ్‌ను పరామర్శించే పనిలో పడ్డారు. దక్షిణాఫ్రికా ఫీల్డర్ల అప్పీల్‌తో ఔటయ్యానన్న విషయాన్ని గ్రహించిన సావంత్ మెల్లగా పెవిలియన్ బాట పట్టగా, బంతి బలంగా తాకడంతో జోరిచ్ మైదానంలో అపస్మారక స్థితిలో పడిపోయాడు. గాయపడిన అతడిని హుటాహుటిన అసుపత్రికి తరలించారు. జోరిచ్‌కు ఎలాంటి అపాయం కలగలేదని తదనంతరం దకిణాఫ్రికా మేనేజ్మెంట్ వెల్లడించింది. కాగా ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌ను ఇంగ్లండ్ కొనసాగించింది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ప్రస్తుతం 255 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో థామస్ ర్యూ (71) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతకు ముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్సలో 299 పరుగలకు ఆలౌట్ అయింది. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులు చేసింది.

## సహజ, రష్మిక శుభారంభం

### వైదేహి, వైష్ణవి, అంకిత, ప్రాంజల నిష్క్రమణ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 75 మహిళల టోర్నమెంట్లో భారత్ నంబర్ వన్, యామలపల్లి సహజ, భారత్ మూడో ర్యాంకర్, భమిడిపాటి శ్రీవల్లి రష్మిక శుభారంభం చేశారు. పూణేలో జరిగిన సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో సహజ 6-7 (4/7), 6-1, 6-3తో జపాన్‌కు చెందిన నహోసాటోపైన, శ్రీవల్లి రష్మిక 6-1, 6-2తో అలానా అమెరికాకు చెందిన స్మిత్‌పై గెలిచారు. క్వాలిఫయర్ నహోసాటోతో 2 గంటల 35 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో సహజ తొలి సెట్‌ను టైబ్రేక్‌లో కోల్పోయింది. తొలి సెట్ చేజార్చుకున్నా ఆందోళన చెందకుండా సంయమనంతో ఆడి పుంజుకుంది. ఆ తర్వాత కేవలం 4గేములు కోల్పోయిరెండు సెట్లు నెగ్గి విజయాన్ని ఖరా రు చేసుకుంది.




అలా నా స్మిత్‌తో 80 నిమి షాల్లో ముగిసిన మ్యా చ్‌లో రష్మిక కేవలం మూడు గేములు మాత్రమే చేజార్చుకుంది. భారత్‌కే చెందిన వైదేహి, వైష్ణవి, అంకిత రైనా తొలి రౌండ్లోనే నిష్క్రమించారు. వైదేహి 3-6, 3-6తో రష్యాకు చెందిన తాతియానా ప్రొజోరోవా చేతిలో, వైష్ణవి 3-6, 4-6తో చైనాకు చెందిన ఫాన్‌గ్రాన్ టియాన్ చేతిలో, అంకిత రైనా 7-6 (8/6), 4-6, 3-6తో రష్యాకు చెందిన ఎలీనా ప్రిదాన్కినా చేతిలో ఓడిపోయారు. ఇకడబుల్స్ తొలి రౌండ్లో రష్మిక-వైదేహి ద్వయం 2-6, 1-6తో రష్యాకు చెందిన మరియా కొజిరేవా-ఇరీనా శ్యామనోవిచ్ జోడీ చేతిలో ఓడిపోయింది. మరో ప్లేయర్ యడ్లపల్లి ప్రాంజలకు నిరాశ ఎదురైంది.క్వాలిఫయింగ్ సింగిల్స్ తొలిరౌండ్‌లో ప్రాంజల4-6, 4-6తో జపాన్‌కు చెందిన నహోసాటో చేతిలో ఓడిపోయింది. డబుల్స్ మెయిన్ డ్రా తొలిరౌండ్‌లో ప్రాంజల-జీల్‌దేశాయ్ 2-6,4-6తో దయానా మర్సినెకెవికా (లాత్వియా)-నహో సాటో (జపాన్) జంట చేతిలో పరాజయం పాలైంది.

# వాణిజ్యం

# కొత్త బడ్జెట్‌లో టాక్స్ శ్లాబ్‌ల సడలింపులు!

**న్యూఢిల్లీ, జనవరి 29:** మోదీ 3.0 ప్రభుత్వం తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌ను మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ ముందుకు తీసుకురానుంది. దీనిలో ఏదోరకంగా ఊరట లభిస్తుందని వేతనజీవి ఆశగా ఎదురు చూస్తున్నాడు. సంకీర్ణ ప్రభుత్వం కావడం, కీలక భాగస్వామి జెడియు పాలించే బీహార్‌లో ఎన్నికలు ఈ యేడాదే ఉండడంతో కచ్చితంగా ప్రజాకర్షక నిర్ణయాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ప్రజలను దీనివైపు మళ్లించే యత్నం జరగొచ్చన్న అంచనాలున్నాయి. ఈ క్రమంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచే అవకాశాలున్నాయి. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని 2020-21లో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దీనిలో చాలా మార్పులు చేర్పులు చేసి పన్ను చెల్లింపుదారులకు ఆకర్షించేలా చేశారు. 2024 బడ్జెట్‌లో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంచారు. జాతీయ పింఛన్ స్కీమ్ లబ్ధిలను కూడా కల్పించారు. పాత పన్ను విధానంలో మాత్రం ఇది రూ.50వేలు గానే ఉంది. వేతన ఆదాయంపై పన్ను విధించడానికి ముందు స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని తీసేస్తారు. దీంతో పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం తగ్గుతుంది. స్వల్ప మొత్తంతో అధిక ట్యాక్స్ శ్లాబ్‌లో చేరేవారికి ఇది బాగా ఉపయోగ పడుతుంది. 1974లో తొలిసారి ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 16 కింద దీనిని తొలి సారి పరిచయం చేశారు. పన్ను సంక్లిష్టతల ను తగ్గించి సరళతరం చేయడం దీని ఉద్దేశం. ఉద్యోగి ఆఫీసుకు వెళ్లి వచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చులు, ఆరోగ్య వైద్య ఖర్చులను వారికి తిరిగి ఇవ్వడం కూడా దీనిలో మరోకోణం. కానీ 2005లో దీనిని పూర్తిగా తొలగించారు. దాదాపు దశబ్దానికి పైగా ఎటువంటి పన్ను లబ్ధి ఇవ్వలేదు. తిరిగి 2018లో రూ.40వేల స్టాండర్డ్ డిడక్షన్‌తో దీనిని ప్రవేశపెట్టారు. ప్రయాణ ఖర్చులు కింద రూ.19,200, మెడి కల్ రీఎంబర్స్ మెంట్ రూ.15 వేల నుంచి తొలగించారు. ఇక 2019లో తాత్కాలిక బడ్జెట్‌లో రూ.50 వేలకు పెంచారు. 2023లో దీనికి కొత్త పన్ను విధానంలోకి కూడా తీసుకొచ్చారు. ఆ తర్వాత యేడాదే దానిలో రూ.75 వేలకు పెంచారు. పాత విధానంలో మారలేదు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఇన్ఫోసిస్, జొమాటో, టిసిఎస్ షేర్లలో కొనుగోళ్ల సూచీలకు దన్నుగా నిలిచాయి. దీనికి తోడు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో పన్ను మినహాయింపు ఉంటుందనే అంచనాలు పెరగడంతో సూచీలు రాణించాయి. కనిష్టాల వద్ద ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడం, ఐటి, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్లతో సూచీలు లాభాల బాటపట్టాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు మార్కెట్ల ర్యాలీకి ప్రధాన కారణమని విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ సమావేశం నేపథ్యంలో అక్కడి విధానపరమైన నిర్ణయాల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూస్తున్నారు. మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నప్పటికీ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాల పర్వం కొనసాగుతున్నందున కాస్త అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. చివరికి సెన్సెక్స్ 631 పాయింట్లు పెరిగి 76,532 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 205 పాయింట్లు లాభపడి 23,163 పాయింట్ల వద్ద నిలిచింది. జొమాటో, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకీ, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## అదానీ గ్రీన్ ఒప్పందంపై శ్రీలంక పునఃసమీక్ష

**ముంబై, జనవరి 29:** అదానీ గ్రీన్ ఎనర్జీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని పున:సమీక్షించే యోచనలో ఉన్నట్లు శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. 484 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు కోసం కిలోవాట్‌కు 8.2 యుఎస్ సెంట్ల చొప్పున గతంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఈ విద్యుత్ ధరను యూనిట్‌కు 6 సెంట్ల దిగువకు తీసుకురావాలి కొత్త యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక బిడ్డర్లు తక్కువ యూనిట్ ధరలకు ఆఫర్ చేయడం, 20 యేళ్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధిక రేటుకు కుదుర్చుకోవాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విమర్శలకు దారితీసింది. అధ్యక్షుడు నురా కుమార దిస్సానాయకే నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం వారి ప్రస్తుత ప్రాధాన్యతలు, ఇంధన విధానాలకు అనుగుణంగా నిబంధనలను సమీక్షించాలని నిర్ణయించింది. అయితే అదానీ గ్రూప్, శ్రీలంక ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరి ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తున్నట్లు ప్రకటన రావాల్సి ఉంది. మే 2024లో ఆమోదించిన టారిఫ్‌ను పున:సమీక్షించాలని శ్రీలంక కేబినెట్ తీసుకున్న నిర్ణయం ప్రామాణిక సమీక్షా ప్రక్రియలో భాగమని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నియమించిన కమిటీ మొత్తం ప్రాజెక్టును సమీక్షించనుంది. అదానీ




గ్రూప్ శ్రీలంక గ్రీన్ ఎనర్జీ రంగంలో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా చూడటానికి పునరాలోచనలో ఉన్నట్లు పేర్కొంది. శ్రీలంకలో పునరుత్పాదక ఇంధనం, ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపింది.

## పసిడిపై దిగుమతి సుంకాలు పెంచొద్దు!

**న్యూఢిల్లీ, జనవరి 29:** భారతీయులకు పసిడికి మధ్య సంబంధం విడదీయలేనిదని మనందరికీ తెలిసిందే. గత బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలోని పసిడి ప్రియుల కోసం పెద్ద ప్రకటన చేశారు. ఆ సమయంలో బంగారంపై ఉన్న దిగుమతి సుంకాన్ని ఏకంగా 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించిన విషయం విదితమే. వాస్తవానికి ఈ తగ్గింపు బంగారానికి డిమాండ్ పెంచేసింది. కొందరు తమ పెట్టుబడి అవసరాల కోసం బిస్కెట్లు, బార్లను కొనుగోలు చేస్తుండగా, చాలా మంది శుభకార్యాలు, ఇతర అవసరాల కోసం ఆభరణాల రూపంలో గోల్డ్ కూడబెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో భారీగా దిగుమతులు పెరగడంతో మళ్లీ సుంకాలు పెంచుతారనే భయాలు తిరిగి మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను కనిపెడుతూ ఉండే వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రాబోయే బడ్జెట్‌లో బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచవద్దని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దిగుమతులపై పన్ను పెంపు ప్రతికూల ప్రభావాన్ని చూపి గోల్డ్ పరిశ్రమతో పాటు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుందని హెచ్చరించింది. వాస్తవానికి గత బడ్జెట్ సమయంలో దిగుమతులపై పన్నును భారీగా తగ్గించడం సానుకూల ప్రభావాన్నే చూపించిందని డబ్ల్యుజిసి ప్రాంతీయ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సచిన్ జైన్ పేర్కొన్నారు. వాస్తవానికి భారత జిడిపిలో బంగారు ఆభరణాల పరిశ్రమ 1.3 శాతం వాటాను కలిగి ఉంది. దేశంలో ఈ పరిశ్రమ దాదాపు 20-30 లక్షల మందికి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తోంది. జులైలో పన్ను తగ్గింపులు అధికారికంగా దిగుమతి చేసుకునే బంగారాన్ని భారీగానే పెంచింది. ఇది పరిశ్రమలో పారదర్శకతను పెంచుతుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. ఇది భారతదేశ ఆర్థిక వృద్ధి, శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడుతుందని జైన్ పేర్కొన్నారు.



## ఐదేళ్లలో రూ.1.73 లక్షల కోట్ల ఫ్రాడ్ క్లెయిమ్‌లు

**న్యూఢిల్లీ, జనవరి 29:** మోసపూరిత క్లెయిమ్‌ల వల్ల బీమా పరిశ్రమకు యేటా కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుంది. ఈ సమస్యను నిత్యం ప్రత్యేక యంత్రాంగాల ద్వారా పర్యవేక్షిస్తున్నా, ఫ్రాడ్ క్లెయిమ్‌ల సంఖ్య పెరుగుతూనే ఉంది. గత ఐదేళ్లలో మొత్తం బీమా పరిశ్రమలో సుమారు 3.01 లక్షల మోసపూరిత కేసులను గుర్తించారు. వీటి విలువ రూ.1.73 లక్షల కోట్లని తేలింది. భారతీయ జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమ ఈ మోసాల వల్ల యేటా సుమారు రూ.30వేల కోట్లు నష్టపోతున్నట్లు పరిశోధనలు చెబుతున్నాయి. బీమా సంస్థలు భారీ లాభాలను ఆర్జిస్తున్నాయని కొందరి అభిప్రాయం. ఇవి కేవలం లాభాల కోసమే ఉన్నాయని చాలా మంది అనుకుంటున్నారు. అయితే బీమా కంపెనీలకు లాభాలు వచ్చినా భవిష్యత్తులో క్లెయిమ్‌లకు భారీగానే చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమ సగటు క్లెయిమ్ నిష్పత్తి 80శాతం కంటే ఎక్కువ. కంపెనీల రాబడితో లెక్కిస్తే క్లెయిమ్ నిష్పత్తి 115శాతం వద్ద ఉంది. అంటే ప్రీమియంల ద్వారా సమకూరిన ప్రతి రూ.100కు పరిశ్రమ రూ.115 చెల్లిస్తుంది. సరళంగా చెప్పాలంటే బీమా సంస్థలు క్లెయిమ్ చెల్లింపులు, నిర్వహణ ఖర్చులపై డబ్బును కోల్పోతున్నాయి. ప్రత్యక్షంగా 10 లక్షల మందికి, పరోక్షంగా 50 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న బీమా పరిశ్రమ జీవనోపాధికి తోడ్పడుతోంది. ఈ పరిశ్రమలో లాభాపేక్ష లేదని చెప్పలేం. కానీ అదే సమయంలో కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. బ్రోకర్లు, టిపిఎలు, ఇన్సూరెన్స్ రంగంలోని నిపుణులు ఈ పరిశ్రమ విలువను పెంచుతూ ఆర్థిక, ఉపాధి వృద్ధికి మూలస్తంభంగా నిలుస్తున్నారు.




## 11% ప్రీమియంతో డెంటా వాటర్ లిస్టింగ్

**ముంబై, జనవరి 29:** ఐటిసి హోటళ్ల వ్యాపారమైన ఐటిసి హోటల్స్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్‌ఎక్ఛేంజీల్లో లిస్ట్అయ్యాయి. బిఎస్ఇలో రూ.188 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.180 వద్ద అరంగేట్రం చేశాయి. వేర్వేరు వ్యాపార కార్యకలాపాల్లో నిమగ్నమైన ఐటిసి లిమిటెడ్, ఆతిథ్య వ్యాపారాన్ని విడదీసి, 'ఐటిసి




హోటల్స్' పేరుతో పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా నిర్వహించాలని గతేడాదిలోనే ప్రకటించింది. ప్రతీ 10 ఐటిసి షేర్లకు ఒక ఐటిసి హోటల్స్ షేర్‌ను కేటాయించింది. బుధ వారం ఆ షేర్లు స్టాక్‌మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. కొత్త సంస్థలో ఐటిసికి సుమారు 40శాతం వాటా ఉంటుందని, మిగతా 60శాతం వాటా కంపెనీ వాటాదార్ల వద్ద ఉంటుంది. వాటర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ కంపెనీ డెంటా వాటర్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. సబ్‌స్క్రిప్షన్‌లో మంచి ఆదరణ సొంతం చేసుకున్న ఈ కంపెనీ షేర్లు స్వలనప లాభంతో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.294తోపోలిస్తే రూ.10.54శాతం ప్రీమియంతో ఎన్ఎస్ఇ లో రూ.325 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఇక బిఎస్ఇలో 12.24శాతం ప్రీమియంతో రూ.330 వద్ద లిస్టయ్యాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.